ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అమరావతి fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-9-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 216, పేజీలు : 12 వెల : 6.50


నేడు సోరెన్ విశ్వాస పరీక్ష 9లో

జమ్ములో తొలిసారి గులాంనబీ ర్యాలీ

# వ్యాపార దిగ్గజం మిస్త్రీ మృత్యువాత



## టాటాగ్రూప్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీని బలిగొన్న కారు ప్రమాదం

అహ్మదాబాద్ నుంచి ముంబయికి వస్తుండగా వంతెన రెయిలింగ్‌ను ఢీకొన్న కారు

సూర్య నదిపై అదుపు తప్పిన మెర్సిడిస్ బెంజ్

**ఘటనలో మరో వ్యక్తి కూడా మృతి.. ఇద్దరికి తీవ్రగాయాలు**

**ముంబయి, సెప్టెంబరు 4:** టాటాగ్రూప్ మాజీ ఛైర్మన్ సైరస్‌మిస్త్రీ రోడ్డుప్రమాదంలో కన్నుమూసారు. అహ్మదాబాద్‌నుంచి ముంబయికి కారులో ప్రయాణిస్తున్న మిస్త్రీ తెల్లవారు ఝామున3.15 గంటలకు ఆయన ప్రయాణిస్తున్న కారు డ్రైవర్ అదుపుతప్పి సూర్యనదిపై ఉన్న వంతెన రైలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో సైరస్‌మిస్త్రీతోపాటు మరొక వ్యక్తి అక్క డికక్కడే మృతిచెందారు. ≫2





ప్రధాని, ప్రముఖుల దిగ్భ్రాంతి 9లో

# పర్యాటకానికి కొత్త కళ



## 48 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

కొత్త ప్రాజెక్టుల కోసం రూ. 2868.6 కోట్ల పెట్టుబడులు

'లండన్ ఐ' తరహాలో విశాఖలో భారీ ప్రాజెక్టు

విశాఖ, తిరుపతి, హార్సిలీహిల్స్‌లో ఒబెరాయ్ రిసార్టులు

ఎస్ఐపిబి సమావేశంలో సిఎం జగన్

**విజయవాడ, సెప్టెంబరు 4ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ఈ రంగంలో భారీగా పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించి పర్యాటక రంగంలో విశేష గుర్తింపు ఉన్న ఓబరాయ్ గ్రూప్స్‌తో కీలక ఒప్పందాలు చేసుకుంటుంది. కేరళ,తమిళనాడు తరహాలో పర్వత శ్రేణులు అటవీ ప్రాంతాల్లోని ఆకర్షణీయ ప్రదేశాల్లో జాతీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలు తీర్చిదిద్దుతుంది. చారిత్రక,ఆధ్యాత్మిక విశిష్టత ఉన్న ప్రాంతాలతో కలిపి పర్యాటక ప్రాంతాల్లో విల్లాలు, రిసార్ట్స్, ఏడు నక్షత్రాల హోటళ్లను ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో సంస్కరణలు ద్వారా పలు ప్రసిద్ధ సంస్థల పెట్టుబడులకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. ఎపి సమాచార, పౌరసంబంధాలశాఖ, టూరిజం విభాగం ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ పర్యాటక రంగానికి ఆంధ్రప్రదేశ్‌ను చిరునామాగా తీర్చిదిద్దేందుకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. టూరిజమంటే ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూడాలన్నారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే దిశలో రాష్ట్రంలో ప్రాజెక్టుల ఏర్పాటు జరుగాల్సి వుందన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం నిర్దేశిత సమయంలోగా జరగాల్సి వుందన్నారు. ఆధునీక వసతులను పర్యాటక ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకుని రావడం ద్వారా వారిని ఎక్కువ ఆకర్షించవచ్చునన్నారు. పెద్ద సంఖ్యలో దేశ,విదేశాల నుంచి పర్యాటకులు పెరగడం వలన ఆదాయ వనరులు పెరుగుతాయన్నారు. ప్రత్యక్షంగాని, పరోక్షంగాని దీనిపై ఆధారపడేవారికి మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. తద్వారా ఉద్యోగాల కల్పన, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

రాష్ట్రంలో టూరిజం శాఖ పటిష్టమైన రీతిలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తోందన్నారు. పర్యాటక రంగాన్ని ప్రధాన ఆదాయ వనరుగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది. అందుకు అనుగుణంగా పర్యాటక ప్రాంతాలకు కొత్త హంగులు కల్పిస్తున్నారు. పర్యాటకులను ఆకర్షించే దిశలో వాటిని అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక కేంద్రాలు, పర్యాటక హోటళ్ల వివరాలు ప్రపంచ వ్యాప్తంగా త్రపి ఒక్క పర్యాటకునికి తెలిసే విధంగా ఆన్‌లైన్ సోషల్ మీడియా వేదికగా వాటికి మంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. అందరికి అందుబాటులోకి ఈ యాప్‌ను తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలు, కోస్తా మరియు రాయలసీమ పర్యాటక సర్క్యూట్లకు ఒక్కొక్క మేనేజరు చొప్పున మొత్తం నలుగురు మేనేజర్లను నియమించి ప్రత్యేక వోల్వో బస్సుల ద్వారా రెండు లేక మూడు రోజుల పాటు పర్యాటక ప్యాకేజీలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా సర్క్యూట్లలో గల పర్యాటక ప్రాంతాలకు చుట్టుప్రక్కల ఉన్న రాష్ట్రాల నుండి కూడా ప్రత్యేక బస్సులను నడిపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యాటక ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రైవేటుబోట్ల నిర్వాహణ సజా ≫2

# అప్పుల బాధతో ఐదుగురు రైతుల ఆత్మహత్య

## వేర్వేరు జిల్లాల్లో విషాదం

**ప్రభాతవార్త /న్యూస్ నెట్‌వర్క్**

చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోగా రుణదాతల నుంచి వత్తిడి అధికం కావడంతో రాష్ట్రంలో వేర్వేరు జిల్లాల్లో అయిదుగురు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు. మరో మహిళా రైతు పరిస్థితి విషమంగా ఉంది. చనిపోయిన వారిలో నలుగురు రాయలసీమ జిల్లాలకు చెందిన వారే ఉన్నారు. వీరంతా పురుగుల మందు తాగి ఆత్మహత్యలకు పాల్పడ్డారు. పంట చేతికి రాకపోగా కుటుంబం గడవడం కూడా వీరికి భారంగా మారింది. దీనితో తమ పంటచేలలోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం విషాదాన్ని నింపింది. కడపజిల్లా బ్రహ్మంగారి మఠం మండలం మల్లేగుడిపాడు గ్రామానికి చెందిన రైతు పుల్లల చెరువు కొండారెడ్డి (55) అయిదెకరాల్లో వరి పత్తి పండించాడు. అయిదేళ్లుగా నష్టాలు వచ్చాయి. దీనితో బ్యాంకుల్లో భూములను తనఖా పెట్టి 3.5 లక్షల రూపాయలు,గ్రామంలో మరో ఏడులక్షలు అప్పులు చేశారు. అప్పులు తీరకపోవడం మనస్తాపానికి గురయ్యాడు. మూడు రోజులు కిందట పురుగుల మందు తాగడంతో కుటుంబీకులు తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఘటనలో శ్రీసత్యసాయి జిల్లా గుదిమండ మండలం కరికెరకు చెందిన రైతు నరసింహప్ప (46) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తెకు పెళ్లి కాగా కుమారుడు ఇంటర్ చదివి ఆర్థిక ఇబ్బందులతో డిగ్రీలో చేరలేదు. రెండేళ్లుగా రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని విత్తన పత్తి సాగు చేసి నష్టపోయాడు,. 5 లక్షల రూపాయల వరకు అప్పులు ఉన్నాయి. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం రాత్రి మృతి చెందాడు.

మరో ఘటనలో నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం నడిమిగేరికి చెందిన శ్రీహరి (42) దంపతులు పురుగుల మందు సేవించారు. శ్రీహరికి తన నాలుగు ఎకరాల్లో వివిధ పంటలను సాగుచేసేవాడు. మూడేళ్ల నుంచి దిగుబడి లేక నష్టాల పాలయ్యాడు. సుమారు 8 లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు, అప్పులు తీర్చేందుకు నల్లబెల్లి ప్రాంతంలో నర్సరీని ఏర్పాటుచేశాడు. ఇందుకోసం బ్యాంకులో మరో ఏడున్నర లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు, నర్సరీ నడవక రుణభారం మరింతగా పెరిగింది. దీనితో దిక్కుతోచని ఆయన భార్య ఉమామహేశ్వరితో కలిసి నర్సరీలోనే పురుగుల మందుతాగారు. వారిని కర్నూలు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శ్రీహరి చనిపోయాడు. భార్య ఉమామహేశ్వరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలి ≫2

# పెచ్చరిల్లుతున్న మతవిద్వేషాలు: రాహుల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినతర్వాత మతవిద్వేషాలు పెచ్చుమీరాయని, బిజెపి సంఘ్‌పరివార్ నాయకులు దేశాన్ని మతం పేరిట విడదీసే కుట్రలుచేస్తున్నారని కాంగ్రెస్‌నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆదివారం రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన మెహంగాయ్‌పర హల్లాబోల్ ర్యాలీనుద్దేశించి ఆయన ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన రాహుల్ తన ప్రసంగంలో అధికార బిజెపి విద్వేషాలను రెచ్చగొడుతున్నదని పేర్కొన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షం నోరునొక్కేసారని, అందువల్లనే ఇపుడు నేరుగా ప్రజలతో మాట్లాడేందుకు భారత్‌జోడో యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ప్రస్తుతం అలుముకున్న వాస్తవాలను ప్రజలకు వివరించి వారిసమస్యలను కూడా వినేందుకే ఈ యాత్రను చేపట్టామన్నారు. ప్రధానిమోడీ, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు ప్రజల్లో భయాందోళనలు పెంచుతున్నాయని, విద్వేషాలను పెంచిపోషిస్తూ దేశాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. ఈ వైఖరి భారత్‌కు ఎంతమాత్రం మేలుచేయదని, చైనా పాకిస్థాన్‌లకు మాత్రమే మేలుచేస్తుందని ఆయన ఆరోపించారు. ఉపాధికల్పించడంలో మోడీ ఘోరంగా విఫలం అయ్యారని, అయితే కేవలం ఇద్దరు పారిశ్రామికవేత్తలప్రయోజనాలకు మాత్రమే పనిచేస్తున్నారని, వీరిద్దరికోసమే మోడీ 24 గంటలుపనిచేస్తున్నారని, అందుకు ప్రతిగా ఈ ఇద్దరు పారిశ్రామికవేత్తలుకూడామోడీకోసమే పనిచేస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి విద్వేషాలు, హింస పెచ్చుమీరి పోయాయయని ధ్వజమెత్తారు. మీడియా, న్యాయవ్యవస్థ, ఎన్నికలసంఘాలపై ప్రభుత్వ ఒత్తిడిపెరిగిందని, అన్ని వ్యవస్థలపైనా బిజెపి ఆర్‌ఎస్‌ఎస్ సంఘాల దాడి పెరిగిందన్నారు. ఈవిద్వేషాలు, ఏకపక్షపాలనద్వారా కేవలంఇద్దరు పారిశ్రామిక వేత్తలుమాత్రమే ప్రయోజనం పొందుతున్నారని, బిజెపి వారిమేలుకోసమే పనిచేస్తోందన్నారు. దేశంలోనిరుద్యోగం, ద్రవ్యోల్బణం మరింత పెరుగుతోందని ఆందోళన వ్యక్తంచేసారు.

# నిధులు వదిలేస్తున్న జగన్ సర్కార్

రోడ్ల నిర్మాణానికి వచ్చే నిధులకు పడిన బ్రేక్

ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థల చేతిలో ఉంది

జనసేన, బిజెపి ఉద్యమాలు విడివిడిగా చేస్తాయి

బిజెపి ప్రధాన కార్యదర్శి విష్ణువర్థన్ రెడ్డి



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్‌రెడ్డి

**విజయవాడ,సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రోడ్ల నిర్మాణం కోసం నిధులు ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని భారతీయ జనతా పార్టీ (బిజెపి) ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ నిధులు వద్దని లేఖలు రాస్తోందన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో రహదారుల నిర్మాణం కోసం ఏన్డీబీ ప్రాజెక్ట్‌లో భాగంగా కేంద్రం నిధులు ఇవ్వడానికి సిద్దపడిందన్నారు. అయితే ఇందులో తమ వాట నిధులు ఇవ్వడానికి రాష్ట్రం ముందుకు రావడంలేదన్నారు. పైగా తమ వద్ద నిధులు లేవని కేంద్రానికి లేఖ రాసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల రూ.ఆరువేల కోట్ల మేర ఎన్డీబీ నిధులు మురిగిపోతున్నాయన్నారు. మొదటి దశలో రూ.2600కోట్లకు టెండర్లు పిలిచినా నిరుపయోగంగా ఉన్న పరిస్థితి ఉందన్నారు. ఇదే తరహాలో రైల్వే ప్రాజెక్టులు కుడా పక్కకు వెళుతున్నాయన్నారు.

రాష్ట్రంలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటూ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు లేఖ రాయడం ఆయన వ్యక్తిగతమా తెలుగుదేశం పార్టీ విధానమా అని ప్రశ్నించారు. టిడిపి హయంలో పరిశ్రమల కోసం చేసుకున్న ఒప్పందాల సమయంలో పర్యావరణం విషయం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలను బెదిరిస్తూ ఓ వైపు మంత్రులు,వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏలు అడ్డుకుంటుంటే, మరో పక్క లేఖలు రాసి టిడిపి అడ్డుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ విషయంలో తమ పార్టీ వైఖరిలో మార్పులేదన్నారు. ఆ పార్టీ వంశపార్యంపర పాలన రీత్యా పార్టీ జాతీయ స్థాయి నిబంధనలను అనుసరించి పొత్తుల అంశంపై ఎటువంటి ఇప్పుడు ప్రస్తావన ఉండదన్నారు. అయినా తమ పార్టీ పొత్తులకు సంబంధించి నిర్ణయం అధిష్టానందేనన్నారు.


తెలుగుదేశం, కొన్ని పార్టీలు పొత్తుల ప్రస్తావన తెస్తున్నాయన్నారు. కేంద్రంలో బిజెపిని దించడానికి ఎవరితోనైనా కలుస్తామని సిపిఐ నారాయణ చెబుతున్నాడన్నారు. కమ్యూనిస్టులు కామెడీ మాటలు దగ్గరదగ్గర ఒకేటనన్నారు. పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలతో నారాయణ కలుస్తారా? అని ప్రశ్నించారు. కమ్యూనిస్టులు ఈ దేశంలో కాలంచెల్లిన రాజకీయాలు చేయాలని తాపత్రాయపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా మాఫియా చెప్పు చేతల్లో ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు సీట్లివ్వాలన్న నిబంధనను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. హైకోర్టు ప్రభుత్వానికి అక్షింతలు వేసినా మంత్రి బొత్సా సత్యనారాయణ ఎందుకు నోరు మెదపలేదన్నారు. ≫2

# రాష్ట్రానికి రూ. 948 కోట్ల గ్రాంటు మంజూరు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ స్థానిక సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కింద 15,705.65 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేసింది. ఇందులో భాగంగా రెండో విడత కింత తాజాగా ఆంధ్రప్రదేశ్, కర్నాటక, త్రిపుర, ఉత్తరప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లోని స్థానిక సంస్థలకు 4,189.58 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు 569 కోట్ల రూపాయలు, కర్నాటకకు 628.07 కోట్ల రూపాయలు, త్రిపురకు 44.10 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు 2,239.80 కోట్ల రూపాయలు, గుజరాత్‌కు 708.60 కోట్ల రూపాయలు ఉన్నాయి. ఇప్పటికే తొలి విడతలో తెలంగాణకు 273 కోట్ల రూపాయలను విడుదల చేసింది. 15వ ఆర్థిక సంఘ సిఫారసుల మేరకు స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్యం, బహిరంగ మలవిసర్జన రహిత నిర్వహణ, తాగునీటి సరఫరా, వర్షపు నీటి సేకరణ, నీటి రీసైక్లింగ్ తదితర కీలకమైన సేవలను మెరుగు పరచేందుకు తాగునీరు, పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ సిఫార్సులకు అనుగుణంగా గ్రామీణ స్థానిక సంసథలకు ఈ గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేస్తోంది. పంచాయితీరాజ్ సంస్థలకు కేటాయించిన మొత్తం గ్రాన్ ఇన్ ఎయిడ్‌లో 60 శాతం జాతీయ ప్రాధాన్య తలైన తాగునీటి సరఫరా, వర్షపు నీటి సంరక్షణ, పారిశుద్ధ్యం కోసం కేటాయించగా, మిగిలిన 40 శాతం అన్ టైడ్ నిధులు స్థానిక నిర్దిష్ట అవసరాల కోసం పంచాయితీరాజ్ సంస్థల విచక్షణ ప్రకారం వినియోగిస్తారు.

కాగా కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు అందిన 10 రోజుల్లో రాష్ట్రాలు స్థానిక సంస్థలకు గ్రాంట్లను బదిలీ చేయాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ≫2

## కరోనా సమాచారం



| | |
|---|---|
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 61.01 కోట్లు |
| మరణాలు | 65.03 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 6,804 |
| మరణాలు | 21 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 102 |
| మృతులు | 0 |

# ప్రబలుతున్న డెంగ్యు జ్వరాలు

## ఏజెన్సీ ప్రాంతంలో మరింత అధికం

**సచివాలయం సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** డెంగీ జ్వరాల ప్రభావంతో రక్తకణాలు శాతం తగ్గి ఏజెన్సీ ప్రాంతాల్లో రోజురోజుకు మరణాల సంఖ్య పెరిగిపోతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత పది రోజుల్లో పది మందికి పైగా మృత్యువాతకు గురైనట్లు ఆయా గ్రామ పంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు లెక్కలు తేటతెల్లం చేశారు. దీంతో ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఇంత జరుగుతున్న ముందస్తు చర్యలు చేపట్టకపోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం ప్రజా ప్రతినిధులు, మంత్రులు కూడా డెంగీ జ్వరాల నియంత్రణపై ఎలాంటి పర్యచేయకుండా సంబంధం లేనట్టు వ్యవహరిస్తుండడంతో తీవ్ర విమర్శలు ≫2

# ఆసియా కప్ : భారత్‌పై పాక్ విజయం

ఐదు వికెట్ల తేడాతో గెలుపు 'ఆట'లో



ఆదివారం గుజరాత్, మహారాష్ట్ర సరిహద్దులో తీవ్రంగా గాయపడిన వారిని బయటకు తీస్తున్న దృశ్యం

# వ్యాపార దిగ్గజం మిస్త్రీ మృత్యువాత

≫ మెర్సిడిస్ బెంజ్ కారులో ఆయన అహ్మదాబాద్‌నుంచి ముంబయికి వస్తున్నారు. ఈ ప్రాంతం గుజరాత్‌మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉంది. రెండో మృతుడిని పాండోల్‌గా గుర్తించారు. మరో ఇద్దరు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని ఆసుపత్రికి తరలించారు. సూర్యనదిపై వరోతివద్ద ఉన్న వంతెనపైకి వచ్చిన కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. లగ్జరీ కారులో నలుగురు ప్రయాణిస్తుంటే మిస్త్రీ అక్కడికక్కడే చనిపోయారు. ప్రమాదం పాల్ఘర్‌జిల్లాలోని ఖాసా పోలీసు స్టేషన్‌పరిధిలో ఉంటుంది. దీనితో మృతదేహాలను ఖాసా ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసుల సమాచారం ప్రకారం డ్రైవర్‌కు కారు వేగం అదుపు తప్పిందని, డివైడర్‌ను ఢీకొన్నట్లుగా కనిపిస్తోందని చెప్పారు. ఈ సంఘటన చూసినందుకు ప్రమాదంలోకి ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఢీకొన్న తీవ్రత ఎక్కువగా ఉంది. కారులోని ఎయిర్‌బ్యాగ్స్ స్పందించలేదని తెలిపింది. అందువల్లనే ఇద్దరి ప్రాణాలు పోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా మిస్త్రీకి భార్య ఇద్దరు పిల్లలున్నారు.పాపూర్జీ ఆయన సోదరుడే. మిస్త్రీమరణం పట్ల మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఒక విజయవంతమైన వాణిజ్యపారిశ్రామికవేత్తను కోల్పోయామని ఆయన పేర్కొన్నారు. 2012లో టాటా సన్స్‌గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. టాటా పేరులేకుండా ఛైర్మన్ అయినవారిలో రెండో వ్యక్తిగా పిన్నవయస్సులోనే అంటే 48 ఏళ్లకే టాటాసన్స్ ఛైర్మన్‌పదవిని అలంకరించారు. అప్పటివరకూ ఛైర్మన్‌గా ఉన్న రతన్‌టాటా వైదొలగడంతో సైరెస్‌ను టాటాగ్రూప్ ట్రస్టు యజమాన్యం ఎంపికచేసింది. సైరెస్‌మిస్త్రీ టాటాసన్స్‌కు ఆరవ ఛైర్మన్‌గా వచ్చారు. టాటాగ్రూప్‌లో షాపూర్జీ పల్లోంజీ అత్యధిక వాటాలు కలిగి ఉండటంతో ఆ దామాషా పద్ధతిలో సైరెస్‌ను ఎంపికచేసారు. అయితే 2016 అక్టోబరులోనే మిస్త్రీని ఛైర్మన్‌పదవినుంచి టాటాసన్స్ బోర్డు తొలగించింది. మాజీ ఛైర్మన్ రతన్ టాటా తిరిగి తాత్కాలిక బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత ఏడో ఛైర్మన్‌గా టిసిఎస్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ బాధ్యతలుచేపట్టారు. 2019 డిసెంబరులో జాతీయ కంపెనీ లా అప్పిలేట్‌ట్రిబ్యునల్ చంద్రశేఖరన్ నియామకం అక్రమమని చట్టవ్యతిరేకమని తీర్పుచెపుతూ మిస్త్రీని ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమించాలని ఆదేశించింది. అయితే సుప్రీంకోర్టుకు అప్పీలుచేయడంతో 2021 మార్చి 26వ తేదీ ఎన్‌క్లాట్ ఉత్తర్వులను పక్కనపెట్టింది. ఈ ఏడాదిమేనెలలోకూడా సర్వోన్నత న్యాయస్థానం పాపూర్జీ పల్లోంజి గ్రూప్ 2021 ఉత్తర్వులను పునఃసమీక్షచేయాలన్న అప్పీలును తిరస్కరించింది. అంతేకాకుండా టాటాగ్రూప్ సైరెస్‌మిస్త్రీ తొలగింపునిర్ణయాన్ని సమర్ధించింది. మిస్త్రీకి టాటాసన్స్‌లో 18.4శాతం వాటాలున్నాయి. సైరస్ ఇన్వెస్ట్‌మెంట్స్‌ద్వారా ఈ పెట్టుబడులుపెట్టారు. ప్రస్తుతం ఆయన సంపద విలువలు 10 బిలియన్ డాలర్లుగా ఉంది. పార్శి కుటుంబంలో జన్మించిన 54 ఏళ్ల సైరస్ మిస్త్రీ నిర్మాణరంగంలో దిగ్గజంగా కొనసాగిన పారిశ్రామికవేత్త పలోంజి మిస్త్రీకుమారుడు. ఈ ఏడాది జూన్ 27వ తేదీనే సైరస్ తండ్రి పల్లోంజి మిస్త్రీ చనిపోయారు. సైరస్; షాపూర్జీ సోదరులతోపాటు లైలా, ఆలూ అనే కుమార్తెలు కూడా ఆయనకున్నారు. వీరిలో ఒక కుమార్తె రతన్‌టాటా సోదరుడు నోయల్ టాటాను వివాహంచేసుకున్నారు.

# పర్యాటకానికి కొత్త కళ

≫ వృగ సాగేందుకు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 24 ప్రభుత్వ, 164 ప్రయివేటు బోట్లు అన్నింటిని ఆపరేషన్లోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం, విజయవాడ, నాగార్జున సాగర్, సూర్యలంక తదితర ప్రాంతాల్లో సీ ప్లేన్‌లను నడిపేందుకు సంబంధిత సంస్థలతో చర్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రవాణా, బోటింగ్ సౌకర్యాల మెరుగుతో పాటు పర్యాటక హోటళ్ల నిర్వాహణను మెరుగుపర్చి ఆన్‌లైన్, సోషల్ మీడియావేదికల వాటికిమంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పరిశుభ్రతకు, భద్రతకు, ఆనందానికి, ఆహ్లాదానికి కేంద్రాలుగా పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాలను కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్న చోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్ వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాలను కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రాంతాలకు అదనంగా మరికొన్ని కొత్త ప్రాంతాలను గుర్తిస్తామని అన్నారు.విశాఖపట్టణంలో లండన్ ఐ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసేదిశలో దృష్టి పెట్టామన్నారు. రాష్ట్రాన్ని రూ.2868.6 కోట్లతో పర్యాటకరంగ పరంగా అభివృద్ధి చేస్తున్నట్లుతెలిపారు రాష్ట్రానికి పర్యాటకులు విస్తారంగా వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఒక్కో ప్రాజెక్టు రూ.250 కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నమన్నారు.దీని ద్వారా పర్యాటక రంగాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లామన్నారు.ఈ దిశలో పెట్టుబడులు ఆహ్వానించామన్నారు. మొత్తం ఆయిదు టూరిజం పరంగా గుర్తింపు పొందిన కంపెనీలు రానున్నట్లు వచ్చే కాలంలో పూర్తి చేసామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అందుబాటులోకి వచ్చే ప్రాజెక్టుల్లో దాదాపు 1,564 గదులు అందుబాటులోకి రావడంతో పాటుగా 48వేల మందికి మంచి వేతనాలతో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయన్నారు. విశాఖ పట్టణం, తిరుపతి, గండికోట, హార్సిలీ హిల్స్, పిచ్చుకలంకలో విఖ్యాత కంపెనీ ఒబెరాయ్ ఆధ్వర్యంలో రిసార్టులు ఏర్పాటుచేస్తామన్నారు. ఒబెరాయ్ విలాస్ బ్రాండ్‌తో రిసార్టులు, విశాఖపట్టణం శిల్పారామంలో హయత్ ఆధ్వర్యంలో స్టార్ హోటల్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తాజ్ వరుణ్ బీచ్ పేరుతో విశాఖలో మరోహోటల్,రిసార్ట్స అపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు.విశాఖపట్టణంలో టన్నెల్ అక్వేరియం, స్కైటవర్ నిర్మాణంచేపడతామన్నారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు (ఎస్ఐపిబి) సమావేశం సిఎం జగన్మోహనరెడ్డి వ్యక్తిగత కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత ఆకర్షణీయమైన ప్రదేశాలు, నగరాలతో ఉందన్నారు.ప్రతి ప్రాంతానికి ఒక విశిష్టతతో పాటుగా పర్యాటకులను ఆకర్షించే సౌందర్యత ఉందన్నారు. విస్తారమైన సముద్రతీరాలు, నది తీరాలు అద్భుతమైన సుందర దృశ్యాలున్నాయన్నారు.అయితే గత ప్రభుత్వాల నిర్లక్ష్యంవలన పర్యాటకులకు ఈ ప్రాంతాలపై ఆసక్తిన్నంత స్థాయిలోదృష్టి పెట్టలేదన్నారు. తమ ప్రభుత్వం ఈ విషయంలో పూర్తి శ్రద్ధ పెట్టిందన్నారు. పర్యాటకాభివృద్ధి ఆర్థికంగా వనరుల వృద్ధిపై ప్రభావం చేస్తోందన్నారు. పర్యాటక ప్రాంతాలన్నింటికి అవసరమైన రవాణా వ్యవస్థను మెరుగు పర్చడం జరుగుతుందన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించే దిశలో మన రాష్ట్రంలో టూరిజం పాలసీ ఉన్నట్లున్నారు. వాటిని స్పందించి అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు. ఆయా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేదిశలో ట్రావెలింగ్, హోటల్,టూరిజం రంగాల్లో అనుభవమున్న సంస్థలనుంచి పెట్టుబడులను ప్రభుత్వం తీసుకోవాల్సి వుందన్నారు. పర్యాటక రంగపరంగా విజయవాడ నగరాన్ని అందంగా తీర్చి దిద్దుతామన్నారు. పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించేందుకు అనేక కీలకాకాశాలు విజయవాడ నగరంలోను,పరిసరాల్లో ఉన్నాయన్నారు. విజయవాడలో హయత్ ప్యాలెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవానీ ద్వీపంలో సఫారీ ఏర్పాటు,నగర పరిసరాల్లోని ఇతర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించేదిశలో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతపురం జిల్లా పెనుగొండ బాబానగర్ లక్ష్మీనరసింహాస్వామి ఆలయంవద్ద ఇస్కార్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు సిఎం జగన్ అనుమతినిచ్చారు. హంసలదీవి, సూర్యలంకబీచ్‌ల అభివృద్ధి, కొండపల్లి, వేదాద్రిప్రాంతాల్లో పర్యాటకులను ఆకర్షించేదిశలో చర్యలను ప్రభుత్వం చేపడుతుంది.



అహ్మదాబాద్‌లో నాలుగు స్మార్ట్ స్కూళ్లను ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రారంభించిన దృశ్యం

# మతవిద్వేషాలు

≫ దని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. విద్వేషాలు దేశానికి మేలుచేయవని మరింత నిర్వీర్యంచేస్తాయని,ధరల పెరుగుదల, నిరుద్యోగం కారణంగా దేశంలోప్రజలు ఎన్ని వెతలుపాలవుతున్నారో చెప్పలేకుండా ఉందని రాహుల్ పేర్కొన్నారు. పార్లమెంటులో విపక్షం తమ వాణిని వినిపించాలని ప్రయత్నిస్తే మోడీ ప్రభుత్వం అనుమతించడంలేదని ఆరోపించారు. కొంతమంది పారిశ్రామికవేత్తల మేలుకోసమే మూడు నల్లరైతు చట్టాలు తెచ్చారని రైతుల ప్రయోజనం కోసం కాదని ఆయన అన్నారు. ర్యాలీలో పశ్చిమ ఉత్తరప్రదేశ్‌నుంచి వచ్చిన అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్‌గాంధీ మళ్లీ పగ్గాలుచేపట్టాలని, ఆయన నాయకత్వంపై మాకు విశ్వాసం ఉందంటూ బ్యానర్లు చేతపట్టి ప్రదర్శించారు. మా నిజమైన నాయకుడు రాహుల్ గాంధీయేనని కాంగ్రెస్ వైభవాన్ని పునరుద్ధరించే నాయకుడు ఆయనేనంటూ నినాదాలు చేసారు. నేరుగాప్రజలను కలుసుకునేందుకే 3500 కిలోమీటర్ల భారత్‌జోడో యాత్రను కన్యాకుమారి నుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్నామని, ఈనెల ఏడో తేదీ ఈ యాత్ర ప్రారంభం అవుతుందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం నిర్మూలన, మత సామరస్యం వంటి అంశాలపై ఈ యాత్ర జరుగుతుందన్నారు. రాహుల్‌తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీలో రాహుల్‌ప్రసంగిస్తున్నంతసేపూ ఉత్తరప్రదేశ్ ప్రాంతంనుంచి వచ్చిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాహుల్ మళ్లీ పార్టీ అధ్యక్ష బాధ్యతలుచేపట్టాలని, మాకు మీపై నమ్మకం ఉంది రాహుల్‌జీ భారత్‌జోడో యాత్రతోపే మీరు మళ్లీ అధ్యక్షుడుగా రావాలి అంటూ నినాదాలుచేసారు.

# రైతుల ఆత్మహత్య

≫ పారు. ఇదే జిల్లాలో కొత్తపల్లి మండలం భువలకుంట్ల గ్రామానికి చెందిన మంద వెంకటేశ్వరరెడ్డి (69) తనకు ఉన్న ఎకరంతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవాడు, రెండేళ్లుగా పంటదిగుబడి లేకపోవడంతో 5 లక్షల రూపాయలు అప్పులు అయ్యాయి. వాటిని తీర్చేందుకు కుటుంబం కర్నూలుకు వెళ్లింది. అక్కడ కూడా ఉపాధి లభించకపోవడంతో వెంకటేశ్వరరెడ్డి మనసిక ఆందోళనకు గురయ్యాడు. కాగా వినాయకచవితి సందర్భంగా కుటుంబంతో కలిసి స్వగ్రామానికి వచ్చాడు. ఇంటి సమీపంలోని కల్లెంలోకి వెళ్లి మద్యంలో పురుగుల మందు కలుపుకుని తాగాడు. కుటుంబీకులు చూసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. పల్నాడు జిల్లా కారంపూడి మండలం ఉప్పిచర్లలో రైతు నేలపాటి వెంకటేశ్వర్లు (51) తనకు ఉన్న మూడు ఎకరాలతో పాటు మరో 9.70 ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాడు, ఇందుకు పది లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. సరైన దిగుబడి రాక చేసిన అప్పులు తీరక మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, ఆయనకు భార్య. కుమారుడు, కుమార్తె ఉన్నారు,

## ఇకపై ఇంటర్వ్యూలు లేకుండానే అమెరికా వీసాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారతీయులకు ఇకపై ఇంటర్వ్యూలు లేకుండానే వీసాలు మంజూరుచేయాలని అమెరికా నిర్ణయించింది. ఈమేరకు కాన్సులేట్ అధికారులకు తాజా ఆదేశాలు జారీచేసింది. బి1, బి2 వంటి సాధారణ వీసాల జారీప్రక్రియ తిరిగిప్రారంభం అయిన నేపథ్యంలో ఈ కీలకనిర్ణయం తీసుకుంది. అయితే కొన్ని నిర్దిష్ట కేటగిరీల దరఖాస్తుదారులకు మాత్రమే. అదికూడా ఈ ఏడాది డిసెంబరు 31కల్లా దరఖాస్తుచేసుకున్నవారికే వర్తిస్తుందని తెలిపింది. ప్రస్తుతం భారతీయులకు జారీచేస్తున్న వీసాల్లో ఎచ్, హెచ్‌వన్, హెచ్3, హెచ్4, నాన్‌బ్లాంకెట్ ఎల్, ఎం, ఒ, పి,క్యూ, అకడమిక్ జె వీసాలను ఇంటర్వ్యూ అవసరం లేకుండానే జారీచేయనున్నట్లు అమెరికా తెలిపింది. ఇక ఇప్పటికే వీసా గడువు ముగిసిపోయిన వారు గడువు ముగిసిన తర్వాత 48 నెలల్లోపు రెన్యువల్‌చేయించుకుంటే ఇంటర్వ్యూ లేకుండానే ప్రక్రియ ముగించనున్నట్లు ప్రకటించింది. అయితే గతంలో వీసాలు తిరస్కరణకు గురైనవారికి మాత్రం వర్తించదని వెల్లడించింది. ఇంటర్వ్యూలనుంచి మినహాయింపు ఇచ్చినా నాన్ ఇమిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లకోసం వేచి ఉండాల్సిన సమయం కూడా ఇంకా ఎక్కువే ఉంది. కరోనా నాటి ఇబ్బందులే దీనికి కారణమని వెల్లడించింది. ఇప్పటికే వీసా దరఖాస్తురుసుము చెల్లించి ఉన్నవారు ఆందోళన పడవద్దని, కరోనా వీసా దరఖాస్తురుసుము చెల్లించినవారికి వీసాప్రక్రియ గడువును 2023 సెప్టెంబరు 23వ తేదీవరకూ పెంచుతున్నట్లుప్రకటించింది.

## డెంగ్యూ జ్వరాలు

≫ వస్తున్నాయి. అల్లూరి సీతరామరాజు జిల్లా పోలవరం ప్రాంతాల్లోని ముంపుకు గురైన గ్రామాల పరిధిలో జ్వరపీడితులు అధికంగా ఉన్నట్టు తెలియవస్తుంది. కొన్ని వైద్యశాలల్లో వైద్యులు లేక బాధలు పడుతుండగా కొన్ని ప్రాంతాల్లో మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించకపోవడం దురదృష్టకరం. వైద్య సేవల్లో పడకలు లేక ఆరు బయటే వైద్యసేవలు పొందుతున్న దుస్థితిని కూడా ఉందన్న విమర్శలు ఉన్నాయి. విశాఖ ఏజెన్సీతో పాటు పాడేరు, శ్రీకాకుళం జిల్లాల్లోని కొన్ని మారుమూల గ్రామాల్లో కనీస రవాణా సౌకర్యాలు లేక జ్వరపీడితులు మృత్యువాతకు గురవుతున్నారు.

## జగన్ సర్కార్

≫ ప్రభుత్వ పాఠశాలల్లో యాప్‌లు పెట్టిన విధంగానే ప్రైవేటు స్కూళ్ళలోను యాప్‌లు పెట్టాలన్నారు. నారాయణ,విద్యా సంస్థల విషయంలో ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతనలేదన్నారు. చిత్తూరు జిల్లాలో అధికారులు, అధికార పార్టీ నేతల వైఖరి కారణంగా తహసీల్దార్ కార్యాలయంలో రైతు మరణించడం దారుణమన్నారు.మరణించిన రైతు కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఆయన హత్యకు బాధ్యులైన వారిపై హత్యాయత్నం కేసు చేయాలన్నారు.ఈ కేసు విషయమై విచారణకు ఏక సభ్య కమీషన్‌ను నియమించాలన్నారు.ఈ ఘటనను జాతీయ మానవహక్కుల కమిషన్ దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. జనసేనతో బిజెపి మైత్రి కొనసాగుతుందన్నారు. ప్రజా సమస్యల విషయంలో రెండు పార్టీలు విడివిడిగా ఉద్యమాలు నిర్వహిస్తాయన్నారు. ఇది తమపార్టీల మధ్య ఒప్పందమన్నారు. దీని వలన రెండు పార్టీలు ఎక్కువగా జనానికి దగ్గరయ్యే అవకాశం ఉందన్నారు.

## గ్రాంటు మంజూరు

≫ ఈ విధంగా నిర్దేశించిన సమయం మించి స్థానిక సంస్థలకు గ్రాంట్లను బదిలీ చేయడంలో జాప్యం జరిగితే సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలు వడ్డీతో సహా గ్రాంట్లను విడుదల చేయాల్సి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రాలు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కు అర్హత పొందాలంటే గ్రామీణ స్థానిక సంస్థలు కొన్ని షరతులను నెరవేర్చాలని ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు. స్థానిక సంస్థల న్నికలను సక్రంగా నిర్వహించేందుకు, స్థానిక సంస్థల వార్షిక అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయడానికి ఈ షరతులను నిర్ధేశించడ జరిగింది. స్థానిక సంస్థలు తప్పనిసరిగా నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను 15వ ఆర్థిక సంఘం వెబ్ సైట్‌లో విధిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్థానిక సంస్థలకు ఇప్పటి వరకూ కేంద్రం విడుదల చేసిన నిధుల వివరాలు రాష్ట్రాల వారీగా ఈ విధంగా ఉన్నాయి. తెలంగాణకు 273 కోట్ల రూపాయలు, ఆంధ్రప్రదేశ్‌కు 948.35 కోట్ల రూపాయలు, బీహార్‌కు 1,921 కోట్ల రూపాయలు, చత్తీస్‌ఘడ్‌కు 557 కోట్ల రూపాయలు, గుజరాత్‌కు 1,181 కోట్ల రూపాయలు, హిమాచల్‌ప్రదేశ్‌కు 224.30 కోట్ల రూపాయలు, ఝూర్ఖండ్‌కు 249.80 కోట్ల రూపాయలు, కర్నాటకకు 1,046.78 కోట్ల రూపాయలు, కేరళకు 623 కోట్ల రూపాయలు, మధ్యప్రదేశ్‌కు 1,472 కోట్ల రూపాయలు, మహారాష్ట్రకు 1,092.92 కోట్ల రూపాయలు, మేఘాలయకు 40.50 కోట్ల రూపాయలు, నాగాలాండ్‌కు 18.40 కోట్ల రూపాయలు, ఒరిస్సాకు 864 కోట్ల రూపాయలు, సిక్కింకు 6.60 కోట్ల రూపాయలు, తమిళనాడుకు 1,380.50 కోట్ల రూపాయలు, త్రిపురకు 73.50 కోట్ల రూపాయలు, ఉత్తరప్రదేశ్‌కు 3,733 కోట్ల రూపాయల చొప్పున స్థానిక సంస్థలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసింది.

## వారం - వర్జ్యం

**5-9-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
దశమి తె.2-45; మూల సా.6-05
వర్జ్యం సా.4-35 ల 6-05
తి.వర్జ్యం తె.3-01 ల 4-30
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**మిథునం:** మొండి బకాయిలు వసూలవుతాయి. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** ప్రముఖులతో పరిచయం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. సమయస్ఫూర్తితో వ్యవహరించండి.

**తుల:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయిగా ఉంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృశ్చికం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. తీర్థ యాత్రలు చేస్తారు.సామాన్య ధన లాభం.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. వివాదాలకు దూరంగా వుండడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 272994
2nd Prize Rs.7000/- 22610
3rd Prize Rs.3500/-
20142 31698 34975 48127 54823
70601 74771 86685 89651 90771
4th Prize Rs.200/-
0120 0370 2345 6144 6264 7655 7667
7859 8766 9023
5th Prize Rs.100/-
2596 2632 2802 3071 3721 4024 5186
6281 6343 7806
6th Prize Rs.50/-
0020 1729 3109 4403 6064 7428 8283
0193 1789 3278 4478 6127 7466 8346
0308 1923 3356 4510 6267 7468 8443
0355 1976 3649 4844 6287 7514 8971
0374 2248 3650 4908 6304 7549 9305
0415 2391 3702 4991 6333 7688 9451
0662 2582 3703 5103 6454 7696 9669
0968 2583 3753 5162 6514 7723 9805
1049 2603 3970 5167 6777 7727 9856
1126 2626 3973 5173 6917 7952 9877
1303 2700 4215 5584 6923 7981
1361 2737 4255 5610 7066 8011
1572 2815 4260 5661 7183 8044
1628 2924 4283 5764 7258 8087
1714 2991 4319 5816 7358 8161

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 485586
2nd Prize Rs.7000/- 19474
3rd Prize Rs.3500/-
07214 19918 26540 30719 33880
34803 52915 71733 97318 97381
4th Prize Rs.200/-
1296 1565 2639 2814 2868 4457 5824
6885 8123 9078
5th Prize Rs.100/-
1316 1417 2984 3507 4298 4677 6666
6757 6960 9240
6th Prize Rs.50/-
0152 1984 3469 5522 6790 7999 9124
0211 2015 3497 5649 7185 8003 9236
0803 2251 3799 5677 7227 8054 9406
0807 2255 4006 5708 7255 8320 9418
0837 2287 4277 5753 7473 8326 9471
0838 2562 4314 5773 7489 8350 9540
0947 2864 4369 5857 7500 8401 9675
1046 2867 4396 5957 7503 8460 9838
1287 2879 4427 5997 7550 8542 9877
1497 2977 4475 6110 7720 8570 9947
1609 3041 4616 6187 7721 8615
1731 3109 4643 6310 7764 8674
1835 3160 5023 6493 7838 8957
1888 3211 5229 6538 7849 9004
1891 3222 5408 6567 7910 9069

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:04/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 875249
2nd Prize Rs.7000/- 78571
3rd Prize Rs.3500/-
06608 10050 23405 58178 65565
75646 75876 84078 89757 91563
4th Prize Rs.200/-
0708 0943 0968 1417 1673 2778 3845
4176 6830 7264
5th Prize Rs.100/-
0168 0777 0950 5112 5480 6616 8701
9455 9510 9977
6th Prize Rs.50/-
0042 1322 2900 4564 7024 8024 9104
0044 1395 2968 5223 7087 8097 9209
0198 1449 2971 5315 7095 8194 9237
0234 1450 2979 5324 7098 8208 9414
0236 1605 3121 5410 7112 8248 9635
0384 1707 3132 5730 7215 8379 9644
0484 1809 3469 5784 7225 8400 9699
0572 1826 3601 6026 7279 8596 9844
0590 1933 3702 6061 7563 8647 9848
0630 2004 3843 6121 7620 8691 9970
0688 2013 3907 6146 7711 8693
0892 2602 3968 6601 7779 8853
0960 2700 4005 6621 7962 8993
1090 2853 4111 6661 7976 9032
1150 2862 4261 6667 8017 9083

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 819735
2nd Prize Rs.7000/- 76311
3rd Prize Rs.3500/-
04727 09694 25181 30511 50078
58320 65226 76532 89313 93424
4th Prize Rs.200/-
2614 5306 6103 6733 6749 6750 8870
8932 8994 9969
5th Prize Rs.100/-
1456 1574 1779 2401 3893 3956 4163
5475 5967 9261
6th Prize Rs.50/-
0007 0875 1882 4052 6152 7935 9310
0017 0885 1894 4140 6212 7988 9332
0087 0937 1949 4194 6248 8034 9337
0237 1022 2310 4240 6367 8076 9353
0275 1151 2335 4257 6373 8083 9469
0358 1245 2397 4372 6474 8101 9490
0371 1465 2415 4980 6592 8125 9508
0389 1470 2724 5089 6899 8194 9521
0472 1474 2929 5540 7194 8303 9706
0496 1494 2974 5618 7224 8413 9847
0518 1501 3159 5621 7360 8837
0555 1529 3233 5696 7594 8917
0601 1627 3252 5754 7649 8967
0833 1790 3425 5909 7741 9099
0872 1876 4045 5999 7929 9278

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 625497
2nd Prize Rs.7000/- 66876
3rd Prize Rs.3500/-
00524 18787 27276 35849 36716
41100 43690 57041 57205 60799
4th Prize Rs.200/-
1073 1121 2089 5080 5565 5909 6498
7393 8054 8189
5th Prize Rs.100/-
2541 3281 6459 6976 7256 8140 8539
8910 9625 9706
6th Prize Rs.50/-
0103 1596 3259 4843 5739 7356 8921
0181 1715 3355 4870 5779 7523 9115
0268 1721 3461 5001 5823 7527 9303
0334 1897 3632 5009 6060 7714 9623
0513 2084 3935 5057 6116 7720 9846
0692 2142 3981 5064 6395 7722 9872
0905 2322 4233 5206 6396 7786 9886
0993 2356 4240 5327 6399 7987 9907
1092 2444 4274 5333 6664 8182 9959
1180 2510 4394 5470 6789 8206 9974
1229 2595 4405 5569 7015 8325
1380 2762 4452 5582 7232 8545
1449 2806 4454 5610 7255 8620
1550 3212 4512 5674 7291 8639
1594 3249 4720 5714 7328 8662

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 546872
2nd Prize Rs.7000/- 14603
3rd Prize Rs.3500/-
00499 04176 10503 12507 12562
14723 14751 37292 78789 92301
4th Prize Rs.200/-
1043 1569 1765 2132 4016 4973 6696
7369 8123 8990
5th Prize Rs.100/-
0973 1542 2222 3355 5667 6187 7979
8712 9025 9062
6th Prize Rs.50/-
0085 2111 3682 4635 5837 8103 9098
0191 2241 3688 4818 5850 8115 9123
0491 2315 3736 4856 6123 8140 9136
0633 2360 3750 4877 6580 8188 9204
0670 2509 3946 4942 6681 8224 9348
0729 2671 3954 5094 6783 8446 9423
0824 2733 4012 5353 7018 8555 9453
0854 2816 4041 5406 7303 8586 9519
1333 2856 4087 5415 7588 8620 9746
1472 2999 4293 5451 7632 8710 9908
1499 3059 4377 5485 7716 8799
1642 3119 4400 5558 7821 8964
1696 3328 4434 5575 7851 8970
1881 3427 4512 5602 7906 9011
1911 3597 4628 5679 7928 9031

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 566636
2nd Prize Rs.7000/- 29985
3rd Prize Rs.3500/-
15670 19296 19736 21863 61619
65919 68452 72215 81389 89580
4th Prize Rs.200/-
0265 0369 0800 1850 4529 4762 6581
7814 8645 8965
5th Prize Rs.100/-
1315 1986 3631 5561 6532 8170 9037
9222 9900 9972
6th Prize Rs.50/-
0198 1555 2907 4752 6011 7435 8802
0313 1593 3023 4877 6070 7444 8837
0364 2026 3094 5047 6248 7481 8846
0404 2216 3113 5182 6472 7551 9087
0628 2374 3324 5219 6524 7635 9450
0630 2375 3404 5261 6610 7721 9660
0635 2505 3468 5309 6628 7836 9714
0774 2534 3481 5380 6710 7983 9751
0936 2544 3497 5418 6735 8004 9756
0944 2578 3718 5599 6893 8165 9807
1007 2587 3744 5727 7117 8213
1090 2640 4209 5761 7192 8216
1304 2775 4364 5778 7220 8349
1370 2868 4422 5782 7245 8377
1418 2902 4488 5874 7290 8636

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 867952
2nd Prize Rs.7000/- 13844
3rd Prize Rs.3500/-
11911 19452 31646 64155 69240
72733 80523 90853 91145 96381
4th Prize Rs.200/-
0906 1776 1828 2644 6022 6351 8166
8830 9583 9890
5th Prize Rs.100/-
1781 2093 2493 3175 4389 4768 5298
7357 7917 8752
6th Prize Rs.50/-
0110 1804 3604 5066 6463 7823 9097
0171 1937 3726 5312 6537 7887 9161
0310 1940 3765 5338 6547 7996 9303
0360 2021 3809 5452 6581 8004 9379
0562 2368 3874 5504 6620 8010 9381
0568 2424 3958 5613 6728 8124 9450
0604 3075 4107 5656 6750 8405 9517
0621 3199 4232 5670 6796 8456 9751
0831 3204 4306 5695 6896 8464 9810
0915 3254 4397 5987 6974 8544 9824
0936 3437 4417 5995 7049 8575
1196 3475 4640 6000 7172 8580
1573 3479 4892 6146 7285 8707
1746 3511 4931 6159 7443 8809
1755 3566 4970 6430 7703 8864

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 723573
2nd Prize Rs.7000/- 37458
3rd Prize Rs.3500/-
03188 04213 05173 29851 36702
38466 56456 68738 81813 97539
4th Prize Rs.200/-
0960 1159 1853 2446 3810 4908 5147
7901 8166 8644
5th Prize Rs.100/-
0923 2349 2528 3899 3989 4085 4345
4913 7105 8969
6th Prize Rs.50/-
0129 1753 3307 4401 6654 7988 9466
0262 2163 3437 4513 6775 8082 9494
0320 2181 3478 4560 6799 8156 9536
0337 2202 3513 4707 6907 8229 9552
0365 2208 3583 4910 7006 8248 9723
0524 2264 3717 5016 7081 8257 9729
0730 2281 3900 5282 7098 8278 9853
0754 2284 3964 5293 7134 8793 9897
0758 2378 4038 5335 7346 8867 9973
0761 2477 4082 5551 7457 8988 9980
1028 2480 4106 5848 7555 9001
1048 2555 4185 5963 7601 9062
1374 2922 4219 5983 7640 9158
1375 2946 4266 6244 7688 9178
1731 3207 4367 6613 7763 9302

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 432861
2nd Prize Rs.7000/- 54597
3rd Prize Rs.3500/-
06526 45086 52978 63449 73107
75571 79763 84783 86260 92080
4th Prize Rs.200/-
0666 1063 2168 5530 5832 6204 6549
8110 9324 9661
5th Prize Rs.100/-
0781 2026 2533 4556 4604 5147 5362
5673 9028 9516
6th Prize Rs.50/-
0034 2448 4456 5706 6879 8107 9208
0143 2645 4493 5720 7164 8250 9394
0218 2896 4598 5850 7194 8309 9509
0367 3075 4662 5923 7266 8507 9598
0718 3138 4716 6083 7291 8556 9693
1021 3733 4732 6117 7328 8579 9720
1180 3801 4771 6132 7329 8600 9733
1354 3838 4907 6419 7376 8678 9787
1358 4087 5100 6529 7470 8823 9800
1437 4198 5137 6597 7499 8925 9951
1537 4218 5209 6615 7591 8959
1936 4286 5320 6661 7667 9002
1953 4352 5333 6739 7841 9043
2046 4382 5516 6766 7852 9101
2446 4416 5558 6847 8017 9120

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 984985
2nd Prize Rs.7000/- 73255
3rd Prize Rs.3500/-
16386 16871 27279 38431 49515
51802 62941 73500 84405 95624
4th Prize Rs.200/-
0554 0692 5048 5094 5242 5577 6374
7535 8524 8771
5th Prize Rs.100/-
0031 1010 1325 2653 4897 4962 5806
6660 7904 9280
6th Prize Rs.50/-
0206 1816 2984 4090 5945 7683 9410
0322 1860 3141 4113 6364 7838 9486
0389 1902 3228 4267 6366 8028 9595
0625 1966 3234 4281 6459 8049 9618
0643 2095 3401 4381 6478 8247 9626
0897 2229 3507 4704 6551 8268 9716
0899 2468 3576 4738 6684 8437 9783
1007 2572 3695 4946 6766 8439 9790
1142 2596 3821 4963 6830 8710 9948
1180 2637 3858 5011 6834 8807 9975
1200 2694 3897 5133 6948 8847
1368 2759 3962 5294 7351 8869
1446 2762 3996 5526 7381 9259
1498 2928 4036 5646 7451 9310
1537 2974 4045 5694 7555 9350

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 126564
2nd Prize Rs.7000/- 94679
3rd Prize Rs.3500/-
15609 26842 37578 48795 59245
61260 72473 83222 83916 94341
4th Prize Rs.200/-
0600 0676 0827 0863 2563 4987 5564
5753 9116 9580
5th Prize Rs.100/-
0439 1084 1150 2002 2191 4172 4803
5275 6653 7137
6th Prize Rs.50/-
0169 1539 3238 4993 6716 7712 9144
0315 1689 3475 5035 6723 7769 9237
0501 1734 3566 5064 6758 7877 9294
0598 1752 3573 5239 6844 8094 9305
0693 1797 3621 5262 6935 8105 9328
0882 1934 3704 5408 6969 8163 9715
0910 1999 3904 5492 7044 8188 9716
0982 2228 4055 5505 7156 8422 9810
1117 2366 4181 5548 7326 8502 9818
1120 2412 4191 5618 7359 8586 9985
1124 2659 4398 5829 7402 8618
1131 2797 4531 6034 7630 8758
1186 2891 4606 6301 7638 8887
1320 2970 4842 6328 7661 8950
1501 3225 4856 6447 7663 9024

# సేలం కోర్టు తీర్పుపై అప్పీలుకు టిటిడి!

## సేవా టిక్కెట్ భక్తులకు ఆప్షన్ ఇచ్చినా దర్శనానికి రాని భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 4ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస ఆగమోక్తంగా ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే ఆర్జితసేవలకు గృహస్థభక్తులను అనుమతించి దర్శనం చేయించడం పరిపాటి. అయితే గత రెండేళ్లలో కరోనా వైరస్ కారణంగా ఆర్జితసేవలన్నిటినీ ఏకాంతంగా ఆలయంలోపల నిర్వహించిన విషయం విదితమే. ఆ రెండేళ్లలో ఆర్జితసేవల టిక్కెట్లు కలిగిన గృహస్థభక్తులకు ఆప్షన్ ఇచ్చి సేవలు రద్దుకారణంగా నగదు తిరిగి తీసుకునే అవకాశం లేక సేవ టిక్కెట్లపై ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాలు చేయిస్తామని టిటిడి వెల్లడించింది. ఆ రెండేళ్లలో ఆర్జితసేవల టిక్కెట్లు కలిగిన భక్తులు 95శాతం మంది టిటిడి ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నారు. మరికొంత మంది నగదునువాపసు తీసుకున్నట్లు టిటిడి వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో ఆర్జితసేవ టిక్కెట్లు కలిగి దర్శనాలకు రాని భక్తులు, నగదు వాపసు తీసుకోని భక్తుల్లోకొందరు టిటిడిపై హైకోర్టుకు వెళ్లి పిల్‌దాఖలు చేసినట్లు తెలుస్తోంది.



ఇదే విషయంలో తమిళనాడు సేలంకు చెందిన హరిభాస్కర్ కుటుంబం 2006లో ఆన్‌లైన్‌లో లక్కీ డిప్‌లో 12,500 రూపాయలు చెల్లించి శుక్రవారం స్వామివారికి జరిగే మేల్‌ఛాట్ వస్త్రం ఆర్జితసేవ టిక్కెట్‌ను పొందారు. ఈ టిక్కెట్ కలిగిన భక్తులకు ప్రతి శుక్రవారం క్రమపద్ధతిలో సేవకు అనుమతించేలా సమాచారం తెలియజేస్తారు. అప్పట్లో సేవ టిక్కెట్ బుక్‌చేసుకున్న హరిభాస్కర్‌కు 2020లో దర్శనం కోసం అవకాశం లభించింది. అయితే సేవలు ఏకాంతం కావడంతో ఈ సేవా టిక్కెట్ కలిగిన గృహస్థభక్తులు విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శనం చేసుకునే అవకాశం టిటిడి కల్పించింది. కానీ ఈ నేపథ్యంలో ఎంతో విలువైన, పవిత్రమైన మేల్‌ఛాట్‌వస్త్రం సేవ టిక్కెట్ కలిగిన హరిభాస్కర్ మాత్రం తనకు సేవ కావాలని పట్టుబట్టాడు. అయితే టిటిడి అందుకు అవకాశం లేదని తేల్చిచెప్పింది. దీంతో భక్తుడు తమిళనాడు సేలం వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయడం, ఈ కేసును విచారణ చేసిన న్యాయమూర్తి టిటిడికి అక్షింతలు వేస్తూ సేవకు అనుమతించాలని, లేకుంటే 50లక్షలు రూపాయలు చెల్లించాలని తీర్పునివ్వడంతో టిటిడి స్పందించింది. ఆదివారం టిటిడి వర్గాలు కూడా ఈ విషయంపై అప్పీలుకు వెళ్లాలని భావిస్తోంది. 2020 మార్చి నుంచి 2022 మార్చి వరకు తిరుమల ఆలయంలో ఆర్జితసేవలను టిటిడి రద్దుచేసిన విషయం విదితమే. ఆ సమయంలో ముందస్తుగా పలురకాల సేవా టిక్కెట్లను 17,946 మంది భక్తులు పొందారు. సేవలు రద్దుతో అప్పట్లో నగదు వాపసు చేయడం, లేదా విఐపి బ్రేక్‌దర్శనం చేసుకునే అవకాశం కల్పించింది. ఇప్పటికే ఈ విషయంగా కొందరు భక్తులు హైకోర్టును ఆశ్రయించారు. తీర్పు కూడా టిటిడికి అనుకూలంగా వెలువరించిందని సమాచారం. ఈ సమయంలో సేలం వినియోగదారుల కోర్టు తీర్పుపై కూడా టిటిడి హైకోర్టుకు అప్పీలుకు వెళ్లాలని భావిస్తోంది.

మొత్తంమీద ఆర్జితసేవల టిక్కెట్‌లు కరోనా సమయంలో టిటిడికి తలనొప్పి వ్యవహారంగా తయారైంది. ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం, కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత దగ్గరగా వీక్షించే అవకాశం కల్పించే ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు 90రోజుల ముందుగానే ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న విషయం తెలిసిందే.

## వారాంతాన తిరుమలలో మోస్తరుగా భక్తులు

**తిరుమల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో వారాంతం ఆదివారం ఉదయం మోస్తరుగా భక్తులు ఉన్నారు. ఉదయానికి వైకుంఠంలో 10 కంపార్టుమెంట్లలో భక్తులు వేచివున్నారు. సర్వదర్శనానికి 10గంటలు సమయం పడుతుంది. వారాంతం కావడంతో భక్తులు తక్కువగానే ఉండటంతో వచ్చిన భక్తులను వచ్చినట్లు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోనికి అనుమతిస్తున్నారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది. సర్వదర్శనానికి 8గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడుగంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 53వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## గొడుగుల ఊరేగింపులో కానుకలివ్వొద్దు: టిటిడి



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఏడాది కలియుగవైకుంఠవాసుడు ఏడుకొండల వెంకన్నకు తొమ్మిదిరోజులు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు గరుడసేవకు అలంకరించేందుకు తొమ్మిదిగొడుగులను చెన్నై నుంచి హిందూ ధర్మపరిరక్షణ సమితి సమర్పిస్తుంది. ఈ గొడుగులు ఎంతో భక్తిశ్రద్ధలతో చెన్నైనుంచి కాలినడకన ఊరేగింపుగా తిరుమలకు తీసుకురావడం పరిపాటి. ఈ ఊరేగింపు సమయంలో తమిళనాడు నుంచి తిరుపతి వరకు దారిపొడవునా భక్తులు పూజలు చేసి తమవంతు విరాళాలిస్తారు. అంతేగాక వెంటతీసుకువచ్చే హుండీల్లో కానుకలు వేస్తారు. ఈ కానుకలను స్వామివారికి సమర్పించే మాట దేవుడెరుగు అయినా బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలకు గొడుగులు తీసుకువచ్చే సమయంలో ఎక్కడా ఎవ్వరూ కూడా ఎలాంటి కానుకలు ఇవ్వరాదని టిటిడి విజ్ఞప్తి చేసింది. భక్తులు అందించే కానుకలు టిటిడికి చేరవని, కానుకలతో టిటిడికి సంబంధం లేదని తెలిపింది. బ్రహ్మోత్సవాల సమయంలో పలు హిందూ సంస్థలు చెన్నై నుంచి గొడుగులను ఊరేగింపుగా తిరుమలకు తీసుకువచ్చి స్వామివారికి సమర్పించడం ఆనవాయితీ.

# హామీల అమలులో వైఎస్సార్సీ విఫలం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**నెల్లూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త-విద్య:** ఎన్నికల హామీల అమలులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం చెందిదని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరానికి విచ్చేసిన ఆయన ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. ప్రజలను దోచుకుని కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ ఆస్తులు కట్టబెట్టమే ధ్యేయంగా వారి పాలన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలు మద్యపాన నిషేదం, సిపిఎస్ రద్దు, అమలు కాలేదన్నారు. మద్యాన్ని ఏరులై పారిస్తు వేలకోట్లను సంపాదిస్తున్నారని ఆరోపించారు. విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఎన్నో అంచనాల నడుమ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జగన్



పాలన విధ్వంసంగా సాగు తుందని, గతంలో లేని ప్రజా వ్యతిరేకతను ప్రస్తుత ముఖ్యమంత్రి కేవలం సంవత్సర కాలంలో మూట గట్టుకున్నా రన్నారు. అవసరంలేని అనవసరపు సంక్షేమాన్ని చేస్తు ప్రజలపై మోయలేని అప్పులను చేస్తున్నారని, రాజధానిలేని రాష్ట్రంగా ఆంధ్ర మిగల టానికి ముఖ్యమంత్రి నిర్ణయాలే కారణమన్నారు. అధానికి రాష్ట్రంలోని వనరులను కారుచౌకగా కట్టబెట్టే యత్నం చేస్తున్నారని దానిని సాగనివ్వ బోమనిహెచ్చరించారు. ప్రభుత్వ పవర్ ప్లాంట్‌లను ప్రయివేటీకరించాలనుకోవటం దారుణమన్నారు. అలాగే ప్రజల పక్షాన ఉండాల్సిన పోలీసు వ్యవస్థ కళ్లముందే అన్యాయాలు జరుగతున్నా పట్టించు కోవటం లేదని పూర్తిగా ఏకపక్షంగా పోలీసులు ప్రభుత్వ కనుసన్నల్లో సంఘవిద్రోహశక్తులకు రక్షణ కల్పిస్తున్నారని ఆరోపించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాలడే వారిపై దాడులు జరుగతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికలు రాష్ట్రాభివృద్ధికి ఏంతో కీలకమని ప్రజలు విజ్ఞతతో ఎన్నికల్లో పాల్గొనాలన్నారు. ఆలాగే 14నుండి 27 వరకు జరగనున్న దేశరక్షణ బేరీల అందరూ పాల్గొని విజయవంతం చేయా లన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్య దర్శి మూలర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైలు మార్గం పనులతో పలు రైళ్ల దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని రాయనపాడు- కొండపల్లిల మధ్య కొత్తగాన ఇర్మిస్తున్న మూడు రైలు మార్గంపనులను రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధాన పరిచే సాంకేతిక నాన్ ఇంటర్లాకింగ్ పనులు కారణంగా ఈ మార్గంలోతిరిగే పలు రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల మీదుగా దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 10, 17 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02764, ఈ నెల 04,11,18 తేదీల్లో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 02763 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌రైళ్లను డోన్, గుత్తిమార్గం మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, జడ్చర్ల మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప రాజంపేట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 04,11,18 తేదీల్లో ఆదివారాల్లో మచిలీపట్నం-సికింద్రాబాద్-మచిలీపట్నం నుంచి బయల్దేరి నెంబర్ 07185/86 ఎక్స్‌ప్రెస్ రైళ్లను విజయవాడ, గుంటూరు, పగిడిపల్లిల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 05, 12, 19 తేదీల్లో పూర్ణా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07607 ఎక్స్‌ప్రెస్ రైలును, ఈ నెల 06, 13, 20 తేదీల్లో తిరుపతి నుంచి పూర్ణా వెళ్లే నెంబర్ 07608 ఎక్స్‌ప్రెస్ రైళ్లను సికింద్రాబాద్, సూలేహళ్లి, గుత్తిలమీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, సేడం, యాద్గిర్, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 06, 07, 10, 13, 14, 17 తేదీల్లో విశాఖపట్నం నుంచి నాందేడ్‌కు బయల్దేరే నెంబర్ 20811 ఎక్స్‌ప్రెస్‌తోపాటు ఈ నెల 04, 07, 08, 11, 14, 15, 18 తేదీల్లో నాందేడ్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20812 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఏలూరు, విజయవాడ, గుంటూరు, పగిడిపల్లిల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో గుంటూరు,నల్గొండ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 12739/40 గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 19 వరకు పగిడిపల్లి, గుంటూరు, విజయవాడల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైల్లు మార్గ మధ్యంలో నల్గొండ, గుంటూరులలో నిలుస్తాయి. గుంటూరు-సికింద్రాబాద్-గుంటూరుల మధ్య తిరిగే నెంబర్ 12705/06 ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్, ఈ నెల 20 వరకు సికింద్రాబాద్, పగిడిపల్లిల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం- ఎల్‌టిటిముంబై-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 18519/20 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 19 వరకు పగిడిపల్లి, గుంటూరు, కృష్ణ కెనాల్, విజయవాడల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్ల మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరులలో నిలుస్తాయి. నర్సాపూర్ నుంచి నాగర్‌సోల్ వెళ్లే నెంబర్ 12787 ఎక్స్‌ప్రెస్ రైలు 05, 06, 07, 08, 10, 12, 13, 14, 15, 17, 19, 20 తేదీల్లోను, తిరుగు ప్రయాణంలో నాగర్ సోల్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 12788 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 04, 06, 07, 08, 09, 11, 13, 14, 15, 16, 18 తేదీల్లో పగిడిపల్లి, గుంటూరు విజయవాడల మీదుగా మళ్లించారు. దీంతో ఈ రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరులలో నిలుస్తాయి. సాంభల్పూర్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 20809 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 04, 05, 09, 11, 12, 16, 18, 19 తేదీలతోపాటు, తిరుగు ప్రయాణంలో నాందేడ్ నుంచి సాంభల్పూర్ వెళ్లే నెంబర్ 20810 ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 05, 06, 10, 12, 13, 17, 19 తేదీల్లో పగిడిపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరుల మీదుగా మళ్లించారు. దీంతో రైళ్లు మార్గ మధ్యంలో నల్గొండ, గుంటూరు రైల్వే స్టేషన్లలో హాల్టింగ్ సదుపాయాన్ని కల్పించారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

## ధర్మకర్తల మండలి, అధికారులు కాణిపాకానికి



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ

**శ్రీకాళహస్తి, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. వారం రోజులుగా భక్తుల్లేక వెల వెలబోయిన ఆలయం ఆదివారం రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిటకిట లాడారు. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడుతుందని తెలిసినా ధర్మకర్తల మండలి, అధికారులు కాణిపాకంకు సారె అందించేందుకు తరలి వెళ్లారు. దాంతో ఇక్కడ ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు మారింది. దళారుల దందాకు మంచి ఊపు వచ్చింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. తిరుమలేశుని దర్శనానికి ఆలస్యం కావటంతో కొందరు భక్తులు ఇక్కడకు తరలి వచ్చారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సిబ్బంది ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు. అలాగే తన సిబ్బందిని సమాయత్త పరిచారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం భక్త జనులు తండోపతండాలుగా శ్రీకాళహస్తికి తరలివచ్చారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి.

ఈ నేపథ్యంలో దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిట లాడింది. కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు. తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.

**భక్తుల ఇక్కట్లు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణ దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది. లేకుంటే ఇంకా భక్తులు దోపిడికిగురౌతూ దేవస్థానం అభాసు పాలయ్యే ప్రమాదంఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్లాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

# సచివాలయ ఉద్యోగుల పనిఒత్తిడిని తగ్గించాలి : ఎపిజెఎసి అమరావతి

## ఏలూరు, పశ్చిమ జిల్లాల నూతన కార్యవర్గం ఎన్నిక



ఏలూరు, పశ్చిమగోదావరి సచివాలయ నూతన కమిటీలను అభినందిస్తున్న ఎపిజెఎసి అమరావతి, ఎపిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ రాష్ట్ర నాయకులు

**ప్రభాతవార్త-ఏలూరు:** గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులను వారి జాబ్‌ఛార్ట్ ప్రకారం విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వారి పని ఒత్తిడిని తగ్గించాలని ఏపిజెఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వైవి.రావు అన్నారు. ఆదివారం ఏలూరులోని ఏపిఆర్ఎస్ఏ భవనంలో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల సర్వసభ్య సమావేశం ఏపిజిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ రాష్ట్ర అడ్‌హక్ కో-ప్రెసిడెంట్ ఎస్‌కె.షామీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏపిజెఏసి అమరావతి నాయకులు, ఏపిజిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ అడ్‌హక్ కమిటీ సభ్యులు కలిపి రెండు జిల్లాల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వైవి.రావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఈ ఏడాది ఆగస్టు 26వ తేదీన జరిగిన ఈహెచ్ఎస్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశంలో ఏపిజెఏసి అమరావతి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ప్రొబిషన్ పూర్తికాక ముందు మృతి చెందిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో చెల్లించి ఆ కుటుంబంలో అర్హులైన వారికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించాలని కోరారు. గ్రామ, వార్డ్ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులుకి నచ్చిన శాఖలో పనిచేసే వెసులుబాటు కల్పించాలని కోరారు. అదే విధంగా సచివాలయ ఉద్యోగుల బదిలీలు తక్షణమే చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, ఏపిజెఏసి అమరావతి చైర్మన్ రమేష్, ఏపిజిడబ్ల్యుఎస్ఇడబ్ల్యుఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.అర్లయ్య, కృష్ణా జిల్లా అధ్య క్షులు బి.జగదీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాకు అధ్యక్షులుగా రాజ్ కమల్, ఉపాధ్యక్షులుగా జ్యోతి, కార్యదర్శిగా సాయి రామ్, సహాయ కార్యదర్శిగా వి.ఆనంద్, కోశాధికారిగా ప్రేమచైతన్య, నలుగురు ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులుగా జిలాని, ఉపాధ్యక్షులుగా షర్లి, కార్యదర్శిగా కె.మధు శ్రీరామ్, సహాయ కార్యదర్శిగా కె.సూర్యనారాయణ, కోశాధికారిగా సూర్యనారాయణ, నలుగురు ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా వీరందరినీ రాష్ట్ర నాయకత్వం అభినందించింది.

## అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది : ఎస్పీ

**ప్రభాతవార్త-ఏలూరు:** సాటి మనిషికి సహాయం చేయడంలోనే దైవత్వం వుందని, అందువల్ల ప్రతీ ఒక్కరూ తమకు అవసరం వున్న వారికి తమ చేతనైన సహాయాన్ని చేసే లక్షణం అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మ అన్నారు. ఆదివారం ఏలూరులోని అమీనాపేట వద్దగల వినాయక దేవాలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఏఎస్పీ కె.చక్రవర్తితో కలిసి ఎస్పీ శర్మ పాల్గొని అందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా ఉత్తమమైన దానం అన్నదానం మాత్రమేనన్నారు. అందువల్ల ఆకలితో వున్న వారికి పిడికెడు అన్నం పెట్టడంలో వున్న సంతోషం మరెందులో వుండదన్నారు. ప్రతీమనిషి తన జీవితంలో ఎదుట వారికి సహాయ పడగలిగినప్పుడే వారి జీవితం పరిపూర్ణమవుతుందన్నారు. ఏ గ్రంధంలోనైనా భగవంతుడు ఇదే చెబుతున్నాడని అన్నారు. అందువల్ల ప్రజలు ఆపదలో వున్న వారికి, అవసరం వున్న వారికి తమ శక్తిమేర సహాయ సహకారాలు అందించి మానవత్వం చాటుకోవాలని కోరారు.

## ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను బహూకరించిన ఎస్‌బిఐ

### లాభాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్న సిజిఎం నవీన్‌చంద్రజా

### ఎస్‌బిఐ లాభాల్లో ఒక శాతం సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తుందన్న డిజిఎం రంగరాజన్



ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను బహూకరిస్తున్న ఎస్‌బిఐ అధికారులు

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను ఆదివారం ఎస్‌బిఐ అధికారులు బహూకరించారు. ఈ సందర్భంగా పుష్ప హోటల్ సమీపంలోని బ్యాంక్ జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్‌చంద్రజా,డిజిఎం రంగరాజన్‌లు తమ చేతుల మీదుగా ఆస్పత్రి ప్రతినిధులకు అంబులెన్స్ తాళాలను బహూకరించారు. ఈ సందర్భంగా అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్ చంద్రజా మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా బ్యాంక్ తన లాభాల్లో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. డిజిఎం రంగరాజన్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిసంవత్సరం తన లాభాల్లో ఒక శాతం సామాజిక కార్యక్రమాలకు వినియోగిస్తోందని, దానిలో భాగంగా ఈ సంవత్సరం ఆయుష్ ఆస్పత్రికి అన్ని వసతులతో కూడిన అంబులెన్స్‌ను అందచేస్తున్నట్లు తెలిపారు. గతంలో కరోనాసమయంలో పీపీఈ కిట్లు,మాస్కులు పేదలకు, అనాథాశ్రమాలకు నిత్యావసర సరుకులు, ద్వారకా తిరుమలకు భక్తుల సౌకర్యార్థం రెండు బ్యాటరీ వాహనాలను అందచేశామన్నారు. సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వం పర్మినెంట్ చేసిందని వారిని సాలరీ ప్యాకేజి క్రింద తీసుకొని బ్యాంకు రూ.40 లక్షలు ప్రమాద భీమా చేయడం జరిగిందని పేర్కొన్నారు.అంబులెన్స్‌ను అందచేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు, ఆయుష్ ఆస్పత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నగరంలో ప్రశాంతంగా నిమజ్జనాలు

### అత్యంత భద్రత నడుమ ట్రాఫిక్ నియంత్రణ



**తిరుపతి,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం స్మార్ట్‌సిటీ తిరుపతిలో పలుప్రాంతాల్లో కూడళ్లలో ఐదురోజుల క్రిందట ఏర్పాటుచేసి, ఘనంగా పూజలుజరిపించిన వినాయక విగ్రహాలను ఆదివారం ఉదయం నుంచి నిమజ్జనానికి తరలించారు. వినాయకవిగ్రహాలు ఏర్పాటు, ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తితో ప్రజలు పూజలు చేసుకునేలా తొలినుంచి వినాయక నిమజ్జన కమిటీ ప్రతినిధులు సామంచిశ్రీనివాస్, ఆర్‌సిమునికృష్ణ, నవీన్ కుమార్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, చిన్నబాబు తదితరులు, తిరుపతిఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, నగర పాలక మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి సహకారంతో తిరుపతి మంగళం మార్గంలోని వినాయకసాగర్‌వద్ద పటిష్ట ఏర్పాట్లుచేశారు. ఈ ఏర్పాట్లతో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలోని పలు కూడళ్లలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహాలను వరుసక్రమంలో తరలించారు. అత్యంత కోలాహలంగా సాగింది. సాగర్ వద్ద మూడు భారీక్రేన్లను ఏర్పాటుచేసి విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశాంతంగా ఈ కార్యక్రమం పోలీసు భద్రత నడుమసాగింది. రెస్క్యూటీమ్, గజ ఈతగాళ్లు సిద్ధంచేశారు. సాయంత్రం 6గంటల తరువాత నిమజ్జనాలు జరిగేలా విద్యుత్‌ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయడంతో అంతా ప్రశాంతంగా జరిగింది.

వార్త

కొంతమంది గొప్పవారుగా పుడతారు,
కొంత మంది గొప్పతనాన్ని సాధిస్తారు.

-షేక్ స్పియర్

# ప్రవాసజీవితంతో విసిగిపోయిన రాజపక్స!


పాలనలో లోపాలు, తప్పులు దొర్లితే ఎంతటి నాయకుడికైనా తిప్పలు తప్పవనడానికి శ్రీలంక మాజీ అధ్యక్షుడు గోటబయ రాజపక్షను ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుదీర్ఘకాలం పాటు కొనసాగిన నిరసనలు, నిరవధిక ఆందోళనలతో ప్రభుత్వం పతనం కావడం, తాత్కాలిక అధ్యక్షుడు పగ్గాలు చేపట్టి ప్రభుత్వాన్ని గాడిన పెట్టేందుకు చేపట్టిన చర్యలు ఇప్పటికీ ఎంతమాత్రం కొలిక్కిరాలేదు. సుమారు రెండునెలలపాటు ప్రవాసంలో గడిపిన శ్రీలంక మాజీ అధ్యక్షుడు తన ప్రవాసజీవితం అనుభవాలతో విసిగిపోయారో ఏమో కానీ స్వదేశానికి వచ్చేందుకు చేసిన అభ్యర్థనలు ఆచరణలోకి వచ్చాయి. అధ్యక్షభవనంలోకిసైతం చొచ్చుకువచ్చి ఒకవిధంగా తిరుగుబాటు ఉద్యమం నడిపిన శ్రీలంక పౌరుల ఆగ్రహావేశాలకు ప్రాణహాని భయంతోనే మిలిటరీ అధికారికూడా అయిన రాజపక్ష దేశం నుంచి పరారీ కావాల్సి వచ్చింది. ముందుగా మాల్దీవులకు వెళ్లినా అక్కడినుంచి మళ్లీ సింగపూర్‌కు బయలుదేరి రెండువారాలుమాత్రమే కొనసాగిన రాజపక్ష తన వీసా పరిమితులు పొడిగించుకోవడం కోసం దౌత్యపరమైన వీసా అనుమతులకోసం థాయిలాండ్‌లో తలదాచుకోవాల్సి వచ్చింది. థాయిలాండ్ ప్రభుత్వం కూడా తాత్కాలిక వీసా అంటే రెండువారాలు మాత్రమే అనుమతించింది. ఎలాంటి రాజకీయ సమావేశాలు నిర్వహించకూడదని ఆంక్షలు పెట్టింది. ఆయన భద్రత రీత్యా బసచేసిన హోటల్ గదినుంచి వెలుపలికి రాకుండా షరతులు విధించింది. నిత్యం పాలనతో అత్యంత బిజీగాగడిపిన ఒక దేశాధ్యక్షుడు ఈ ఆంక్షలకు విసిగిపోయారనే అనుకోవాలి. తన భార్యతోకలిసి విదేశాలకు తరలిపోయిన రాజపక్ష ఎట్టకేలకు ఇపుడు ప్రభుత్వ అనుమతితోనే శ్రీలంకలో అడుగుపెట్టారు. స్వదేశంలో ఉన్న శాంతియుత జీవనం ఇతర దేశాల్లో కనిపించదన్న నగ్నసత్యాన్ని రాజపక్ష తెలుసుకున్నట్లున్నారు. అందుకే ఆయన ఎక్కడ ఉన్నా స్వదేశానికి తిరిగి వచ్చేందుకు తన రాజకీయ పార్టీ సారథ్యంలో ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేతో నిరంతర సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. అయితే తొలినాళ్లలో భద్రతరీత్యా అంగీకరించని తాత్కాలికప్రభుత్వం చివరకు అతిపెద్ద పార్టీగా ఉన్న ఎస్‌ఎల్‌పిపి ఒకవిధంగా ఒత్తిడి పెంచడంతోనే ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ ఆయనకు భద్రతతోకూడిన ఆవాసాన్ని అంగీకరించినట్లు తెలుస్తోంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ ప్రత్యేక విమానంలో రాజపక్ష మాతృభూమిపై అడుగు పెట్టగలిగారు. అత్యంత భద్రతా వలయం మధ్య ఆయనకు కేటాయించిననివాసానికి తరలివెళ్లాల్సి వచ్చింది. మాజీ అధ్యక్షుడిగా ఆయనకు ప్రభుత్వపరంగా లభించే అన్ని వసతులను కల్పించేందుకు ప్రస్తుత ప్రభుత్వం అంగీకరించినా ప్రజల్లో మాత్రం ఆయనపట్ల ఆగ్రహావేశాలు చల్లారలేదు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఎన్నడూలేనంత ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న శ్రీలంకలో ప్రజలు నిత్యావసరాలకోసం సైతం బారులు తీరిన రోజులు ఎన్నోఉన్నాయి. పెట్రోలు డీజిల్, చివరకు ప్రాణాధార మందులు కూడా కరువైపోయిన పరిస్థితులు. మరోపక్క కరోనామహమ్మారి విజృంభణ. ఈ సమస్యలన్నింటితోను శ్రీలంక ప్రజలు అత్యంత దారుణమైన పరిస్థితులు ఎదుర్కొన్నారు. మరోవైపు ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ ఆర్థికసంస్థలనుంచి అందేసాయంపై స్పష్టత లేకపోవడంతో ఈ పరిస్థితులన్నింటికీ పదవీ కాంక్షతో రగిలిపోయిన రాజపక్ష కుటుంబీకులే కారణమని ప్రజలు ఆగ్రహోదగ్రులయిపోయారు. అందువల్లనే రాజపక్ష దేశం వీడి పరారుకావాల్సి వచ్చింది. మొత్తం మూడుదేశాల్లో తలదాచుకున్న గోటబయ చివరకు స్వదేశంలోనే స్థిరనివాసానికి శతవిధాలా ప్రయత్నించి పార్టీపరమైన సంప్రదింపులతో సఫలీకృతులయ్యారు. అయితే దేశ ప్రజలుమాత్రం ఆయన్ను ఇప్పటికీ అంగీ కరించేపరిస్థితులు లేవు. ఇప్పటికీ అంతర్జాతీయ రుణాల కింద సుమారు 25 బిలియన్ డాలర్లవరకూ చెల్లించాల్సి న అవసరం ఉంది. శ్రీలంక దేశ పౌరులు సాధారణ జనజీవనస్రవంతిలోకి వచ్చేందుకు ప్రస్తుత పాలక ప్రభుత్వం ఏస్థాయిలో కృషిచేసినా కనీసం మరో ఐదేళ్లుపడుతుంది. అదికూడా పూర్తిస్థాయిలో ఆర్థిక వ్యవస్థ స్థిరపడే అవకాశం లేదు. గతప్రభుత్వం అనుసరించిన అవినీతి, అవకతవకలు, లోపభూయిష్ట నిర్ణయాల కారణంగానే శ్రీలంకలో దారుణపరిస్థితులు నెలకొన్నాయని, దీనికితోడు బంధుప్రీతి పెచ్చరిల్లిందన్నది ఇప్పటికీ శ్రీలంక ప్రజల్లో బలంగా నాటుకునిపోయింది. అందుకు తగ్గట్లే శ్రీలంక ప్రభుత్వంలో రాజపక్ష కుటుంబీకులే అత్యధిక శాతం పదవులు అనుభవించిన ఆనవాళ్లున్నాయి. ప్రధాన పార్టీగాఉన్న శ్రీలంక పోడుజనపెరుమన(ఎస్‌ఎల్‌పిపి)కి ఇప్పటికీ మంచిపట్టు ఉంది. అత్యధిక స్థానాలు గెలుచుకున్న పార్టీగాఅవతరించింది. అందువల్లనే ఇపుడు రణిల్ విక్రమ్‌సింఘే ప్రభుత్వం ఆచితూచి అడుగులువేస్తూ ఆర్థికవ్యవస్థను గాడినపెట్టేందుకు కృషిచేస్తోంది. అందులో భాగమే దేశానికి సాయం అందించేందుకు ఐఎంఎఫ్ అంగీకారం. ఈనేపథ్యంలో దేశానికి తిరిగి వచ్చిన గోట బయ రాజపక్ష ప్రస్తుత ప్రభుత్వానికి విధిగా సహకరిస్తే కొంతమేర గాడినపడుతుంది. లేనిపక్షంలో యధావిధిగా రాజకీయాలు తలెత్తితేమళ్లీ ఉద్రిక్తతలు, హింస ప్రజ్వరిల్లే ప్రమాదం లేకపోలేదు. మాజీ అధ్యక్షుడిగా ఆయనకు లభించే అన్నిహక్కులను పొందగలిగే రాజపక్ష ఇప్పటిక యినా తన ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలు, అవకతవకలను సరిచేసి గాడినపెట్టేందుకు ప్రయత్నించే ప్రస్తుత ప్రభుత్వానికి సహకరించకపోతే మున్ముందు శ్రీలంక పరిస్థితులు మరింత అధ్వానంగా మారతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

అగ్ని పరీక్షకు ఆగేదే బంగారం,
గడ్డుకాలంలో అండగా ఉన్నవారే
మిత్రులు.



రామకృష్ణ పరమహంస

ఒక సమాజం దాని నైతిక
విలువలను కోల్పోతే అది సర్వస్వం
కోల్పోయినట్లే.



అబ్రహాంలింకన్

# దేశానికి దిగ్దర్శనం చేసేది గురువులే

**ఉపాధ్యాయుడు అనే పదానికి ఆంగ్లంలో టీచర్ అనే పదం ఉంది. అధ్యాపకుడికి లెక్చరర్ అనే పదం, ఆచార్యుడికి ప్రొఫెసర్ అనే పదం ఉన్నాయి. మరి గురువుకి? గురువు అనే పదానికి సరిపోయే ఖచ్చితమైన సరైనపదం, ఎంత చూచినా ఆంగ్లంలో మనకు కనపడదు. ఎంత వెతికినా దొరకదు. అంటే సనాతన ధర్మానికి, ఆర్షసంస్కృతికి, సంప్రదాయానికి మాత్రమే గురువు అందుతాడు. చిక్కుతాడు. దొరుకుతాడు అని చెప్పొచ్చు. అలాగే పాశ్చాత్య భాషకు, పాశ్చాత్య పద్ధతులకు పాశ్చాత్య సంస్కృతికి, గురువు అందడు, దొరకడు. గురుతత్వం చిక్కదు, దొరకదు అని అన్వయించవచ్చు. ఇది చమక్కు చమత్కారాలతో కూడుకున్నదే అయినా గురువుకి ఉన్న ప్రత్యేకతను ప్రాముఖ్యతను తెలియచేస్తుంది.**



రమాప్రసాద్ ఆదిభట్ల

ఆర్షసంస్కృతి, సనాతన ధర్మం, భారతీయత గురువుకు విశిష్టస్థానం ఇచ్చేయి. అవతార పురుషులు కూడా గురువుల వద్ద జీవిత పాఠాలు, అస్త్రశస్త్ర కౌశల నైపుణ్యాలతోపాటు, అవసరమైన అన్ని విద్యలను నేర్చుకున్న వారే. తమ గురువులకు శుశ్రూష చేసిన వారే. గోవిందుడూ గురువూ యిద్దరూ నీ ముందుకు వస్తే, ముందుగా ఎవరికి నువ్వు నమస్కరిస్తావు? అని అడిగిన ప్రశ్నకు, గురువుకే ముందుగా నేను నమస్కరిస్తాను. ఎందుకంటే ఆ గోవిందుడు గురించి చెప్పినది గురువే కాబట్టి అనంటారు భక్త కబీర్ దాస్. జ్ఞానాన్ని అందించే వాడు గురువు. ఏ ప్రత్యేక గుణమూ లేనట్టివాడు, అన్ని గుణాలూ తానైన వాడు గురువు. ఏ రూపమూ లేనివాడు, అన్ని రూపాలూ తానైన వాడు గురువు. తల్లితండ్రిని చూపెడితే, వేలు పట్టుకుని గురువు దగ్గరకు తీసుకువెళ్తాడు తండ్రి. జ్ఞానాన్ని నేర్పి, జీవిత సత్యాన్ని ఎరుకపరుస్తాడు గురువు. భగవంతుని ఆగ్రహం వలన వచ్చే అనర్థాన్ని, గురువు అనుగ్రహంతో తప్పించుకోవచ్చు. కానీ గురువు ఆగ్రహం తెచ్చిన అనర్థాన్ని ఆ భగవంతుడు కూడా తప్పించడు. అంతటి మహోన్నతుడు, మహితాత్ముడు గురువు. బ్రహ్మవిష్ణు మహేశ్వరులకు మూలమైన పరబ్రహ్మ రూప స్వరూపం గురువు. భగవంతుడికి భక్తుడికీ అనుసంధాన కర్త గురువు. జీవ తత్వాన్ని జీవన తత్వాన్ని జీవిత తత్వాన్ని నేర్పుతాడు గురువు. జీవిత అర్థాన్ని పరమార్థాన్ని నేర్పిస్తాడు గురువు. పూర్వం కౌత్సుడు అనే శిష్యుడు ఉండేవాడు. కౌత్సుడి గురుభక్తిని త్రిమూర్తులు వేర్వేరుగా పరీక్షలు పెట్టి పరీక్షిస్తారు. చివరకు ముగ్గురూ కలిసి ప్రత్యక్షమవుతారు. మేం పెట్టిన క్లిష్టమైన కష్టమైన పరీక్షలలో కౌత్సా! నువ్వు నెగ్గేవు. అనన్య సామాన్యమైన నీ గురుభక్తిని మేంమెచ్చేం. నీకు మోక్షాన్ని ప్రసాదిస్తాం అని అన్నారు త్రిమూర్తులు. దానికి ఆనందించిన కౌత్సుడు ఇలా అంటాడు. మీ దర్శన భాగ్యం కలగడం నిజంగా నా అదృష్టం. నిజానికి మీ ముగ్గురితత్వాల గురించి నాకు తెలియచేసి, మిమ్మల్ని ప్రసన్నం చేసుకునే జ్ఞానాన్ని నాకు అందించినది మా గురుదేవులు. గురువే బ్రహ్మ. గురువే విష్ణువు. గురువే మహేశ్వరుడు. మీ ముగ్గురి స్వరూపాలకు మూలమైన ఆ పరబ్రహ్మ స్వరూపమూ నా గురువే. నాకు మోక్షానికి అర్హత వచ్చిందంటే, కావలసినది అంతా నాకు నేర్పించి, ఇంత ఉన్నతంగా నన్ను తీర్చిదిద్దిన, మా గురుదేవులకు కూడా అర్హత ఉన్నట్టే కదా! కనుక నాతోపాటు మా గురుదేవులకు కూడా మోక్షాన్ని ప్రసాదించండి అని అడిగేడు కౌత్సుడు. త్రిమూర్తులు మహదానందభరితులు అయ్యేరు. గురువు శిష్యుడినీ ఇద్దరినీ మెచ్చుకున్నారు. అంతటి విశిష్టమైన ఉన్నతమైన గురుభక్తి ఉన్నందుకు శిష్యుణ్ణి, అటువంటి శిష్యుణ్ణి తీర్చిదిద్దిన స్థాయిగల గురువునీ మెచ్చుకుని, గురుశిష్యులు యిద్దరికీ మోక్షాన్ని ప్రసాదించేరు త్రిమూర్తులు. ఇదీ 'గురుఃబ్రహ్మ గురుఃవిష్ణు గురుదేవో మహేశ్వరః అనే శ్లోకం వెనుక ఉన్న ఆసక్తికరమైన కథ. ఇక భాషాపరంగా కూడా గురువు ప్రత్యేకతను విశిష్టతను, కొంచెం విభిన్న ధోరణిలో చూద్దాం. ఉపాధ్యాయుడు అనే పదానికి ఆంగ్లంలో టీచర్ అనే పదం ఉంది. అధ్యాపకుడికి లెక్చరర్ అనే పదం, ఆచార్యుడికి ప్రొఫెసర్ అనే పదం ఉన్నాయి. మరి గురువుకి? గురువు అనే పదానికి సరిపోయే ఖచ్చితమైన సరైనపదం, ఎంత చూచినా ఆంగ్లంలో మనకు కనపడదు. ఎంత వెతికినా దొరకదు. అంటే సనాతన ధర్మానికి, ఆర్ష సంస్కృతికి, సంప్రదాయానికిమాత్రమే గురువు అందుతాడు. చిక్కుతాడు. దొరుకుతాడు అని చెప్పొచ్చు. అలాగే పాశ్చాత్య భాషకు, పాశ్చాత్య పద్ధతులకు పాశ్చాత్య సంస్కృతికి, గురువు అందడు, దొరకడు. గురుతత్వం చిక్కదు, దొరకదు అని అన్వయించవచ్చు. ఇది చమక్కు చమత్కారాలతో కూడుకున్నదే అయినా గురువుకి ఉన్న ప్రత్యేకతను ప్రాముఖ్యతను తెలియచేస్తుంది. వ్యవహారికంలో లోకగురువులు, శోకగురువులు, బోధగురువులు, బాధ గురువులు, డబ్బు గురువులు, జబ్బుగురువులు ఇలా ఎన్నో రకాలైన గురువులు, ఎందరో మనకి తారసపడుతుంటారు. వీరు గురువులు కాదు. బరువులు. ఇలాంటి గురువులు కాదు మనక్కావలసినది. ఇలాంటి గురువుల గురించి కాదు మనం మాట్లాడుకుంటున్నది. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి మనల్ని తీసుకుపోయే గురువే ఉత్తమ గురువు. ఉత్తమోత్తమ గురువు. అలాంటి గురువు దొరకడం భాగ్యం. మహద్భాగ్యం. పూర్వజన్మల పుణ్యఫలం. ఇక భౌతికపరంగా ఆలోచిస్తే ఇప్పటి రోజులకు అనుగుణంగా అవలోకనం చేస్తే, ప్రస్తుత కాలమాన విషయాలను పరిశీలిస్తే, పరిస్థితులను పరిశీలన చేస్తే జాతి యావత్తు మీద చెరగని ముద్ర వేసిన, ఎందరెందరో మహనీయ గురువులు మనకెందరో ఈ నేలమీద కనిపిస్తారు. వారు వాళ్ల జీవించిన విధంలోను, వారందించిన పథంలోనూ, జాతిని తీర్చిదిద్దిన తీరులోనూ ఓ గొప్పసందేశం భావితరాలకు కనబడుతుంది. చెరిగిపోని కరిగిపోని ఓ పదిలమైన స్థానాన్ని సంపాదించుకుంటారు. కలకాలం ధృవతారలుగా చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి కోవకు చెందిన మహనీయుడు, మహానుభావుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా అత్యున్నత స్థానాలను అధిరోహించి, ఎనలేని సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మహాశయుడు. రాధాకృష్ణన్ మహాజ్ఞాని, తత్వవేత్త. భరతమాత గర్వించే ముద్దుబిడ్డ. తన వద్ద చదువుకున్న ఎందరెందరో విద్యార్థులను, తన మేధా సంపత్తితో, భరతజాతి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దిన ఆచార్యుడు డా. సర్వేపల్లి. ఓ సందర్భంలో రాధాకృష్ణన్ గారి శిష్యులు వచ్చి రాధాకృష్ణన్ మహాశయుని పుట్టిన రోజు జరుపుతామని అనుమతి కోరితే, తన పుట్టినరోజును తన జన్మదినంగా జరిపేకన్నా, ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే తానెక్కువ సంతోషపడతానని చెప్పేరు. ఇది ఉపాధ్యాయ వృత్తి మీద ఆయనకున్న మక్కువను, అభిమానాన్ని, గౌరవాన్ని తెలియచేస్తుంది. రాధాకృష్ణన్ మహాశయుని పుట్టిన రోజు సెప్టెంబర్ ఐదవ తేదీని మనం 'ఉపాధ్యాయ దినోత్సవం'గా 'గురు పూజోత్సవం'గా జరుపుకుంటున్నాం. అయితే ఏదో మొక్కుబడిగా, ఆనవాయితీగా గురువులకు పూజలు చేయడం, గురువులకు కానుకలు ఇచ్చి గురుపూజోత్సవాలు, విద్యార్థులు చేయడం కాదు ఇప్పుడు కావలసింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ మహాశయుడు అందించిన మార్గాన్ని స్ఫూర్తిగా ఉపాధ్యాయులంతా తీసుకోవాలి. విద్యార్థులలో జ్ఞానజ్యోతులను వెలిగించేందుకు కృషిచేయాలి. విద్యార్థిలోకమంతా భావి భారత కాంతిదీపాలుగా మారేందుకు గురువులందరూ పాటుపడాలి. అదేవిధంగా శిష్యులంతా అచంచలమైన గౌరవంతో, గురువులు చెప్పే విషయాలను క్షుణ్ణంగా అనుసరిస్తూ, ఆచరిస్తూ గురువు చెప్పే మార్గంలో నడవాలి. నడిచేందుకు అవసరమయ్యే ఓర్పును, నేర్పును, శక్తియుక్తులను సముపార్జించేందుకు శిష్యులు పాటుపడాలి. అప్పుడే 'గురుపూజోత్సవానికి' ఉపాధ్యాయ దినోత్సవానికి నిజమైన అర్థం, సార్థకత చేకూరుతుంది. తస్మై శ్రీ గురవే నమః! వెరసి గురువు శిష్యులను పూర్ణులుగా, పరిపూర్ణులుగా, మహోన్నతులుగా తీర్చిదిద్దుతాడు. ఫలితంగా శిష్యులకు ఇహాన్ని పరాన్ని ప్రసాదిస్తాడు. అటువంటి నవ్యమైన, భవ్యమైన, రమ్యమైన స్థితీ, పరిస్థితినీ తీసుకువచ్చే సందేశానికి గురుపూజోత్సవం ప్రేరకం కావాలి. ప్రతీక కావాలి. గురువును సేవిద్దాం. గురువును పూజిద్దాం. ఆ 'గురుత్వా'కర్షణ శక్తిలో మన జీవితాలను పండించుకుందాం. సంపన్నం చేసుకుందాం. సుసంపన్నం చేసుకుందాం. తస్మై శ్రీ గురవే నమః, గురు దేవోభవ! ఆచార్య దేవోభవ!! ●




సర్వేపల్లి రాధాకృష్ణన్

# భద్రతామండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఎప్పుడు?

ఐ.ప్రసాదరావు

గత దశాబ్దాలుగా మనదేశానికి భద్రతా సమితిలో (ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్) శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని కోరుతూ ఉన్నారు. ప్రపంచంలో జనాభాపరంగా రెండవస్థానంలో, సైనిక శక్తిలో నాల్గవస్థానంలో, దాదాపు 8.5 శాతం జిడిపివృద్ధితో సుమారు 3.17 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో 6వ ఆర్థికవ్యవస్థగా, అనేక అంతర్జాతీయ సంస్థలకు, సదస్సులకు, సమావేశాలకు అధ్యక్షతవహిస్తూ ప్రస్తుతం ముందుకు సాగుతోంది. అనేక దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉంది. కష్టకాలంలో అనేక దేశాలకు 'నేను ఉన్నాను'అంటూ ఆపన్న హస్తం అందిస్తూ ప్రయాణం చేస్తుంది. సుమారు ఏడు దశాబ్దాల క్రితం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలు అనేక రకాలసేవలు అందిస్తూ నేటికీ కొనసాగుతున్నాయి. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా వివిధ అంతర్జాతీయ సంస్థలు నిర్మాణం జరిగింది. అయితే నేడు అనేక మార్పులు చేర్పులువచ్చాయి. అయినప్పటికీ, ఈ అంతర్జాతీయ సంస్థలు అన్నియు పూర్వపు తీర్మానాలు అనుసరిస్తూ కొనసాగుతున్నాయి. వాస్తవం చెప్పాలంటే, భద్రతా సమితిలో శాశ్వత సభ్యత్వం కలిగిన అమెరికా, చైనా, రష్యా ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాల కనుసన్నల్లో పనిచేస్తున్నాయి అనేది జగమెరిగిన సత్యం. ఈ పంథా మార్చుకుని నూతన నిర్మాణాన్ని, నూతన విధివిధానాలు రూపొందించుకుని ముందుకు సాగటం ద్వారా ప్రపంచ దేశాలమధ్య ఆర్థిక ద్వైపాక్షిక సామాజిక, రాజకీయ అంశాల్లో సహకారం అందించుకోవడం ద్వారా ప్రపంచంలో మరింత శాంతి, సహకారం భద్రత సమకూర్చుకుంటూ ముందుకు సాగటానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా భద్రతా సమితిలో భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి వీటోఅధికారం కలిగిన ఐదు దేశాలతోపాటు ప్రపంచ దేశాలు బాసటగా నిలవాలి. అయితే భారతదేశానికి శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి ముఖ్యంగా భారత ఆర్థిక వ్యవస్థను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సమాచారం. భారతదేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగా చూడటం జరుగుతుంది. ఐక్యరాజ్యసమితికి మనదేశం కేవలం 23మిలియన్ల అమెరికన్ డాలర్లు సహాయం/నిధులు సమకూర్చుతుంది. ఇదిచాలా స్వల్పంగా ఉంటుంది అని అంచనా. మనదేశం కంటే ఐదు రెట్లు ఎక్కువగా బ్రిటన్, ఫ్రాన్స్, ఏడు రెట్లు ఎక్కువగా జర్మనీ, 10 రెట్లు ఎక్కువగా జపాన్, 15 రెట్లు ఎక్కువగా చైనానిధులు ఐక్యరాజ్యసమితికిఅందిస్తున్నాయి. ఇక 2018లో అయితే ఒక్క అమెరికా దేశమే10 బిలియన్ల అమెరికన్ డాలర్లు అనగా మనదేశం ఇచ్చిన నిధులకు సుమారు 400 రెట్లు నిధులు ఐక్యరాజ్యసమితికి ఇచ్చుట గమనార్హం. ఈ విధంగా అంతర్జాతీయ స్థాయిలో మన ఆర్థిక సహకారం తక్కువగా ఉండుట ఒక కారణంగా చూపెడుతూ, శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి వెనుకంజ వేస్తున్నారు. మనదేశంలో తలసరి ఆదాయం తక్కువగా ఉంటుంది. ఇక మరో కారణం. కాశ్మీర్ వ్యవహారం. తగినపద్ధతులు పబ్లిసైట్ ( ప్రజాభిప్రాయ సేకరణ) చేయకుండా కాశ్మీర్‌ను అంతర్భాగంగా చేర్చుకున్నారు అనే సాకుతో శాశ్వత సభ్యత్వం దూరం పెడుతున్నట్లు భోగట్టా. అందుచేతనే నేటికీ కాశ్మీర్ వ్యవహారాలపై ప్రత్యేకదృష్టి పెట్టడానికి యునైటెడ్ నేషన్స్ మిలటరీ అడ్వయిజరీ గ్రూప్ నేటికీ మనదేశ రాజధానిలో ఉండుట గమనార్హం. ఇక అనేకదేశాలు కూడా శాశ్వత సభ్యత్వం కోరుతున్నాయి. శాశ్వత సభ్యత్వం బ్రెజిల్ కోరుతుండగా అర్జెంటీనా అడ్డుతగలడం, జర్మనీకి శాశ్వత సభ్యత్వం ఇవ్వవద్దని ఇటలీ, స్పెయిన్, జపాన్‌కు ఇవ్వవద్దని ఆస్ట్రేలియా, మరీ ముఖ్యంగా చైనా, అమెరికా కూడా భారత్‌కు, జపాన్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి సముఖంగా లేవు. కొన్ని దేశాలు పైకి ఒకరమైన వైఖరి, అంతర్గతంగా వేరే వైఖరి ప్రదర్శిస్తూముఖ్యంగా భారతదేశానికి భద్రతాసమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడానికి సుముఖంగా లేవు. మరో కోణంలో పరిశీలన చేస్తే ఏదో ఒక రకమైన వివక్షతలు కొనసాగుతున్నాయి. తాజాగా బ్రిటన్ ప్రధాని ఎన్నికల సందర్భంగా జాతి వివక్షత కనపడింది అని కొందరు భావన. అదే సందర్భంలో మనదేశంలో కూడా మత విద్వేషాలు, రెచ్చగొట్టే చేష్టలు కూడా మనకు అంతర్జాతీయస్థాయిలో మచ్చలు తెచ్చిపెడుతున్నాయి. ఇకనైనా మనదేశంలో ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య భావనలతో రాజ్యాంగస్ఫూర్తితో పారదర్శకంగా పాలన అందించాలి. ప్రశ్నిస్తే రాజద్రోహం కేసులు కూడా ఒక ప్రమాద సూచికగా ఉంటున్నది. దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రూపాయి విలువ పతనం, బడుగు బలహీనవర్గాలపై, మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, మానవాభివృద్ధి సూచికల్లో వెనుకబడి ఉండుట, అనేక అంతర్జాతీయసూచికల్లో విద్య, వైద్యం, హేపినెస్, ఆకలి, పోషకాహారలోపం వంటి అంశాల్లో వెనుకబడి ఉండుట కూడా అంతర్జాతీయసంస్థల్లో కీలకపదవులు, బాధ్యతలు అందిపుచ్చుకోవడానికి అవకాశం రావడం లేదు అని గ్రహించాలి. ముందుగా మనదేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. దేశంలో అసమానతలు, అంతరాలను తగ్గించే విధంగా ప్రభుత్వాలు చూడాలి. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా ఉన్న భారతదేశానికి భద్రతా సమితిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వడం సమంజసమని తద్వారా ప్రపంచదేశాల మధ్యశాంతి, అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు మరింత సేవలు అందించుటకు వీలుకలుగుతుంది. ●

# ప్రజావాక్కు



### క్షీణిస్తున్న శాంతి భద్రతలు

రాష్ట్రంలో రోజురోజుకు శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. నెల్లూరులో దంపతుల హత్యవార్త ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నది. హత్యలుచేసి శవాలను డోర్ డెలివరీ చేస్తున్నారంటే నిందితులకు చట్టాలన్నా, పోలీసులంటే భయం లేకుండాపోయింది. నిందితులకు జైళ్లలోనే రాచమర్యాదలు చేస్తున్నారంటే వ్యవస్థలు పూర్తిగా భ్రష్టు పట్టిపోయాయని చెప్పాలి. మరోవైపు సీసీ కెమెరాలు పనిచేయవు. తగినంత మంది పోలీసు సిబ్బంది లేరు. మరి నేరాల కట్టడి, నేరస్తులను పట్టుకోవడం ఎలా సాధ్యం? ఇంకా నిశితంగా పరిశీలిస్తే నేరగాళ్లే రాజకీయ నాయకుల అవతారం ఎత్తినట్లు అనుమానించాల్సి వస్తుంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పౌరుల విజయమిది

నోయిడా జంట సౌధాల కూల్చివేత అక్రమ నిర్మాణదారులకు గుణపాఠం కావాలి. స్థానిక పౌరులు పట్టు వదలని న్యాయ పోరాటం ఫలితంగా సర్వోన్నతన్యాయస్థానం ఆదేశాల మేరకు ఈ బహుళఅంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. గ్రామాల నుంచి నగరాల వరకు అక్రమార్కులు చెరువులను, పంట కాలువలను, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నావాటిపై కంటితుడుపు చర్యలు మాత్రమే తీసుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రాథమిక దశలోనే కట్టడి చేయాలి. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను నేరంగా పరిగణించాలి. నోయిడా స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే జనావళికి మేలు జరుగుతుంది. మరోసారి ఇలాంటి అక్రమకట్టడాల నిర్మాణం జరగదు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పిడుగుపాట్లకు ముందస్తు హెచ్చరికలేవి?

శాస్త్ర సాంకేతికపరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో రాష్ట్రంలో గతంలో పిడుగుపాట్లకు సంబంధించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ప్రసార మాధ్యమాల ద్వారా ప్రభుత్వం తెలియపరచడం, తద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడటం జరిగింది. ప్రస్తుతం అలాంటి హెచ్చరికలు జారీ చేయకపోవడంతో ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రభుత్వం అలా మరణించిన వారి కుటుంబాలకుఎటువంటి సహాయం అందించడం లేదు. పాలకులు ఈ విషయంలో తగు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలి. ఇప్పటికే మరణించిన వారి కుటుంబాలకు కనీసం రూ.10 లక్షల సాయం అందించాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### సమన్యాయం పాటించాలి

అనంతపురం జిల్లాలో తమకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని రోడ్డెక్కిన పోలీసు కానిస్టేబుల్‌ను ఆరు క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయన్న సాకుతో ఉద్యోగం నుంచి తొలగించారు. ఇప్పుడా కానిస్టేబుల్ క్రిమినల్ కేసులు నమోదు అయిన పోలీసు అధికారుల చిట్టా విప్పి వారి మీద చర్య తీసుకోకుండా దళితుడైన తనమీద తీసుకోవడాన్ని ప్రశ్నిస్తున్నాడు. నిజానికి క్రిమినల్ కేసులు నమోదు అయిన తర్వాత ఏ పోలీసు ఉద్యోగి అయినా విధి నిర్వహణకు అనర్హుడే! రాష్ట్రహోంమంత్రి అలా క్రిమినల్ కేసులు నమోదు అయిన అధికారులందరినీ వెంటనే విధుల నుంచి తొలగించి వారిపై విచారణ ప్రక్రియను వేగవంతం చేసి కేసుల నిగ్గు తేల్చాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పది, ఇరవై నాణేలు ముద్రించండి!

ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం మూలాన మార్కెట్‌లో ఒకటి, రెండు, ఐదు రూపాయల కరెన్సీ నాణేల చెలామణి తగ్గిపోయింది. దానిస్థానంలో ప్రస్తుత ధరలకనుగుణంగా పది, ఇరవై కరెన్సీ నోట్లు చెలామణి విరివిగా ఉంది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులచే కూరగాయల మార్కెట్‌లో, చిన్న చిన్న దుకాణాలలో పది, ఇరవై రూపాయల లావాదేవీలు బాగా జరుగుతున్నాయి. దీంతో ముఖ్యంగా వర్షాకాలంలో పది, ఇరవై రూపాయలనోట్లు తొందరగా పాడైపోతున్నాయి. అందువలన రిజర్వుబ్యాంకు అధికారులు కరెన్సీ నోట్ల స్థానంలో పది, ఇరవై, పాతిక రూపాయల కరెన్సీ నాణేలు కొత్తగా ముద్రించి చెలామణిలోకి తీసుకురావాలి. దాంతో చిన్న చిన్న లావాదేవీలు జరిపే పిల్లల ఇబ్బందులు తొలుగుతాయి. కాగితపు నోట్లు తొందరగా మురికిగా మారి చినిగిపోతాయి. లోహపు నాణేలు ఎక్కువ కాలం మనుగడ సాగిస్తాయి. కనుక రిజర్వుబ్యాంకు అధికారులు నాణేలుముద్రించి చెలామణిలోకి తీసుకురావాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### అవగాహన అవసరం

సమాజం శరవేగంగా మారుతోంది. లైంగిక విషయానికి వస్తే అక్రమ సంబంధాలు, వాటిని అనుసరించి హత్యలు, కూడా పెరిగిపోతున్నాయి. కొత్త కొత్తఎత్తులు, పైఎత్తులు వేసి ప్రేమికులు, భార్య, భర్తలు ఒకరికొకరు తెలియకుండా హత్యలు చేస్తున్నారు. చట్టంవారిని సరిగ్గా శిక్షించకపోవడం, సరైన సాక్ష్యాధారాలు లేకపోవడం వల్ల ఇవి సాధారణమైనాయి. వివాహాలు తూతూ మంత్రంగా వివాహాలు చేసి స్త్రీలుకానీ, పురుషులు గాని ఒకరి జీవితాలతో మరొకరు ఆడుకోకూడదు.

-వి.శశిధర్, దొండపర్తి, విశాఖజిల్లా

# యువతకు ఉపాధి అవకాశాలు పెంచాలి

అల్లురాజు

డెబ్భైఐదేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకున్న వేళ వెలుగునీడలు సినిమాలో స్వాతంత్ర్యం వచ్చినని సభలే చేసి, సంబరపడగానే సరిపోదోయ్ అని శ్రీశ్రీ గేయం గుర్తుకొచ్చింది. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన వేడుకలు నిరుద్యోగ యువతను అపహాస్యం చేసినట్లయింది. అవమానపర్చినట్లయింది. మనసు గాయపర్చినట్లు చేసింది. ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న యువత ఉపాధి కోసం వెతుకులాడుకోవాల్సి న దుస్థితి రావడం సిగ్గుచేటు. నిరుద్యోగం ప్రబలడానికి కారణమైన పాలకులు మాట్లాడడం మరింత బాధాకరం. నిరుద్యోగం పెరిగి, పెరిగి మోడీ ప్రభుత్వ పాలనలో ఇది మరింత తారాస్థాయికి చేరుకుంది. సెంటర్ ఫర్ మోనిటరింగ్ ఇండియా ఎకానమి (సిఎంఐఈ) లెక్కల ప్రకారం దేశంలో 2022 జులై 25 నాటికి 6.56శాతం ఉన్న నిరుద్యోగ రేటు ఆగస్టు 10 నాటికి 7.7 శాతానికి పెరిగింది. కేంద్ర సర్కారు కార్పొరేట్ అనుకూల విధానాలు దేశంలోని చిన్న పరిశ్రమలు మూతకుదారి తీశాయి. ఇందులో పనిచేసిన కార్మికులు ఉపాధి కోల్పోయారు. దేశంలోని ఉద్యోగ, ఉపాధి, కార్మికులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను జాతీయ అంతర్జాతీయ నివేదికలు ఇప్పటికే హెచ్చరించాయి. నిరుద్యోగం, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో మోడీ సర్కారు తగిన శ్రద్ధచూపడం లేదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తీరుతో దేశంలో లక్షలాదిమంది కార్మికుల పరిస్థితులు అగమ్యగోచరంగా మారాయి. ధనిక, పేదల మధ్య అసమానతలు పెరిగాయి. రోజువారి కూలిపై ఆధారపడి జీవించే కార్మిక కుటుంబాలు దేశంలో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇది ఇండియన్ ఎకానమి నివేదిక ప్రకారం ఇటీవల నెలల్లో నిరుద్యోగ రేటు ఏడు నుండి ఎనిమిది శాతానికి చేరింది. భారతదేశంలో 20 శాతం మాత్రమే సాధారణ వేతనాలతో కూడిన ఉద్యోగాలున్నాయి. దాదాపు 40 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలో నిరుద్యోగరేటు పెరిగిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియా ఎకానమి తెలిపింది. దేశంలో 2022 జులై 25 నాటికి 6.56 శాతమున్న నిరుద్యోగ రేటు ఆగస్టు 10 నాటికి 7.7 శాతానికి పెరిగింది. ఇది పట్టణాల్లో జులైనాటికి 8.03 నుంచి ఆగస్టునాటికి 9.4 శాతానికి, గ్రామీణ ప్రాంతంలో 5.9నుండి ఏడు శాతానికి పెరిగింది. హర్యానాలో అత్యధికంగా నిరుద్యోగ రేటు 26.9 శాతం నమోదైంది. 2016 నుండి నేటివరకు వివిధ రాష్ట్రాల్లోని సిఎంఐఈ లెక్కలను పరిశీలిస్తే హర్యానాలో నిరుద్యోగ రేటు 2016 జనవరిలో 14.8



శాతం వుంటే 2022 జులై నాటికి 26.9 శాతానికి పెరిగింది. బీహార్‌లో 4.4 శాతం నుండి 18.8 శాతానికి, జమ్ముకాశ్మీర్‌లో 12.3శాతం నుండి 20.2 శాతానికి, త్రిపురలో 8.5శాతం నుండి 13 శాతానికి పెరిగింది. ఈ నిరుద్యోగం బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే అత్యధికం ఉంది. ఈ ఏడాది జులై, ఆగస్టు మధ్య నిరుద్యోగ శాతం ఆందోళనకరంగా పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. పట్టణాలు, నగరాల్లో నిరుద్యోగ శాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు తెలియచేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ శాతాన్నితగ్గించే ప్రయత్నం చేయడం లేదు. ధరల పెరుగుదల కూడా నిరుద్యోగం పెరగడానికి కారణమని నివేదికల్లో హెచ్చరిస్తున్నారు. ధరల పెరుగుదల నేపథ్యంలో మార్కెట్‌లో రొటేషన్‌పద్ధతి, కొనుగోళ్లు భారీగా తగ్గుతున్నాయి. నిరుద్యోగులకు కొత్తగా ఉద్యోగాలను సృష్టించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఉపాధి అవకాశాలు దిగజారడానికి కేంద్రం అనుసరిస్తున్న ఉపాధిరహిత అభివృద్ధి. రాష్ట్రంలో నిరుద్యోగ తీవ్ర తక్కువేమీ లేదు. ప్రతియేటా మొదటినెల జనవరిలో ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్ విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన మాట నిలబెట్టుకోలేదు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వశాఖల్లోని దాదాపు 2.34 లక్షల ఖాళీలు భర్తీ చేయడం లేదు. నిరుద్యోగుల ఆందోళనతో లక్ష80వేల పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేస్తామన్నారు. కొద్ది రోజులకు 65వేల పోస్టులు మాత్రమే భర్తీ చేయగలమన్నారు. వాటి భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయకుండా యువతను మోసగిస్తున్నారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని జిఒ విడుదల చేసింది. ఈజిఒ ఏ పరిశ్రమలో అమలు కావడం లేదు. స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడంలేదు. యేటా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, నూతన విద్యావిధానం అమలు చేసి క్లాసుల విలీనంతో మిగులు ఉపాధ్యాయులను తేల్చుతుంది. భవిష్యత్‌లో ఉపాధ్యాయ నియామకాలుండవని ప్రభుత్వ చర్యలు కనబడుతున్నాయి. మెగా డిఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఊరిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొదటి సంవత్సరం 'పండగకి కొత్త అల్లుడు' అన్న చందంగా సచివాలయాల ఉద్యోగాలు తీసి మిగిలిన ప్రభుత్వ శాఖలు, ఉపాధ్యాయ, అధ్యాపక ఖాళీల భర్తీపై మౌనందాల్చుతున్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ మాట్లాడడం లేదు. యువత అసంతృప్తులను అర్థం చేసుకొని ప్రభుత్వశాఖల్లోని ఖాళీ లను భర్తీ చేయాలి. యువత అసంతృప్తి రాజకీయ పీఠాలు కూల్చేస్థాయికి చేరకముందే మేలుకొని ఖాళీ పోస్టుల భర్తీపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. లేదంటే నిరుద్యోగ ఉసురు తగిలి రాజకీయాధికారం కోల్పోయి ఉసూరుమనే రోజులు రాకమానవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉపాధి కల్పించి వారి ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా అడుగులు వేయాలి. ●

# వికశిత పీఠాధిపతి స్టీవెన్ కన్నుమూత



పెనమలూరు, సెప్టెంబరు4, ప్రభాతవార్త : కానూరులోని ప్రముఖ వికశిత వేదపాఠశాల పీఠాధిపతి వీరపనేనిస్టీవెన్(66) మృతి చెందారు.గత 35సంవత్సరాలుగా కానూరులోని వికశిత సంస్థలను నిర్వహిస్తుండగా ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం వెలగలేరు నుండి కానూరుకు ద్విచక్రవాహనంపై వస్తుండగా వెలగలేరు గ్రామం దాటగానే ఎదురుగా వస్తున్న బైక్ స్టీవెన్ యాక్టివాను ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమై ఘటనాస్థలిలోనే మరణించారు.వార్త వినగానే సంస్థ నిర్వాహకులు గ్రామం శోకసంద్రంలో మునిగి పోయింది. పోస్టుమార్టం అనంతరం ప్రజల సందర్శనార్థం భౌతికకాయాన్ని కానూరు నివాసంలో ఉంచగా సోమవారం ఎదయం 10గంటలకు యాత్ర ప్రారంభమని తెలియజేసారు.

# విజయవాడ వార్త



# ఆయుష్ ఆస్పత్రికి ఎస్‌బిఐ అంబులెన్స్‌ను బహూకరణ

విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త: ఆయుష్ ఆస్పత్రికి అంబులెన్స్‌ను ఆదివారం ఎస్‌బిఐ అధికారులు బహూకరించారు. ఈ సందర్భంగా పుష్ప హోటల్ సమీపం లోని బ్యాంక్ జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌బిఐ అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్ చంద్రజా,డిజిఎం రంగరాజన్‌లు తమ చేతుల మీదుగా ఆస్పత్రి ప్రతినిధులకు అంబులెన్స్ తాళాలను బహూకరించారు. ఈ సందర్భంగా అమరావతి సర్కిల్ సిజిఎం నవీన్ చంద్రజా మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా బ్యాంక్ తన లాభాల్లో అనేక సేవా కార్య క్రమాలను నిర్వహిస్తాం దన్నారు.

జిల్లా ఇ-పేపర్ కోసం

# రాష్ట్ర వ్యాప్తంగా 10,032 వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్స్



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త : ప్రజల సంక్షేమం, ఆరోగ్యం కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 10,032 వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్స్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయ భాను అన్నారు. వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న బూదవాడ, పెనుగంచి ప్రోలు, వత్సవాయి గ్రామాల్లోని 40 మంది మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్ హెచ్‌పి)లను కమ్యూనిటీ హెల్త్ అధికారులుగా (సిహెచ్‌ఓ) సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నియమించిన సందర్భంగా ఆదివారం వారు ఉదయభానును ఆయన నివాసంలో కలుసుకుని సత్కరిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు వైద్యం పొందేందుకు కిలోమీటర్ల దూరం ప్రయాణించి పిహెచ్‌సి, సిహెచ్‌సిలకు వెళ్ళే పనిలేకుండా రాష్ట్ర వ్యాప్తంగా విలేజ్‌క్లీనిక్స్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేయటం శుభపరిణామన్నారు. కమ్యూనిటీ హెల్త్ అధికారులు మధులత, పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ బిఎస్‌సినర్సింగ్ చదివిన తమను మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ నుండి కమ్యూనిటీహెల్త్ అధికారులుగా నియమించటం తామందరికి ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చాట్రాయి,సెప్టెంబరు4,ప్రభాతవార్త : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని అర్హత ఉండి కూడా పథకం అందక పోతే గ్రామ పంచాయితీ కార్యదర్శిలు, వాలీంటర్లుపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మురళీమోహన్ చెప్పారు. ఈమేరకు ఒక సర్కులర్ విడుదల చేస్తూ ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయాలలో వాలీంటర్లు పార్టీలకు అతీతంగా పనిచేసి పేరు తెచ్చుకోవాలని చెప్పారు. అర్హత ఉన్న వారి దరఖాస్తు తిరస్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిత్యం సచివాల సిబ్బంది పనితీరుపై పర్యవేక్షణ చేస్తున్నామని ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తప్పవని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహిస్తున్నందున అన్ని గ్రామాల వార్డు వాలీంటర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శిలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవం

జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానంవద్ద కృష్ణానదిలో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలు ఆదివారం భారీగా జరిగాయి. స్థానిక సిఐ పుల్లా చంద్రశేఖర్ ప్రత్యక్షంగా పాల్గొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిబ్బందిచేత విధులు నిర్వర్తింపజేశారు.



చిల్లకల్లు ఎస్ఐ సిహెచ్ చినబాబు, సర్కిల్ పోలీసు సిబ్బంది వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో, సురక్షిత ఏర్పాట్లమధ్య నిర్వహిస్తున్నారు.

# శ్రీనగర్ కాలనీలో గణనాథునికి పూజలు



విజయవాడ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: విజయవాడలోని శ్రీనగర్ కాలనీలోని గణేషునికి పూజా కార్యక్రమాలు జరిపారు.. కనిగిరి మాజీ ఎఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పూజలు చేశారు.. ఈసందర్భంగా గణేష్ నిమజ్జన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దారపనేని చంద్రశేఖర్‌ను విజయవాడ సింగు నగర్ తహశీల్దార్ దారపనేని చంద్రమౌళిని ఘనంగా సన్మానించారు.. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దేవరపు మాల్యాద్రి, కార్యదర్శి నూతాటి వెంకట నరసింహారావు, కోశాధికారి మేదసాని చంద్రశేఖర్, సభ్యులు దేవరపు మల్లికార్జునరావు, గోనేని సింగయ్య, గడ్డం శ్రీనివాసరావు, గుమ్మల్ల రామసుబ్బారావు , శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నూతాటి నారాయణరావు, జంపాల శ్రీనివాసరావు, మలినేని వెంకటేశ్వర్లు, మట్టుకుండు వెంకటేశ్వర్‌రెడ్డి, నూతాటి లక్ష్మీనారాయణ, పాపిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, రావెళ్ల శ్రీనివాసులు, కోట నారాయణ, సింగ్ వెంకటేశ్వరరావు, పాముబాటి నరేంద్ర, గోలి రాంబాబు, మలినేని రమణయ్య, కోట నారాయణ, వేమూరి వెంకట నారాయణ, దేవరపు నాగయ్య, గుర్రం రామసుబ్బారావు, లహరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం



జి.కొండూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త: జి.కొండూరు- వెల్లటూరు బైపాస్ రోడ్డులో మోటర్ బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన ఆదివారం ఉదయం జి.కొండూరులోని ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన సాని సాయికుమార్(19) అనే యువకుడు మైలవరంలోని ఒక ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకుంటున్నాడు. మైలవరంలోని తన స్నేహితుడు తమ్మిశెట్టి దేవారాజు వద్ద శనివారం రాత్రి ఉన్నాడు. ఆదివారం ఉదయం కొండపల్లిలోని తన ఇంటివద్దకు మోటార్ బైక్‌పై దింపమని సాయికుమార్ కోరాడు. దీంతో ఆదివారం ఉదయం సాయికుమార్, దేవరాజులు మోటార్ బైక్‌పై కొండపల్లికి వస్తుండగా గుర్తు తెలియని వాహనం మోటార్ బైక్‌ను ఆత్కూరు బైపాస్ రోడ్డు వద్ద బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో సాయికుమార్ తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో దేవరాజుకు తీవ్రగాయాలయ్యాయి. మృతుడు తండ్రి ఏసుబాబు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్నాడు. మృతుడు సాయికుమార్ ఒక్క కుమారుడే కావడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. తల్లి వెంకటేశ్వరమ్మను ఓదార్చటం కష్టతరంగా మారింది. జి.కొండూరు ఎస్ఐ ఆర్.ధర్మరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రంలో వైకాపా దుర్మార్గపు దాడులు



జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :ఆంధ్ర రాష్ట్రంలో వైసిపి దుర్మార్గపు దాడులు పెరిగిపోయాయని పోలీసులు వారికి కొమ్ముకాస్తూ ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ధ్వజమెత్తారు. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా శివరామకృష్ణ, పలువురు టిడిపి నాయకులు ధ్వజమెత్తారు. ఆదివారం శ్రీరాం రాజగోపాల్ తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో చెన్నుపాటి గాంధీపై జరిగిన దాడిని ఖండించారు. అదుపుతప్పుతున్న వైసిపి గూండాలు దాడులకు తెగబడుతునానరని, పోలీసులు సైతం తమ విధులను మర్చిపోయి, దుండగులకు సహాయపడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అన్నక్యాంటీన్లపై కూడా ఈర్షతో దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి తమ అరాచకాలను ప్రశ్నిస్తున్న ఉద్యోగులను కూడా వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రప్రజలు అన్నీ గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పితీరుతారని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు మైనేని రాధాకృష్ణ, కర్రి చిన్నా, గుత్తా సురేష్, ఇర్రి నరసింహారావు, సామినేని మనోహర్, గొట్టె నాగరాజు, షేక్ మదార్‌సాహెబ్, కె సైదులు, షేక్ అక్బర్, వేముల రామకృష్ణ, జి నాగేశ్వరరావు, డి హనుమంతరావు, చిలుకూరి కార్తీక్ పాల్గొన్నారు.

**పోలీసుల తీరు దారుణం : నెట్టెం**

విజయవాడలో జరిగిన దాడి, కుప్పం, తెనాలిలలో కూడా దారుణంగా దాడులు జరుగుతున్నాయని పోలీసులు చిన్నపాటి సంఘటనలుగా వ్యవహరించ బూనటం అన్యాయం, బరితెగింపు అనేది సుస్పష్టమవుతుందని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ అన్నారు. ఆదివారం మీడియాకు అయన సమాచారం అంద జేస్తూ ఇలాగే దాడులు, దారుణాలు కొనసాగితే రాష్ట్రంలో ప్రజాస్వామ్య ఉనికికి పెనుముప్పు సంభవిస్తుందన్నారు. ఇలాంటి అనైతిక దాడులను తెలుగుదేశం పార్టీ ఉపేక్షించదని, ప్రజల సహకారంతో వైసిపికి తగిన బుద్ధిచెప్పితీరుతామని అన్నారు విజయవాడలో చెన్నుపాటి గాంధీపై జరిగిన వైసిపి గూండాల దాడి అరాచకత్వానికి పరాకాష్టగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకున్నామా అని ప్రజలు ఆలోచిస్తున్నారని, దుర్మార్గ చర్యలను ప్రజలు వ్యతిరేకిస్తూ వైసిపికి తగిన రీతిలో తమ తీర్పు చెప్తారని పేర్కొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

సిద్ధార్థనగర్ బ్రాంచ్ (13365)
సిద్ధార్థనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2472670, 9440905156

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1) సి.హెచ్. నారాయణ, తండ్రి: సిహెచ్. బాలయ్య, డోర్ నెం. 41-26/1-34, గుంటూరువారి వీధి, కృష్ణలంక, విజయవాడ – 520013 (ఋణగ్రహీత).
(2) సి.హెచ్. రాజ్యలక్ష్మి, భర్త: సిహెచ్. నారాయణ, డోర్ నెం. 41-26/1-34, గుంటూరువారి వీధి, కృష్ణలంక, విజయవాడ – 520013 (ఋణగ్రహీత).
(3) సిహెచ్. అలేఖ్య, తండ్రి: సిహెచ్. నారాయణ, డోర్ నెం. 41-26/1-34, గుంటూరువారి వీధి, కృష్ణలంక, విజయవాడ – 520013 (హామీదారు).
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, సిద్ధార్థనగర్ బ్రాంచ్ నుండి చక్కా నారాయణ మరియు చక్కా రాజ్యలక్ష్మి పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ 30-07-2022 నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| మార్టుగేజ్ లోన్ 33657830000607 | రూ. 20,00,000/- తేది:05/01/2016 | రూ.12,52,592.53/- | 11.55% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 30.07.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.12,52,592.53/- (అక్షరాల పన్నెండు లక్షల యాభై రెండు వేల ఐదు వందల తొంభై రెండు రూపాయలు మరియు యాభై మూడు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్, కృష్ణలంక, గుంటూరువారి వీధి, వార్డు నెం. 10, ఎన్.టి.ఎస్. నెం.315, అసెస్‌మెంట్ నెం. 235187, బ్లాక్ నెం. 10, డోర్ నెం.: 41-20/1-35 గల శ్రీ సాయి అశోక్ టవర్స్. టైటిల్ హోల్డర్: చక్కా అలేఖ్య.
తేది: 30.07.2022, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

గణపేశ్వరం బ్రాంచ్ (13351)
డోర్ నెం. 1/100ఎ, నాగాయలంక,
గణపేశ్వరం,ఆంధ్రప్రదేశ్, ☎ 9440905114

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1). లోయ శ్రీనివాసరావు, తండ్రి: రాఘవరావు దిండి గణపేశ్వరం, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521120 (ఋణగ్రహీత).
(2). దాసి ప్రమీళ, భర్త: ప్రసాద్, బిజి నగర్, నాగాయలంక మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521120 (హామీదారు).
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, గణపేశ్వరం బ్రాంచ్ (13351) నుండి
శ్రీ లోయ శ్రీనివాసరావు గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| HL అకౌంట్ నెం. 33519740000030 | రూ. 10,00,000/- తేది: 14.02.2017 | రూ. 10,12,306.09/- | 9.25% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29.07.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.10,12,306.09/- (అక్షరాల పది లక్షల పన్నెండు వేల మూడు వందల ఆరు రూపాయలు మరియు తొమ్మిది పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

అవనిగడ్డ ఎస్ఆర్ఓ, నాగాయలంక మండలం, గణపేశ్వరం గ్రామం, గణపేశ్వరం గ్రామ పంచాయితీ పరిధి లోని ఇంటి స్థలం. గణపేశ్వరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 356/9, మొత్తం ఎ. 0.57 సెంట్లులో 484 చ॥గ॥ విస్తీర్ణంలో అన్ని ఆర్టికల్స్, మెటీరియల్స్ మరియు ఉపకరణాలుతో రెసిడెన్షియల్ బిల్డింగ్ అన్ని డోర్లు, ఫిక్చర్స్ మరియు అన్ని ఇతర సౌకర్యాలతో ప్రతిపాదించబడిన ఆర్.సి.సి. రూఫు గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: సూతూరి వెంకటేశ్వరమ్మ యొక్క స్థలం, దక్షిణం: బెల్లంకొండ వెంకటేశ్వరరావు యొక్క భూమి, పడమర: మోర్ల వెంకట స్వామి మొ॥ వారి స్థలం, ఉత్తరం: పంచాయితీ రోడ్డు. టైటిల్ హోల్డర్ పేరు: లోయ శ్రీనివాసరావు, తండ్రి: రాఘవరావు
తేది: 30.07.2022, ప్రదేశం: గణపేశ్వరం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

గుడివాడ బ్రాంచ్ (0895)
ఎన్‌టిఆర్ స్టేడియం కాంప్లెక్స్, గుడివాడ, కృష్ణా జిల్లా-521301. ఫోన్: 8331015683

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1) శ్రీ కొత్తపల్లి రత్నాకర్, తండ్రి: కొత్తపల్లి ఇశ్రాయేలు, ఫ్లాట్ నెం. బి2, అంజలి అపార్ట్‌మెంట్స్, 3వ లేన్, రాజేంద్రనగర్, గుడివాడ, కృష్ణాజిల్లా-521301.
డియర్ సర్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (0895) నుండి శ్రీ కొత్తపల్లి రత్నాకర్, తండ్రి: కొత్తపల్లి ఇశ్రాయేలు పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ 12.08.2022 నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 0895619006141 | రూ. 10,00,000/- తేది: 05/11/2012 | రూ. 5,90,079.94 | 9.50% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 02.03.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ)గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.5,90,079.94/- (అక్షరాల ఐదు లక్షల తొంభై వేల డబ్బై తొమ్మిది రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

ఐటమ్ నెం-1: కృష్ణాజిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, రాజేంద్రనగర్, 10వ వార్డు, ఆర్.ఎస్.నెం. 247, అసెస్‌మెంట్ నెం. 1068005562, డోర్ నెం. 10/283-బి2-2 (లే-అవుట్ అప్రూవల్ నెం. 27/93బి1, తేది. 9-3-1993), 999 చ॥గ॥ లేదా 35.26 చ॥మీ॥ విస్తీర్ణంగల స్థలం. హద్దులు: ఉత్తరం: సుద్రనేని బలరామ కృష్ణయ్య యొక్క ఫ్లాట్ నెం. ఎ15 - 125'.0", దక్షిణం: పొట్లూరి సీతారామయ్య యొక్క ఫ్లాట్ నెం. ఎ1 – 125'-0", తూర్పు: మున్సిపల్ బజారు – 72' -0", పడమర: లింగం వీరభద్రయ్య ఫ్లాట్ నెం. ఎ8 – 72'-0". ఈ హద్దులలో 999 చ॥గ॥ లేదా 835.62 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 45 చ॥గ॥ (1/22 వ వాటా) స్థలం.
ఐటమ్ నెం. II: ఐటమ్ నెం.1 నందు నిర్మించిన "అంజలి అపార్ట్‌మెంట్", గ్రౌండ్‌ఫ్లోర్‌లో 1141.25 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 142 చ॥అ॥ కామన్ ఏరియా మరియు 65 చ॥అ॥ పార్కింగ్ ఏరియా కలిగిన ఫ్లాట్ నెం. 2 అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు. హద్దులు: ఉత్తరం: కొక్కిరిగడ్డ రమేష్ యొక్క ఫ్లాట్ నెం. 3, దక్షిణం: పొట్లూరి సీతారామయ్య యొక్క ఫ్లాట్ నెం. ఎ1, తూర్పు: వరండా, పడమర: లింగం వీరభద్రయ్య యొక్క ఫ్లాట్ నెం. ఎ8.
తేది: 12.08.2022, ప్రదేశం: గుడివాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

సిద్ధార్థనగర్ బ్రాంచ్ (13365)
సిద్ధార్థనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2472670, 9440905156

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1) కె ఎమ్ ఎమ్ మహేష్ సాయి, తండ్రి: కె. మురళీ కృష్ణారావు, డోర్ నెం. 6-13/1, చిన్న మిల్లు వీధి, పోస్టాఫీసు దగ్గర, గొల్లపూడి, విజయవాడ – 521225 (ఋణగ్రహీత).
(2) రఘునాథ్ కనిశెట్టి, తండ్రి: కె. కన్నారావు, T8, స్టాఫ్ క్వార్టర్స్, సవతా రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఎదురుగా, కానూరు, విజయవాడ -520007 (ఋణగ్రహీత).
(3) కనిశెట్టి కన్నారావు, తండ్రి: పైడిబాబు, T8, కెసిపి సిద్ధార్థ స్కూల్, కానూరు, విజయవాడ -520007 (హామీదారు).
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, సిద్ధార్థనగర్ బ్రాంచ్ నుండి కె ఎమ్ ఎమ్ మహేష్ సాయి మరియు రఘునాథ్ కనిశెట్టి పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | తేదీ 30-07-2022 నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| ఎడ్యుకేషన్ లోన్ 33659780000092 | రూ. 22,00,000/- తేది:16/08/2019 | రూ.27,43,843.72/- | 9.45% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 30.07.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.27,43,843.72/- (అక్షరాల ఇరవై ఏడు లక్షల నలభై మూడు వేల ఎనిమిది వందల నలభై మూడు రూపాయలు మరియు డబ్బై రెండు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

కృష్ణా జిల్లా, విజయవాడ అర్బన్, కొత్తపేట, గణపతిరావు రోడ్డు, వార్డు నెం. 4, ఎన్.టి.ఎస్. నెం.140, అసెస్‌మెంట్ నెం. 51617, డోర్ నెం.9-60-44 గల ఆస్తి. టైటిల్ హోల్డర్: కనిశెట్టి కన్నారావు.
తేది: 30.07.2022, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

పటమట బ్రాంచ్ (0892)
పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 0866-2476327, 8331015681

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1) శ్రీమతి పాముల అరుణ, భర్త: శ్రీ పాముల డేవిడ్, డోర్ నెం.56-7-12, రామినేని వారి వీధి, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా – 520010 (ఋణగ్రహీత).
(2) శ్రీ పాముల డేవిడ్, తండ్రి: భానుచందర్ బి, డోర్ నెం.56-7-12, రామినేని వారి వీధి, హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, ఇండియా – 520010 (ఋణగ్రహీత)
డియర్ సర్ / మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, పటమట, విజయవాడ బ్రాంచ్ నుండి శ్రీమతి పాముల అరుణ మరియు శ్రీ పాముల డేవిడ్ పొందిన లోన్ / ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | ప్రస్తుత తేదీ నాటికి బకాయి మొత్తం వడ్డీతో | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ 0892619007508 | రూ. 49,00,000/- తేది: 28.12.17 | రూ.49,52,919.74 | 9.40% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 01.08.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.49,52,919.74/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు మరియు డబ్బై నాలుగు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, పటమట ఎస్ఆర్ఓ పరిధి, విజయవాడ, పటమట, న్యూ పోస్టల్ కాలనీ, టీచర్స్ కాలనీ, 3వ రోడ్డు, ఆర్.ఎస్.నెం.141/5,141/3బి, డోర్ నెం. 57-13-15/5, 648.42 చ॥గ॥ లేదా (567.22 చ॥మీ॥) విస్తీర్ణం భూమి నందు నిర్మించిన "జాహ్నవి హైట్స్" జి + 4 ఆర్‌సిసి ఫ్రేమ్డ్ అపార్ట్‌మెంట్. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: నల్లూరి రత్తయ్య యొక్క ఆస్తి, దక్షిణం: ఇతరుల ఆస్తి, ఉత్తరం: వాసవి పరమేశ్వరి సొసైటీ యొక్క ఆస్తి.
పైన తెలిపిన నాలుగు హద్దులలో 678.42 చ॥గ॥ లేదా 567.22 చ॥మీ॥ విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. ఫ్రేమ్డ్ జి + 4 అపార్ట్‌మెంట్ "జాహ్నవి హైట్స్".
షెడ్యూల్-బి: తనఖా పెట్టిన టైటిల్ హోల్డర్ ఎ-షెడ్యూల్ భూమి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ "జాహ్నవి హైట్స్", 3వ అంతస్తు లోని ఫ్లాట్ నెం. 401. హద్దులు: తూర్పు: మెట్లు, ఉమ్మడి వరండా మరియు లిఫ్ట్, పడమర: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.
ఈ నాలుగు హద్దులలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 65.00 చ॥గ॥ 54.34 చ॥మీ॥ వాటాతో 1360.0 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 270.0 చ॥అ॥ కామన్ ఏరియా, 120 చ॥అ॥ కారు పార్కింగ్, అన్ని ఉమ్మడి ఫిట్టింగ్స్, ఈజ్‌మెంట్ మరియు ఉమ్మడి హక్కులతో సహా యావత్తు.
టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి పాముల అరుణ, భర్త: శ్రీ పాముల డేవిడ్.
తేది: 02.08.2022, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank

ఉయ్యూరు బ్రాంచ్ (13741)
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
☎ 08676-233030, 9491309297

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

టు:
(1). శ్రీ ఆరేపల్లి వీర వెంకట రావు, తండ్రి: భిక్షాలరావు, డి.నెం. 1-60, పేరంకి, పమిడిముక్కల, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -521250 (ఋణగ్రహీత).
(2). శ్రీమతి ఆరేపల్లి భాగ్యలక్ష్మి, భర్త: ఆరేపల్లి వీర వెంకటరావు, డి.నెం. 1-60, పేరంకి, పమిడిముక్కల, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -521250 (ఋణగ్రహీత).
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, ఉయ్యూరు బ్రాంచ్ (13741) నుండి శ్రీ ఆరేపల్లి వీర వెంకట రావు మరియు శ్రీమతి ఆరేపల్లి భాగ్యలక్ష్మి గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| FCC అకౌంట్ నెం. TCEOSL5192840006 | రూ. 20,00,000/- తేది: 11.10.2019 | రూ. 17,31,995/- | 9.35% |
| SB-TOD అకౌంట్ నెం. 37412200036216 | రూ. 1,37,407.03/- తేది: 27.05.2016 | రూ. 1,37,407.03/- | 16.45% |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 31.12.2021 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.18,69,402.03/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల రెండు రూపాయలు మరియు మూడు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రీ, ఉయ్యూరు మున్సిపాలిటీ ఏరియా, ఉయ్యూరు.
ఐటమ్ నెం-I: ఆర్.ఎస్.నెం. 648, 649, 993, ఫ్లాట్ నెంలు. 35,40లో 530.40 చ॥గ॥ లేదా 443.41 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెంలు. 39,36లలో చిలుకూరి కన్‌స్ట్రక్షన్స్ ఆస్తి (115.5 అ॥), దక్షిణం: 40.0 అ॥ వెడల్పు రోడ్డు (40.0 అ॥), పడమర: చిలుకూరి కన్‌స్ట్రక్షన్స్ ఆస్తి (121.90 అ॥), ఉత్తరం: 33.0 అ॥ వెడల్పు రోడ్డు (40.0 అ॥).
ఐటమ్ నెం-II: ఆర్.ఎస్.నెం. 990,991లో 251.90 చ॥గ॥ లేదా 210.58 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెంలు. 40,35లో ఆస్తి (117.6 అ॥), దక్షిణం: 40.0 అ॥ వెడల్పు రోడ్డు (20.00 అ॥), పడమర: అడుసుమిల్లి జనార్ధనరావు ఆస్తి (115.0 అ॥), ఉత్తరం: 33.0 అ॥ వెడల్పు రోడ్డు (19.0 అ॥).
పైన తెలిపిన 2 ఐటమ్‌లు కలిపి మొత్తం 782.3 చ॥గ॥ లేదా 654.10 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 60.0 చ॥గ॥ లేదా 50.16 చ॥మీ॥ స్థలం.
పైన తెలిపిన మొత్తం స్థలంలో శ్రీ నిలయం-II, 2వ అంతస్తు నందు 1154 చ॥అ॥ ప్లింత్ ఏరియా, ఉమ్మడి ఏరియా 250 చ॥అ॥ మరియు కారు పార్కింగ్ 112 చ॥అ॥ కలిగిన అసంపూర్తిగా అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ నెం. 201. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా మరియు మెట్లు. టైటిల్ హోల్డర్: శ్రీ ఆరేపల్లి వీర వెంకట రావు మరియు శ్రీమతి ఆరేపల్లి భాగ్యలక్ష్మి.
తేది: 28.07.2022, ప్రదేశం: ఉయ్యూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# బ్రాహ్మణకోడూరులో బాదుడే బాదుడు

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు ఆధర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చిందా..?లేదా..? అని ప్రజలను అడిగి



బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

ఆరా తీశారు. ఈ సందర్భంగా పలువురు తనకు పెన్షన్ రాలేదని, అమ్మఒడిరాలేదని, ఇంకా అనేక సమస్యలను నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా బండ్లమూడి బాబూరావు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అధికారాన్ని చేపట్టాక వివిధ రకాల పన్నులను బాది పేద ప్రజలను పూర్తిగా మోసం చేశారన్నారు. ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. తొలుత నూతన అధ్యక్షుడు బండ్లమూడిబాబూరావును, మాజీ అధ్యక్షుడు బొర్రు రామారావును గ్రామస్తులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య, బొర్రు రామారావు, మొవ్వా వెంకటకృష్ణ, మండవ గౌతమ్, ఆరె ప్రసాద్, లక్ష్మీనారాయణచౌదరి, బుడ్డా బీరయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

## - అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం పాలక మండలి ప్రమాణస్వీకారోత్సవం సోమవారం ఉదయం 9గంటలకు జరుగుతుందని అసిస్టెంట్ కమిషర్ ఆర్.రవణమ్మ తెలిపారు. స్థానిక కార్యాలయంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ధర్మకర్తలి మండలిలో ఛైర్మన్‌తో సహా మొత్తం పది సభ్యులుగా ఉంటారని చెప్పారు. ఈ కమిటి పదవీకాలం రెండు సంవత్సరాలుగా దేవాదాయధర్మాదాయశాఖ ఉత్తర్వులు పేర్కొన్నట్లు చెప్పారు. ఛైర్మన్ దేవాలయం అనువంశిక ధర్మకర్త రాజావాసిరెడ్డి సుధా స్వరూప్, సభ్యులుగా ఇండ్ల వెంకట పార్వతి, కిలారి లక్ష్మీ సరస్వతి, యాజలి వెంకట అనీల్‌బాబు, కొల్లిపర రమేష్‌బాబు, తమిర్చి దుర్గారావు, పల్లికల పూర్ణ శ్యామ్‌ప్రసాద్, ఆరేటి వరలక్ష్మీ, మండ్రు అనిత, ఎక్స్ అఫిషియో సభ్యుడిగా పరాశరం రఘునాధబాబు ఉన్నారని చెప్పారు.



# బిజెపి పథకాలు ప్రజలకు చేరువ చేస్తాం

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా ప్రజలకు చేరువ చేస్తామని బిజెపి నాయకుడు పూల సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి పథకాలు ఏ మేరకు ప్రజలకు అందాయో తెలుసుకొనేందుకు ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు మండలంలోని 29గ్రామాల్లో పర్యటిస్తామన్నారు. సంక్షేమ పథకాలపై ఆరా తీసి అర్హులకు అందకపోతే వారికి కూడా అందే విధంగా చూస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నప్పటికీ ప్రచారంలో వెనుకబడి ఉందన్నారు. బిజెపి కార్యకర్త నుంచి నాయకుల వరకు గ్రామాల్లో పర్యటించి పథకాల ఫలితాలను ప్రజలకు వివరిస్తామన్నారు. సమావేశంలో దాసరి రమేష్, జి.మధుసూధనరావు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# రూ.56వేలు పలికిన లడ్డూలు

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకస్వామి మండపంలో ఆదివారం స్వామివారి లడ్డూల వేలంపాట నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ తెలిపారు. ఈ వేలం పాటలో భక్తులు పెద్ద ఎత్తున పోటీ పడి స్వామివారి లడ్డూలను చేజిక్కించుకొన్నారు. మొదటి నుంచి ఆసక్తికరంగా జరిగిన వేలం పాటల్లో గుర్రం రమేష్‌బాబు వారి మిత్ర బృందం రూ.56వేలకు లడ్డూలను చేజిక్కించుకొన్నారని చెప్పారు. స్వామివారి లడ్డూలను వేలంపాటలో పొందగలిగితే మంచి జరుగుతుందన్న నమ్మకంతోనే భక్తులు పెద్ద ఎత్తున పోటీ పడినట్లు ప్రకాష్ వివరించారు.




# కనువిందు చేస్తున్న గణనాధుడు

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** చుండూరు మండల పరిధిలోని మోదుకూరు ఆళ్ళవారిపాలెంలోని బ్రహ్మంగారి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతికి ఆదివారం నిమజ్జనోత్సవం నిర్వహించారు. తొలుత మేళతాళాలు, కనకతప్పెట్లు, బాణాసంచా కాలుస్తూ గ్రామంలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గణేష్‌యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలు గత ఐదు రోజులనుంచి భక్తులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో అశోక్, గోపాలకృష్ణారెడ్డి, బాబి, ప్రసాద్, భువన్, సత్యనారాయణరెడ్డి,అంజిరెడ్డి, సన్నత్, కిట్టు, చరణ్, పవన్‌కుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, భాను, కొల్లి బ్రహ్మారెడ్డి, తమ్మా దుగ్గిరెడ్డి(మాస్టారు) తదితరులు పాల్గొన్నారు.

# అసత్యారోపణలు చేస్తే సహించేది లేదు

## - మాజీ జడ్పీటీసీ సభ్యుడు కోట శ్రీనివాసరావు

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిపై సోషల్ మీడియాలో మంచోడు మణి అనే అతను చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కోట శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచోడు మణి అనే వ్యక్తిపై పోలీసులు ఫిర్యాదు చేశామని అర్బన్ పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రాన్ని అందజేశామన్నారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యపై అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు చేస్తూ ఎమ్మెల్యే ప్రతిష్టకు భంగం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు. శ్రీ భావనారాయణస్వామి ధర్మకర్తల మండలి ఏర్పాటుపై కూడా కొంత మంది సోషల్ మీడియాలో అనవసరపు పోస్టులు పెడుతున్నవారిపై కూడా ఫిర్యాదు చేస్తామన్నారు. ఎమ్మెల్యే భార్య ధర్మకర్తల మండలిలో సభ్యురాలుగా ఉండడం తప్పా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కుటుంబం మొదటి నుంచి ఆధ్యాత్మికతకు చిరునామాగా నిలిచిందన్నారు. ఆధ్యాత్మికత కలిగిన వ్యక్తులు ధర్మకర్తల మండలిలో ఉంటే దేవాలయం అభివృద్ధి, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, బొద్దులూరి రంగారావు, కొల్లేరు శ్రీనివాసరావు, డేగల శ్రీరామమూర్తి, గేరాసంజీవ్ తదితరులున్నారు.






# వినాయకుని నిమజ్జన ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**బాపట్ల, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** జిల్లాలోని వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు ఆదివారం అధిక సంఖ్యలో జరుగుతాయనే ఉద్దేశ్యంతో నిమజ్జన ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వినాయకుని విగ్రహాలనిమజ్జనం చివరి రోజు వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుజరుగకుండా పోలీసు సేవలు అందిస్తామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో వినాయక చవితి



సముద్రతీరంలో వినాయుకుని విగ్రహాలను నిమ్జనం చేస్తున్న భక్తులు

ఉత్సవాల్లో ఐదవరోజు నిమజ్జన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయన్నారు. ఆదివారం కావటం వలన భారీసంఖ్యలో భక్తులు నిమజ్జనాలను ఉదయం నుంచి చేస్తూన్నారన్నార, దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్న కాలువలు, కుంటలు, చెరువులు బాపట్ల జిల్లా సముద్రతీర ప్రాంతాలలో ముమ్మరంగా రక్షణ ఏర్పాట్ల చేయడంజరిగిందన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు వాహనాలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కల్గకుండా ప్రధాన రహదారుల వద్ద ప్రధాన కూడళ్లలో పోలీసుసిబ్బ oదిని ఏర్పాటు చేశామన్నారు. సముద్రతీరం, లోతైన ప్రాంతాలు కల్గి ఉన్న నిమజ్జనం ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు, మైక్ సిష్టం ఏర్పాటు చేసి అవసరమైన చోట గజ ఈతగాళ్ళను కూడా అందుబాటులో ఉంచామన్నారు. భారీ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో ఎటువంటి అవాచనీయసంఘటనలు, అపశృతులు జరుగకుండా విద్యుత్‌శాఖ వారితో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయడం జరిగిందాన్నరు. నిమజ్జనం కోసం వచ్చే భక్తులు, విగ్రహాలుప్రతిష్టించిన కమిటి సభ్యులు పోలీసు వారు సూచించిన నియమ నిబందనలను తప్పనిసరిగా పాటించి పోలీసు వారికి సహాకరించాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనే విషయాన్ని గ్రహించాలని ఆయన కోరారు.

# పేదరిక నిర్మూలనకై యువత సమైక్య నూతన కమిటీ ఏకగ్రీవం

**బాపట్ల, సెప్టెంబర్4, ప్రభాతవార్త:** పేదరిక నిర్మూలనకై యువత సమైక్య నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని సమైక్య కార్యలయంలో ఆదివారం నూతన కమిటి ఎన్నికను సభ్యులు నిర్వహించారు. నూతన కమిటి గౌవర అద్యక్షులుగా వెజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులుగా బండ్రెడ్డి గోపి, కార్యదర్శిగా బత్తుల సురేష్, ట్రెజరర్‌గా జోగి సువర్ణరాజులు ఎన్నికయ్యారు. కమిటిలో మొత్తం 35 మందిని సభ్యులుగా నియమించారు. సమైక్య చేస్తున్న సేవా కార్యక్రమాలకు అకర్షితుడై తన వంతు సహాయాన్ని అందిస్తానని గుంటూరుకు చెందిన దర్శి వెంకటేశ్వరరావు నూతన కమటికి రూ.5వేల నగదును అందించారు.

# కొల్లిపరలో చవితి ఉత్సవాలు కన్నుల పండువలా....

**కొల్లిపర, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** వినాయకచవితి ఉత్సవాలు 5 వ రోజుకు చేరుకున్నాయి. మండల కేంద్రం కొల్లిపరతో వినాయకచవితి ఉత్సవాలను పురస్కరించుకుని ఎంపిపి భీమవరపు పద్మావతితో పాటు భక్తులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రతి రోజూ సాయంకాలం వినాయకచవితి పందిళ్ళలో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా మండలంలోని అత్తోట మెయిన్‌రోడ్డు, కొల్లిపర, చక్రాయపాలెం, మున్నంగి గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల వద్ద అలంకరించిన విదు ్యత్ ధీపాలంకరణలు విశేషంగా ఆకర్షిస్తున్నాయి. మండల గ్రామాల్లో కొన్నిచోట్ల ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను కృష్ణానదిలో అర్ధరాత్రి దాటాక నిమజ్జనం చేస్తున్నారు.

# ప్రతి రైతుకు ఈకెవైసీ తప్పనిసరి

**కొల్లిపర, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ప్రతి రైతు ఈకెవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.వెంకట్రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రం రైతు భరోసా కేంద్రంలో



వ్యవసాయ సిబ్బంది చేత ఈకెవైసీ చేయించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో 7,713 మంది పిఎం కిసాన్ లబ్ధిపొందే రైతులు ఉండగా వారిలో 4,830 మంది మాత్రమే ఈకెవైసీ చేయించుకున్నారని మిగిన వారు కూడా ఈ నెల 7 వ తేదీలోపు తప్పనిసరిగా ఈకెవైసీ చేయించుకోవాలని వెంకట్రావు పేర్కొన్నారు. గ్రామాల్లో మీసేవ, ఆర్‌బికె కేంద్రాల్లో, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లను సంద్రించి వేలిముద్రలతో చేయించుకోవాలని తెలిపారు.

# జగన్ అలవికాని హామీలిచ్చి ప్రచారాలకే పరిమితం

**కొల్లిపర, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుకాని హామీలిచ్చి ప్రచారాలకు మాత్రమే పరిమితమయ్యారని మాజీమంత్రి..తేదేపా సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని వల్లభాపురంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆలపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎరువులు కృత్రిమ కొరత ఏర్పడటంతో రైతులకు ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మోసపూరిత విధానాలతో రైతులను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో డీఏపీ రూ.700 ఉంటే ఇప్పుడు అది రెట్టింపు అవటంతో పాటు దొరకటం లేదన్నారు. కొన్ని చోట్ల డీలర్ల వద్ద డీఏపీ రూ.1500 నుంచి రూ.1600 వరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ ఒక్క రైతుకు ఆర్‌బికె వద్ద న్యాయం జరగం లేదన్నారు. ఈ క్రాప్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

నమోదు సక్రమంగా లేదన్నారు. రైతుల పేర్లు తప్పుగా నమోదు చేసి అర్హులకు న్యాయం జరగకుండా ప్రభుత్వం రైతుల నడ్డి విరిసిందన్నారు. ప్రభుత్వ విధానాలతో ఏ ఒక్క రైతుకు కూడా న్యాయం జరగలేదన్నారు. పంటల భీమా విషయంలో రైతులకు న్యాయం జరగకపోగా దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన రాష్ట్రంలో మాత్రమే రైతులకు న్యాయం చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు, టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, విప్పల రమేష్‌రెడ్డి, బొట్టా సీతారామిరెడ్డి, కొల్లి కోటిరెడ్డి, కొండా సూరారెడ్డి, బొమ్ము శివారెడ్డి, బొట్టా శ్రీరాములరెడ్డి, బీకే బాలకృష్ణ, తుమాటి రాజశేఖర్, వల్లభాపురం కిషోర్ పాల్గొన్నారు.

# 18ఏళ్ళు నిండితే ఓటుహక్కును పొందాలి

## - తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్నాధ్ కోరారు. మండల పరిధిలోని వెల్లలూరు, బ్రాహ్మణకోడూరు, మన్నవ, దొప్పలపూడి, దండమూడి, మామిళ్ళపల్లి, పచ్చలతాడిపర్రు తదితర



అనుసంధాన ప్రక్రియను పరిశీలిస్తున్న తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్

గ్రామాల్లో ఆదివారం తహశీల్దార్ పర్యటించారు. ఓటు హక్కు పొందేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడంతో, సంబంధిత కార్యక్రమం ఏ విధంగా జరుగుతుందో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. బియల్వోలు తప్పని విధిగా ప్రతి ఇంటికి వెళ్ళి ఓటుకు ఆధార్ అనుసంధానం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో మరణించినవారున్నట్లయితే వారి ఓట్లను తొలగించాలన్నారు. అర్హులైనవారికి ఓటు హక్కు ఇవ్వాలన్నారు. ఇంకేమైనా తప్పొప్పులు ఉన్నట్లయితే వాటిని కూడా సరిచేయాలని ఆదేశించారు. వాలంటీర్లకు ఎన్నికల విధులను అప్పగించవద్దన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విధిగా ఆధార్ అనుసంధానం చేయించుకోవాలి

## - మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** ప్రతి ఓటరు విధిగా ఓటుకు ఆధార్‌ను అనుసంధానం చేయించుకోవాలని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ కోరారు. పట్టణంలోని అన్ని



ఓటుకు ఆధార్ అనుసంధానాన్ని పరిశీలిస్తున్న మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ

పోలింగ్ కేంద్రాలలోనూ, బియల్వోలు ఇంటింటికి తిరిగి ఆధార్ అనుసంధానం చేసే కార్యక్రమాన్ని కమిషనర్ రాధ పరిశీలించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ ప్రతి ఓటరు బాధ్యతగా వ్యవహరించి మీ ఇంటి వద్దకు వచ్చే బియల్వోలకు ఆధార్ నంబరును చెప్పి ఓటుకు అనుసంధానం చేయించుకోవాలని కోరారు. అర్హులందరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, బియల్వోలు పాల్గొన్నారు.

# ఘనంగా నిమజ్జనోత్సవం

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలోని సాంబశివనగర్‌లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణపతికి ఆదివారం నిమజ్జనోత్సవం నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా గణపతి స్వామివారిని తలచుకొంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విఘ్నాలకు అధిపతి అయిన గణపతి ఈ ఏడాది పాడి పంటలు పుష్కలంగా పండే విధంగా ప్రజలపై కరుణ చూపాలని పలువురు భక్తులు వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దాబత్తుని శ్రీనివాసచక్రవర్తి, శివ నాగేశ్వరరావు(చిరంజీవి), దినేష్, రమేష్, మణి, వంశి, పవన్ యూత్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గణపతి హోమం

## - పెద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**పొన్నూరు, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరుగుతున్న గణపతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి హోమం నిర్వహించారు. దంపతులు పెద్ద ఎత్తున పాల్గొని హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. యజ్ఞ కుండంలో హోమ ద్రవ్యాలను సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకొన్నారు. జై గణేష్ మహారాజ్‌కీ జై...గణపతి బప్పా బోరియా .....అంటూ భక్తులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ నేతృత్వంలో కమిటి సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.



# ప్రభుత్వ బాదుడే బాదుడుతో ప్రజలకు బాదలే బాదలు

**యడ్లపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ప్రస్తుత అధికార పార్టీ పరిపాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలు వంచనకు గురి అయ్యాయని, ప్రతి ఒక్కరిని మోసం చేసిన ఘనత ఒక్క జగన్ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. తిమ్మాపురం గ్రామంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అస్తిపన్ను, చెత్తపన్ను, నీటిపన్ను, పెట్రోల్ పై దేశంలో ఏరాష్ట్రంలో వేయని విధంగా వసూలు చేస్తున్న స్థానిక పన్ను, మద్యం ధరలు. ఇసుక, రిజిస్ట్రేషన్, ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు, అ ప్రకటిత విద్యుత్ కోతలు గురించి గడపగడపకూ గ్రామ ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. మా నాయకుడు చంద్రబాబుకు అభివృద్ధి తప్ప అరాచకం తెలియదని, ఇదే జగన్మోహన్ రెడ్డికి అరాచకం అవినీతి తప్ప అభివృద్ధి తెలియదన్నారు. అభివృద్ధి చేశాం రోడ్డున పడ్డాం ఇక్కడ పనులు చేసిన వారికి డబ్బులు కూడా ఇవ్వకుండా తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇక్కడ మంత్రిని కలవాలంటే నాలుగు గేట్లుదాటి వెళ్లాలని, పైగా ఇక్కడ అవినీతి అరాచకం కూడా రాజ్యం ఏలుతుందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలతో పాటు అన్ని ధరలు అకాశాన్ని అంటాయన్నారు. అలానే ఎరువులు, ధరలు కూడా విపరీతం పెరిగి రైతులకు పెనుబారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలికా రాఘవులు, పావులూరి చంద్రశేఖర్, బోలినేని శ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షులు పావులూరి రాధా, ఎంపీటీసీ పాపసాని రాజేశ్వరీ, పావులూరి శ్రీనివాసరావు తదితర నియోజక వర్గ, మండల, గ్రామ స్ధాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా జి పద్మ



**మాచర్ల టౌన్, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గరిక పద్మ ఎంపికైనట్లు ఎంఈఓ వేముల నాగయ్య ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఎంపీపీ పాఠశాలలో ఎస్‌జిటిగా పనిచేస్తున్న పద్మ పాఠశాల విద్యా సంఖ్యను పెంచటం, బోఓధనలో ప్రత్యేక శ్రద్ధ చూపటం, అలుగురాజుపల్లి ఎంపీపీ పాఠశాలలో ఆనంద లహరి అభ్యసన (అలా) ప్రోగ్రాం, విద్యార్థులకు ట్యాబుల ద్వారా ప్రత్యేక బోధన అందించి జిల్లాలోనే పాఠశాలలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. అలాగే అక్షరాస్యతను పెంపొందించి విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజల ద్వారా ప్రత్యేక అభినందనలు అందుకున్నారు. ఈమె ప్రగతి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని అవార్డును ఎంపిక చేసినట్లు తెలిపారు. నర్సరావుపేటలో సోమవారం కలెక్టర్ చేతుల మీదుగా అందుకోనున్నట్లు పేర్కొన్నారు. పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## 160 మందికి కంటి పరీక్షలు

**దుర్గి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. నర్సరావుపేట డాక్టర్ రామలింగారెడ్డి మా క్స్‌విజన్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో జరిగిన వైద్యశిబిరంలో 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అవసరమున్నవారికి కంటి శస్త్రచికిత్సలు చేసేందుకు ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ వైద్యశిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాట్ల శాంతరమేష్, యస్‌యంసి చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, హెచ్.యం మల్లిఖార్జునరావు, పోగ్రాం కోఆర్డినేటర్ వీరయ్యలు పాల్గొన్నారు.

## అందరం ఐక్యంగా సాధించుకుందాం



**విజయపురిసౌత్, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** విజయవాడ, గుంటూరు లలో జరిగే మాదిగ జాతీయ కార్యవర్గ సమావేశం, సెప్టెంబర్ 12, 13 తేదీలలో విశాఖపట్నంలో జరిగే ఎమ్మార్పీయస్ అనుబంధ సంఘాల జాతీయ సమావేశానికి మందాకృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని వంగూరి అశోక్‌కుమార్ మాదిగ, ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు, ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు పిలుపునిచ్చారు. విజయపురిసౌత్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో యస్.సి.రిజర్వేషన్లు వర్గీకరణ సాధించుకునే దిశగా ఎమ్మార్పీయస్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్‌తో పాటు అన్ని అనుబంధ సంఘాలను నిర్మాణపరంగా క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మాణం బలోపేతం చేసుకోవడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణ కూడా రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కావున కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రంలో పలుకూరి జోసెఫ్‌బాబు, మంద వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే వ్యాధినిరోధక శక్తి



మాట్లాడుతున్న అంగన్‌వాడీ కార్యకర్త అనురాధ

**క్రోసూరు సెప్టెంబర్ 4 ప్రభాత వార్త :** పౌష్టికాహారంతోనే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని మండల కేంద్రమైన క్రోసూరులోని 5 సెంటర్ అంగన్ వాడీ కార్యకర్త అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం పౌష్టికాహార వారోత్సవాలు సందర్భంగా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించి ఆమె మాట్లాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడంతో శరీరంలో అనేక రుగ్మతలు తలెత్తే అవకాశం ఉందన్నారు. మనం తీసుకునే ఆహారంతోనే భౌతిక, మానసిక వికాసం ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో జాతీయ పోషకాహార మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. మనం తీసుకునే ఆహారంతోనే భౌతిక, మానసిక వికాసం ఉంటుందని అన్నారు. పోషకాలను బట్టి చిన్నారుల ఆరోగ్య వికాసం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాలు, పప్పుదినుసులు, పండ్లు, కూరగాయలు, కొవ్వు నూనెను తీసుకోవాలని వీటితో పాటు కార్బోహైడ్రేట్లు, విటమిన్‌లు, జింక్, కాల్సియం, ఫోలిక్ యాసిడ్ వంటివి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు 4,5,7 కేంద్రాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, అనురాధ, ఝాన్సి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి నూతన ఎంఈఓగా మేడ శ్రీనివాసరావు



ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మేడ శ్రీనివాసరావును సత్కరిస్తున్న దృశ్యం

**అమరావతి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండల నూతన విద్యాశాఖాధికారిగా మేడా శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఆర్జేడి ఉత్తర్వుల మేరకు ఆదివారం ఉదయం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రకాశం జిల్లా కొమరవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ ఎఫ్.ఏ.సి.గా ఇక్కడకు రావడం జరిగింది. ఇక్కడకు రావడం పట్ల స్థానిక ఉపాధ్యాయ సంఘాలు అన్ని యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, మండల విద్యావనరుల కేంద్ర సిబ్బంది శ్రీనివాసరావుకు శుభాకాంక్షలు తెలియజేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యావనరుల కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన కమీషనర్ గోవిందరావు



**చిలకలూరిపేట, సెప్టెంబరు4, ప్రభాత వార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వినాయకచవితి సందర్భంగా ఎర్పాటుచేసిన విఘ్నేశ్వరుడిని ఆదివారం నిమజ్జనానికి తీసుకువెళ్లే సందర్భంలో గణపతికి మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మునిసిపల్ అధికారులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వరుడ్ని నిమజ్జనానికి కార్యాలయ సిబ్బంది తీసుకొనివెళ్లారు.

## పేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



**చిలకలూరిపేట, సెప్టెంబరు4,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రోటరీక్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్, వెల్‌జోన్స్ ఆర్థిక సహకారంతో మహిళల ఆర్థిక స్వావలంభన కొరకు 5గురు పేదమహిళలకు కుట్టుమిషన్లు, ముగ్గురు విద్యార్థినిలకు సైకిళ్లను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిలకలూరిపేట మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావు పాల్గొని ప్రసంగిస్తూ చిలకలూరిపేట రోటరీక్లబ్ పేదలకు, విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రశంసించారు. కుట్టు మిషన్లు పంపిణీచేయటం ద్వారా మహిళలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెంటినరీ గవర్నర్ జాష్టి రంగారావు, రోటరీక్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, కార్యదర్శి హరిదాసులు శ్రీనివాసరావు, కోశాధికారి గోగినేని నాగేశ్వరరావు, రోటరీడైరక్టర్లు తేళ్ల సుబ్బారావు, గల్లా సాంబశివరావు, కాపు వెంకట్రావు, కందిమళ్ల సాంబశివరావు, దండా లక్ష్మీనారాయణ, యండి యూసఫ్‌ఆలి, పఠాన్‌ముక్తార్ అహ్మద్, పొట్టి శ్రీరాములు, ఆకుల శ్రీనివాసరావు, తియ్యగూర యశ్వంత్‌రెడ్డి, జగదీష్, కోటేశ్వరరావు, మహేష్, వేమనరెడ్డి, చెరుకూరి కాంతయ్య, కరుణాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఒకే ఇంటికి రూ.4.80 లక్షలు ఫీజు రీయింబర్స్‌మెంట్

**నరసరావుపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలోని 28వ వార్డుకు సంబంధించిన పేద ఆర్యవైశ్య కుటుంబంలో విద్యార్థి చదువుకు ప్రభుత్వం రూ.4.80 లక్షలు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు. ఆదివారం వార్డులో అధికారులతో కలిసి ఎమ్మెల్యే



కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు

గోపిరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులై ఉంటే చాలని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ఆ కుటుంబాలకు అందిస్తుందన్నారు. ముఖ్యంగా చదువుకు సంబంధించి పెద్ద మనస్సుతో ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. చదువుకునేందుకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తుందన్నారు. రూ.2.50 కోట్లతో మున్సిపల్ బాలికల పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మిస్తున్నామన్నారు. అదే విధంగా రూ.3.50 కోట్లతో శంకరభారతీపురం పాఠశాలలోనూ అదనపు తరగతి గదులు, ఇతర మౌలిక వసతులను కల్పించడం జరిగిందన్నారు. స్థానిక వార్డు పర్యటనలో ప్రజలు తమకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, డ్రైన్లు నిర్మించాలని కోరారన్నారు. ప్రభుత్వం సచివాలయానికి సంబంధించి రూ.20 లక్షల నిధులను మంజూరు చేసిన పథకంలో మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. 28వ వార్డులో 1800 మంది ఆర్యవైశ్య కుటుంబాలు ఉన్నాయని, వారికి అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మిట్టపల్లి రమేష్, నిడమనూరి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపంలో హోమం

**నరసరావుపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలో గణపతి మండపాల్లో ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పలు పందిళ్ళలో 5వ రోజున అన్నదాన కార్యక్రమాలు, సహస్రనామ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక టెలిఫోన్ ఎక్స్చేంజ్ వద్ద గణపతి మండపంలో వైభవంగా నిర్వహించిన హోమంలో అగ్ని జ్వాల నందు విఘ్నేశ్వర రూపం దర్శనమిచ్చినట్లు భక్తులు తెలిపారు.

## ఉచిత రేషన్ ఎగ్గొట్టి పేదల కడుపు కొడుతున్నారు

### : జి.వి.ఆంజనేయులు



**నరసరావుపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచిత రేషన్ ఎగ్గొట్టి పేదల కడుపు కొడుతుందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వ విధానాలు ప్రజలకు శాపంగా మారాయన్నారు. చంద్రబాబు రాకతోనే రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. జాతీయ ఆహారభద్రత చట్టాన్ని అనుసరించి రాష్ట్రంలో ప్రతి తెల్లరేషన్ కార్డు దారునికి ఉచిత రేషన్ అందించాలన్నారు. అయితే ఉచిత బియ్యాన్ని ప్రభుత్వం అందించడం లేదన్నారు. అధికారపార్టీ నాయకులు రేషన్ బియ్యాన్ని విదేశాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి పేదవాని ఆకలిని తీర్చిందన్నారు. కరోనా సమయంలో పేదలందరికీ ఉచిత బియ్యం అందించాలని కేంద్రం ఇచ్చిన బియ్యాన్ని పూర్తిగా పక్కదారి పట్టించారని తెలిపారు. గత మూడేళ్ళలో రూ.5 వేల కోట్ల విలువ చేసే బియ్యాన్ని పక్కదారి పట్టించారని తెలిపారు. టిడిపి హయాంలో పంటల దిగుబడులు తగ్గాయని అప్పట్లో విమర్శించారని, అయితే పదమూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని వైకాపా ప్రభుత్వం అడ్డదారిలో ఎగుమతి చేస్తుందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే రేషన్ బియ్యం మాఫియాపై సమగ్ర విచారణ జరిపి కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు స్పష్టం చేశారు.

## రూ.1.50 లక్షలు పలికిన గణనాథుని లడ్డూ ప్రసాదం




**రొంపిచర్ల, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని అన్నవరం గ్రామంలో వినాయకచవితి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండపంలో గణనాధుని లడ్డూ ప్రసాదం రూ.1.50 లక్షలకు గ్రామానికి చెందిన భక్తుడు దక్కించుకున్నారు. గ్రామానికి చెందిన కాకుమాను రవి కుటుంబసభ్యులు లడ్డూ ప్రసాదాన్ని స్వీకరించారు. స్వామివారి ప్రసాదం తమకు వేలంపాటలో లభించడం అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## ఉచితంగా కంటి ఆపరేషన్లు

**వినుకొండ,సెప్టెంబర్4,ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు స్థాపించిన శివశక్తి లీలా ఆంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాల్లో శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం చేత కంటి పరీక్షలు నిర్వహించి




ఆపరేషన్లు అవసరం అని గుర్తించిన వారికి ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు ఫౌండేషన్ తరుపున చేయించడం జరుగుతుందని ఫౌండేషన్ మేనేజర్ జీ.వీ రమణారావు తెలిపారు. గత జూలై 31న పట్టణంలోని గంగినేని పంక్షన్ హాలు నందు ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్లు అవసరం అని గుర్తించిన వారికి విడదల వారికిగా శంకర్ కంటి ఆసుపత్రి పెదకాకాని నందు ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని పేరొ క్న్నారు. అందులో భాగంగా 142 మందిని శంకర్ ఆసుపత్రి బస్సుల్లో కంటి ఆపరేషన్ల నిమిత్తం ఆదివారం తరలించినట్లు చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూర్ణ, వాసిరెడ్డి లింగమూర్తి, తెలుగు యువత జానీ, గోల్డ్ కరిముల్లా, దస్తగిరి, ఫరూక్, నాగరాజు, పల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూజెండ్లలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

### 600 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ

**నూజెండ్ల,సెప్టెంబర్4,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మ్యాక్స్‌కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ నర్సరావుపేట వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంకు మ్యాక్స్‌కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ ఛైర్మన్ యనమదల వెంకట్రామయ్య, హాస్పిటల్ ప్రముఖ డాక్టర్లు వై. శివ ప్రదీప్, వై. శ్రీహర్ష, ఎస్. లక్ష్మీ మాసన, ఎన్. రంజిత్ కుమార్, శంకర్ మోటమర్రి తదితర వైద్య బృందం హాజరయ్యారు. నూజెండ్ల గ్రామంతోపాటు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శివ ప్రదీప్

చుట్టుపక్కల గ్రామాలకు చెందిన సుమారు 600 మంది ప్రజలు వైద్య శిబిరంకు హాజరు కాగా వారికి ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ముందుగా వైద్య శిబిరాన్ని నూజెండ్ల గ్రామ సర్పంచ్ అంజమ్మ ప్రారంభించారు. గ్రామ పెద్దలు కుర్రా పాపిరెడ్డి, గంగినేని ఆంజనేయులు, లగడపాటి వెంకట్రావు, గంగినేని బాబు, గంగినేని శ్రీనివాసరావు, యనమదల పున్నారావు, వంగూరి ప్రసాద్, లగడపాటి సూరిబాబు తదితరులు పాల్గొని హాస్పిటల్ యాజమాన్యంను, వైద్య బృందంను అభినందించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఛైర్మన్ యనమదల వెంకట్రామయ్య మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతం అయిన నూజెండ్ల మండలంలోని ఫ్లోరిన్ సమస్య ఉన్నందున ప్రజలకు కీళ్ళ సంబంధిత వ్యాదులు త్వరగా వచ్చే అవకాశం ఉందన్నారు. పేద ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించేందుకు మ్యాక్స్‌కేర్ హాస్పిటల్ కృషి చేస్తుందన్నారు. అధునాతన సాంకేతిక విధానంలో జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ తదితర వైద్య సేవలు మా క్స్‌కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటి హాస్పిటల్‌లో తక్కువ ఖర్చులో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయకచవితి పందిళ్ళను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. నిర్వాహక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయా మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉత్సవ కమిటీ కార్యక్రమాలను అభినందించారు. ఆయా మండపాల్లో



లక్కీడ్రా తీసి డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులను ఎమ్మెల్యే గోపిరెడ్డి అందజేశారు. స్థానిక ఎల్‌బి మార్కెట్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపంలో నిర్వాహకులు రామిశెట్టి కొండా, ఎస్.కె.ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రసాద వితరణ, లక్కీ డ్రాలో విజేతలకు బహుమతులను అందజేశారు.

## ప్రభుత్వ అధికారులపై జులుం తగదు : నాగోతు శౌరయ్య

**నకరికల్లు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి సరికాదని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపిపి నాగోతు శౌరయ్య అన్నారు. ఇటీవల కాలంలో అధికారులపై పదేపదే ప్రభుత్వం తనకు ఉన్న అధికారాలను దుర్వినియోగం చేస్తూ విరుచుకుపడుతుందన్నారు. ఎన్నికల్లో వైకాపా ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరితే వాటిని నెరవేర్చకపోగా దౌర్జన్యానికి పాల్పడటం శోచనీయమన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొన్ని ఎన్ని రోజులు అధికారాన్ని కొనసాగిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలను, తమ హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు చేస్తే గృహ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, పోలీసులు కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే అధికారులపై ఇటువంటి వైఖరి ఏవిధంగా ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆయా పద్దతులను ప్రభుత్వం మార్చుకోకుంటే భవిష్యత్తులో ఉద్యోగులే తగిన బుద్ధి చెప్తారని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి నాయకులు నాగోతు శౌరయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

### అక్కడికక్కడే ముగ్గురు మృతి

**నకరికల్లు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని నకరికల్లు మండలంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు



ప్రమాదంలో మృతులు, బోల్తా పడిన లారీ

వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మాచర్ల నియోజకవర్గం రెంటచింతల మండలం పసర్లపాడు గ్రామానికి చెందిన వారు ఈ ప్రమాదంలో మృత్యువాతపడ్డారు. మాచర్ల నియోజకవర్గం నుండి విజయవాడకు నాపరాయి లోడుతో లారీ వెళ్తుంది. శాంతినగర్ వద్దకు లారీ చేరుకుంటున్న సమయంలో అదుపుతప్పింది. వేగంగా వెళ్తున్న లారీ బోల్తా కొట్టింది. నాపరాయి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న పసర్లపాడు గ్రామానికి చెందిన అమరేసు శ్రీను (46), దొడ్డా భాస్కర్ (40), రామావత్ మునినాయక్ (35) అనే ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. కాగా డ్రైవర్ సైదులు, క్లీనర్ ఏసు లు ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డారు.

సంఘటన జరిగిన వెంటనే అక్కడి నుండి వారు పరారయ్యారు. ఎస్.ఐ.సురేష్ ప్రమాద సమాచారం తెలుసుకొని తమ సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ప్రమాదంలో మృతిచెందిన వారి భౌతికకాయాలను నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం చేయించారు. కాగా లారీ డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడుతూ లారీని నిర్లక్ష్యంగా నడపడంతో అదుపుతప్పినట్లు స్థానికులు తెలిపారు. కేవలం లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని చెప్పున్నారు. మృతుల కుటుంబాల వారు ఏరియా ఆసుపత్రికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఏరియా వైద్యశాల మొత్తం మృతుల కుటుంబాల బంధువులతో, గ్రామస్తుల ఆవేదనతో నిండిపోయింది. ఎస్.ఐ. సురేష్ ఆధ్వర్యంలో జరిగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. మాచర్ల నుండి ప్రతి రోజు ఇతర రాష్ట్రాలకు నాపరాళ్ళు తరలించే క్రమంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలనే ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లు కూలీల బంధువులు తెలుపుతున్నారు. లారీ బోల్తాపడటంతో పాటు అందులో ఉన్న నాపరాళ్ళు కూలీలపై పడటంతో అక్కడికక్కడే వారు కన్నుమూశారు. పోలీసులు జేసిబి సహాయంతో నాపరాళ్ళను తొలగించారు. గతంలోనూ శాంతినగర్ వద్ద మలుపు ఉండి అనేక ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.



# స్టన్నింగ్ లుక్...

యంగ్‌టైగర్ ఎన్టీఆర్ తాజాగా ఆర్ఆర్ఆర్‌లో సిక్స్‌ప్యాక్‌తో ఆకట్టుకున్నారు. ఆ సినిమా నుంచి ఎక్కువ గ్యాప్ రావటంతో తను మారిన లుక్తోఓ అభిమానులకు ఒకింత టెన్షన్ పెట్టారు. కానీ తాజాగా బయటకు వచ్చిన తన లుక్‌తో మాత్రం అందరికీ షాకిచ్చారని అంటున్నారు. అప్పటికీ, ఇప్పటికీ చాలా స్లిమ్‌గా ట్రిమ్‌గా లుక్‌తో కన్పించి ఆశ్చర్యపరిచారు.. తక్కువ సమయంలో ఎలా మారగలిగారు అని అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తారక్ లేటెస్ట్ స్టన్నింగ్ లుక్ మంచి టాపిక్‌గా మారింది.



# రాజ్‌పుత్ యువరాణిగా

స్టార్ హీరోయిన్ సమంత ఇపుడు బాలీవుడ్‌లో బిజీగా ఉన్నారామె.. వరుసగా వెబ్‌సిరీస్‌లు చేస్తూనే మరోవైపు సినిమాలు చేస్తున్నారు.. వరుణ్‌ధావన్‌తో వెబ్‌సిరీస్ కోసం రెడీ అవుతున్నారు. రస్సో బ్రదర్స్ సెటాడెల్‌కు ఇది భారతీయ రీమేక్.. ఈసినిమా కోసం ఆమె మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ పొందుతున్నారుకూడ.. అదేవిధంగా ఆమె తొలి హిందీ మూవీ షూటింగ్‌ను ప్రారంభించినట్టు తెలిసింది. అమర్ కౌశిక్ దర్శకత్వం వహిస్తున్న హారర్ మూవీ కోసం నటుడు ఆయుష్మాన్ ఖురానాతో కలిసి వర్క్‌షాప్‌లో పాల్గొంటున్నారు.. రాజస్తాన్ నేపథ్యంలో మరో జానపద కథ ఆధారంగా ఈచిత్రం రూపొందుతుందని, సామ్ ఇందులో ఆమె రాజ్‌పుత్ యువరాణిగా అలాగే ప్రేతాత్మగా నటిస్తుందని టాక్ విన్పిస్తోంది. పూర్తి వివరాలకోసం మరికొద్ది వెయిట్ చేయాల్సిందే మరి..

# మెగా హీరోల పిక్ వైరల్!

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌తాజాగా తన 51వ పుట్టిన రోజును జరుపుకున్న సందర్భంగా సినీ,రాజకీయ ప్రముఖులు నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే.. కాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా తన బాబాయ్ పవన్‌కల్యాణ్‌కు పుట్టినరోజు



శుభాకాంక్షలు కూడ తెలిపారు.. 'నా మార్గదర్శక శక్తి, మా పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బాబాయికి జన్మదిన శుభాకాంక్షలు అంటూ తెలిపారు అలాగే చరణ్, పవన్ కళ్యాణ్, వైష్ణవ్‌తేజ్ కలిసి ఉన్న అందమైన ఫొటోను ఆయన షేర్‌చేశారు. ఈ ముగ్గురూ కలిసి ఉన్న ఫొటో తాజాగా వైరల్ అయి కూర్చుంది.. అభిమానులకు

# సూపర్‌స్టార్ ట్వీట్‌కు సూపర్ స్పందన

సూపర్‌స్టార్ మహేష్‌బాబు త్వరలో తన తదుపరి ప్రాజెక్టును త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నారు.. ఇదిలా ఉండగా నిత్యం తన సోషల్‌మీడియా అకౌంట్స్ ద్వారా ఎంతో యాక్టివ్‌గా ఉండే సూపర్‌స్టార్ తన సినిమాలు, ఫ్యామిలీ విషయాలను కూడ



అభిమానులతో పంచుకునేసంగతి తెలిసిందే. తాజాగా టాలీవుడ్ హీరో పవర్‌స్టార్ బర్త్‌డే సందర్భంగా ఆయనకు మహేష్ ప్రత్యేకంగా సోషల్‌మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. విశేషం ఏంటంటే.. పవన్‌నువిష్ చేస్తూ మహేష్ తన ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు 100కె లైక్స్ వచ్చిపడ్డాయి.. ట్విట్టర్‌తోపాటు పలు సోషల్‌మీడియా మాధ్యమాల్లో సూపర్‌స్టార్‌గా సూపర్‌క్రేజ్ ఉంది..

# 'మానవతా పరిమళం'కు అభినందన వెల్లువ

సీనియర్ జర్నలిస్టు, రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీత వాశిరాజు ప్రకాశం నిర్మించిన తొలిభారతీయ చిత్రం 'మానవతా పరిమళం'... ఇటీవలే తెలంగాణ రాష్ట్ర మంతా విడుదలై ఆబాలగోపాలాన్ని తన్మయులను చేసింది.. మనుషులందరూ ఒకటే, అందరిది ఒకటే కులం.. అనే పవిత్ర ఆశయంతో నిర్మాత వాశిరాజు సందేశాత్మకంతో, వ్యాపార అవసరాలకు అతీతంగా నిర్మించిన ఈచిత్రానికి సిఎం కెసిఆర్‌కు ఆయనకు కృతజ్ఞతలు చెబుతూ, అడుగడుగునా ప్రోత్సహించిన రాష్ట్రమ మంత్రి కొప్పుల ఈశ్వర్, మహమూద్ ఆలీ ఆత్మీయ ప్రోత్సాహం మరువలేనిదని, అలాగే



ఈచిత్రాన్ని ఆదరిస్తున్న తెలుగు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. ఒక దళిత కుటుంబంలో అనాథగా జన్మించిన ఒక పసిపాపకు, అగ్రశ్రేణి కులస్తులు చేరదీసి తమ సొంత కొడుకుగా పెంచి ఉన్నత విద్యలు చదివించి ఈసమాజం గర్వించేలా జిల్లా కలెక్టర్‌స్థాయికి తీసుకెళ్లటమే ఈ సంక్షిప్త చిత్రం కథాంశం.. కులమత బేధాలకు అతీతంగా నిర్మాత వాశిరాజు ఏభై సంవత్సతరాలు క్రితం కళావాచస్పతి కె.విశ్వనాద్ దర్శకత్వంలో తెలుగు నాట విజయం సాధించిన 'కాలం మారింది' ఇప్పటికీ మానవతా పరిమళాలను తెలుగింట వెదజల్లటం విశ్వనాథ్ ప్రతిభకు పుష్పాభిషేకం అన్నారు.. ఇలాంటి చిత్రాల నిర్మాత వాశిరాజుకు ఆర్థికంగా ప్రయోజనకరం కాకపోయినా అసంఖ్యాకమైన అవార్డులు తెచ్చిపెట్టాయి.. అదే నాకు ఆనందం,నా కృషికి ఫలిం అంటూ వాశిరాజు ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా జరిగిన అభినందన సభలో తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ, వాశిరాజును అభినందించారు..

# విజయ్ దేవరకొండ 'ఖుషి'



యువ సంచలన నటుడు విజయ్ దేవరకొండ తన తదుపరి చిత్రం 'ఖుషి' తిరిగి ప్రారంభించారు. ఈచిత్రానికి శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో స్టార్ హీరోయిన్ సమంత హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రం కొత్త షెడ్యూల్ ప్రారంభమైంది.. ఈ షెడ్యూల్‌లో లీడ్ పెయిర్‌పై కీలకమైన సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. జయరామ్, సచిన్‌ఖడేకర్, ఆలీ, వెన్నెల కిశోర్, రాహుల్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు.. మైత్రీ మూవీమేకర్స్ పతాకంతో 'హృదయం' ఫేం హిషామ్ అబ్దుల్ వాహబ్ ఈచిత్రానికి సౌండ్ ట్రాక్‌లను అందిస్తున్నారు.. ఈచిత్రం ఈఏడాది డిసెంబర్ 23న వివిధా భాషల్లో విడుదల కాబోతోంది.

# కెరీర్‌లో కలెక్షన్ల హోరు



యువహీరో నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటించిన చిత్రం కార్తికేయ 2.. కార్తికేయ చిత్రానికి ఇది సీక్వెల్‌గా వచ్చిన సంగతి తెలిసిందే .ఈచిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు.. ఈచిత్రం విడుదలైన బాక్సాఫీసు వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది.. ఈచిత్రంలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించింది.. ఈచిత్రం తెలుగు రాష్ట్రాల్లో మంచి వసూళ్లను రాబడుతోంది.. ఇదిలా ఉండగా, హిందీలో కూడ ఈచిత్రం భారీ విజయం అందుకుంది.. జిఎస్టీ మినహా తెలుగు రాష్ట్రాల్లో దాదాపు రూ.26 కోట్ల షేర్‌ను వసూలు చేసిందని తెలిపారు. మిస్టికల్ అడ్వంచర్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించాయి.. కాల భైరవ సంగీతం అందించిన ఈచిత్రంలో వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి కీలకపాత్రల్లో నటించారు.

# లుక్‌లో చిన్న ఛేంజ్?!



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ తాజా చిత్రం 'పుష్ప' పాన్‌ఇండియస్థాయిలో భారీగా రిలీజై సంచలన విజయాలను సృష్టించింది.. ఈచిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం పాన్‌ఇండియా స్థాయిలో సెన్సేషన్‌గా మారింది. తాజాగా పుష్పకు రెండో భాగంగా పుష్ప2 'పుష్ప ది రూల్'పై భారీ అంచనాలు ఏర్పడిన సంగతి విదితమే. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.. ఇపుడు బన్నీ లుక్‌పై లేటెస్ట్ ఇంట్రెస్టింగ్ టాక్ ఒకటి విన్పిసోతనంది.. ఈచిత్రంలో అల్లు అర్జున్ లుక్‌లో చిన్న ఛేంజ్ ఉంటుందని అంటున్నారు. పుష్పలో మాస్‌లుక్‌లో , గుబురు గడ్డంతో కన్పించిన పుష్పరాజ్ ఇపుడు కాస్త ట్రిమ్‌లో కన్పించను న్నారనే టాక్ విన్పిస్తోంది.. దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.. రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తోంది.




# 'బనారస్' రిలీజ్ డేట్

కర్ణాటక శాసన సభకు నాలుగు పర్యాయాలు శాసన సభ్యుడిగా ఎన్నికైన జమీర్ అహ్మద్ కుమారుడు జైద్ ఖాన్ , బెల్ బాటమ్ ఫేం జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్‌ఇండియా ప్రాజెక్టు బనారస్‌తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు... బనారస్ సిటీ (వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా రూపొందింది.. ఈచిత్రంలో సోనాల్ మోంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలకరాజ్ బల్లాల్ నిర్మిస్తున్న ఈ సినిమా వినాయక చవితి సందర్భంగా విడుదల తేదీని ప్రకటించారు. నవంబర్ 4న తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు..



# ప్రేక్షకులకు ధన్యవాదాలు

గౌతమ్ కృష్ణ, పూజిత పొన్నాడ జంటగా జికె ఫిలిం ఫ్యాక్టరీ, మనోజ్ ఆర్ట్‌క్రియేషన్స్ బ్యానర్లపై గౌతమ్ కృష్ణను దర్శకుడిగా తెరకెక్కిన యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఆకాశ వీధుల్లో. మనోజ్ డిజె, డాక్టర్ మణికంఠ నిర్మించారు. సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఘన విజయం అందుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది.. గౌతమ్‌కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రంపై మంచి రివ్యూలు, మౌత్ టాక్ వస్తోందన్నారు. తప్పకుండా థియేటర్లలోనే చూడండి అని అన్నారు. మంచి లవ్‌స్టోరీ , ఫ్యామిలీ డ్రామా, అని ఎమోషన్స్ అద్భుతంగా పండా యని అన్నారు.. సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని అన్నారు.. తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో కూడ విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు.. త్వరలో ఆ డేట్‌ను ప్రకటిస్తామన్నారు. పూజితా పొన్నాడ మాట్లాడుతూ, సినిమాకు చాలా పాజిటివ్ స్పందన వస్తోందన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు.



# 'కంచర్ల' ప్రారంభం

ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై కె.అచ్యుతరావు సమర్పణలో ఉపేంద్ర హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం కంచర్ల.. ఈచిత్రానికి రెడ్డెం యాదకుమార్ దర్శకత్వం వహించారు.. మీనాక్షి జైస్వాల్, ప్రణీత హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమం వైజాగ్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో గ్రాండ్‌గా జరిగింది. ఈ చిత్రంలో బహుబలి ప్రభాకర్ ప్రత్యేక పాత్రలో నటిస్తున్నారు.. ఈ సందర్భంగా హీరో ఉపేంద్ర, హీరోయిన్లపై తొలి షాట్‌ను దర్శకుడు రెడ్డెం యాద కుమార్ చిత్రీకరించగా, సమర్పకుడు కె.అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు.. వినూత్న కథాంశంతో ఈచిత్రం రాబోతోందన్నారు.. అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు.



# చెన్నైలో సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్ నెలకొల్పాలి

### రాష్ట్ర ప్రభుత్వ వినతిని పునరుద్ఘాటించిన సిఎం ఎంకె స్టాలిన్



**చెన్నై, సెప్టెంబరు 4:** సుప్రీంకోర్టు ప్రాంతీయ బెంచ్‌ను చెన్నైలో ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆదివారం మళ్లీ పునరుద్ఘాటించారు. అలాగే మద్రాస్ హైకోర్టులో అధికార భాషగా తమిళభాషను అనుమతించాలన్నారు. న్యాయమూర్తుల నియామకంలో అన్నివర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన పట్టుబట్టారు. చెన్నైలో సబార్డినేట్ కోర్టుల కోసం నిర్మించనున్న బహుళ అంతస్తుల భవన సముదాయ శిలాఫలకాన్ని మద్రాసు హైకోర్టు ఆవరణలో ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవిష్కరించిన తర్వాత ప్రసంగించారు. తన ప్రసంగంలో రాష్ట్రప్రభుత్వం మూడు వినతులను ఆయన కోర్టు ముందుంచారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు జడ్జిలు సంజయ్ కిషన్‌కౌల్, ఇందిరా బెనర్జీ, వి.రామసుబ్ర మణి యన్, ఎంఎం సుందరేష్, మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ మునీశ్వర్‌నాథ్ భండారి పాల్గొన్నారు. వీరితోపాటుగా మద్రాస్ హైకోర్టు జడ్జి టి.రాజా, మంత్రులు ఇవి వేలు, ఎస్.రఘుపతి, చీఫ్ సెక్రెటరీ వి.ఇరాయ్ అంబు, అడ్వొకేట్ జనరల్ ఆర్.షణ్ముగసుం దరం కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైకోర్టు కోసం పునర్నిర్మించిన పురాతన లా కాలేజి వారసత్వ భవనాన్ని జస్టిస్ కౌల్ ప్రారంభించారు. ఇదిలా ఉండగా నిర్మాణం చేపట్టనున్న బహుళ అంతస్తుల కోర్టు సముదాయం అందు బాటులోకి వస్తే ఇటు అడ్వొకేట్లతోపాటు ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ముఖ్య మంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు. ఇదిలా ఉండగా జస్టిస్ కౌల్ ప్రసంగిస్తూ తాను మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించిన కాలాన్ని గుర్తు చేసుకున్నారు. న్యాయవ్యవస్థలో న్యాయ మూర్తులు, అడ్వొకేట్లు సాఫ్ట్‌వేర్ వంటి వారైతే కోర్టుల్లోని మౌలిక సదుపాయాలు హార్డ్‌వేర్ వంటివని ఆయన అన్నారు. కానీ, కోర్టుల్లో పోగుపడిన కేసులను తగ్గించడా నికి నామమాత్రంగా ఉన్న జడ్జిల వల్ల పెద్దగా ఉపయోగం ఉండదని, అయితే కేసుల పరిష్కారంలో నాణ్యమైన తీర్పులు రావాల్సిన అవసరం ఉందని జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్ అన్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ బెనర్జీ, జస్టిస్ రామసుబ్రమణియన్ మాట్లాడుతూ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మరో న్యాయమూర్తి మాట్లా డుతూ కేసుల పరిష్కారంలో వేగంపెంచాల్సిన అవసరమున్నదన్నారు. రాష్ట్రప్రభుత్వ సహకారంతో హైకోర్టు చీఫ్ జస్టిస్ భండారి ధన్యవాదాలు తెలిపారు. చెన్నైలో సుప్రీం కోర్టు ప్రాంతీయ బెంచ్‌ను నెలకొల్పినట్లయితే పునర్నిర్మితమైన మద్రాస్ లా కాలేజీ పురాతన భవన సమూదాయం మరింతగా ఉపయోగపడుతుందన్నారు.

## పారిశ్రామిక ప్రపంచానికి తీరనిలోటు


### మిస్త్రీ అకాలమృతిపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** టాటాసన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ అకాలమరణంపై పలువురు రాజకీయ, పారిశ్రామికరంగాల ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. రోడ్డుప్రమాదంలో ఆయన మృతిచెందడంపట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ మిస్త్రీ కుటుం బసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేసారు. మిస్త్రీమరణంపట్ల టాటాసన్స్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు. పిన్నవయసులోనే ఆయన దుర్మరణం అత్యంత విషాదకరమన్నారు. ప్రధానిమోడీ తన సంతాప సందేశంలో సైరస్ మిస్త్రీ అకాలమరణం షాక్‌కి గురిచేసిందని, భారతదేశ ఆర్థిక పరాక్రమాన్ని విశ్వసించే మంచి బిజినెస్ లీడర్‌అని ఆయన మరణం వాణిజ్య,పారిశ్రామిక ప్రపంచానికి తీరనిలోటు అన్నారు. మిస్త్రీ కుటుంబం స్నేహితులకు ప్రగాఢ సానుభూతి అని ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తన సందేశంలో వెల్లడించారు. ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన సంతాపసందేశంలో దేశ అభివృద్ధికి గణనీయమైన సహకారం అందించిన వ్యాపారవేత్తల్లో సైరస్‌మిస్త్రీ ఒకరని ఆయన కుటుంబసభ్యులు స్నేహితులు అభిమానులకు హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. మిస్త్రీ రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందారన్న వార్త తెలుసి ఎంతో బాధపడ్డానని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ తన ప్రగాఢ సంతాపంసానుభూతిని తెలిపారు. ఆర్పీజి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ హర్ష్ గోయంకామాట్లాడుతూ మంచిమిత్రుడిని కోల్పోయామని పేర్కొన్నారు మిస్త్రీ దుర్మ రణం పాలవడంఎంతో బాధాకరమని కేంద్రఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## ఇద్దరు మహిళల ప్రకృతి విరుద్ధమైన వివాహం

### బంగ్లా, చెన్నై యువతులకు పెద్దల సమక్షంలో పెళ్లి



**చెన్నై, సెప్టెంబరు 4:** ప్రకృతి విరుద్ధంగా లింగప్రమేయం లేకుండా జరిగే లెస్బి యన్‌ల వివాహాల జోరు ఇటీవలి కాలంలో ఎక్కువయింది. ప్రేమించిన వారిని పెళ్లాడేందుకు తల్లితండ్రులతో పోరాడి వారిని ఒప్పించి ఒక్కటైన ఇలాంటి స్త్రీపురుష జంటలు చాలానే ఉన్నాయి. తాజాగా తమిళనాడుకు చెందిన ఓ యువతి బంగ్లాదేశ్‌లోని హిందూ కుటుంబానికి చెందిన యువతిని వివాహమాడింది. తమిళనాడు సాంప్రదాయ బ్రాహ్మణ వివాహపద్ధతిలో గతనెల 31న జరిగిన ఈ పెళ్లి విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. తమిళనాడులోని మధురైకి చెందిన సుబ్రమణి కుటుంబం కెనడాలోని కల్గరీలో స్థిరపడింది. ఆయన కుమార్తె సుభిక్ష సుబ్రహనికి బంగ్లాదేశ్ హిందూ కుటుంబానికి చెందిన టీనాదాస్‌తో ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. టీనా కుటుంబంకూడా కల్గరీలోనే ఉంటున్నది. 19 యేళ్లవయసు నుంచే సుభిక్ష ఈ విషయం తల్లితండ్రులకు చెప్పింది. టీనాను పెళ్లాడతానని స్పష్టం చేసినా వారు అంగీకరించలేదు. చివరకు ఆరేళ్ల పోరాటం తర్వాత ఇరు కుటుంబాల అంగీకారంతో చెన్నైలో గతనెల 31న వీరి వివాహంజరిగింది. తమిళ బ్రాహ్మణ పద్ధతిలో సుభిక్ష, టీనా దాస్ ఇద్దరు తమ తండ్రుల ఒడిలో కూర్చున్నారు. తర్వాత దండలు మార్చుకున్నారు. పెళ్లిచేసుకోవాలన్నది తమ కల అని నెరవేరుతున్నదని తాము అనుకోలేదని సుభిక్ష టీనాలు చెప్పుకొచ్చారు. 29ఏళ్ల సుభిక్ష డెలాయిట్‌లో చార్టర్డ్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. సుభిక్ష తల్లి పూర్ణ పుష్పకళ కల్గరీలో ప్లేస్కూలు నిర్వహిస్తున్నారు. 35 యేళ్ల టీనా లెస్బియన్. ఓ వ్యక్తిని పెళ్లిచేసుకున్న నాలుగేళ్ల తర్వాత ఆ బంధంనుంచి బయటకు వచ్చేసింది. టీనా కల్గరీలోని ఫుట్‌హిల్స్ మెడికల్ సెంటర్ పేషేంట్ కేర్ విభాగంలో పనిచేస్తోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 6,804, మృతులు 21

### దేశంలో మొత్తం బాధితులు4,44,53,957

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6804 కేసులు నమోదయ్యాయి.25 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,53,957కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38,73,430మంది కోలుకోగా52,536మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,991కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీరేటు) 98.69 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య81,03,649కి చేరగా,79,46,694మందివరకు కోలుకున్నారు. 1,48,261 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,60,118కి చేరింది.అందులో 66,79,373మంది కోలుకున్నారు. 70,850 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,54,146కి చేరింది.అందులో 40,08,698మంది కోలుకున్నారు.40,245మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,70,097కి చేరింది.అందులో 35,27,027మంది కోలుకున్నారు.38,036మంది మరణించారు.

# జమ్ముకాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్రహోదా ఇవ్వండి



### లెఫ్టినెంట్ గవర్నర్‌కాదు గవర్నర్ చాలు

### పార్టీ పేరును ప్రజలే నిర్ణయిస్తారు

### జమ్ములో మొట్టమొదటి ర్యాలీలో గులాంనబీ ఆజాద్

**జమ్ము, సెప్టెంబరు 4:** కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసిన అసమ్మతిగ్రూప్‌నాయకుడు గులాంనబీ ఆజాద్ జమ్ములో భారీ ఎత్తున నిర్వహించిన ర్యాలీతో కొత్తపార్టీని స్థాపించనున్నట్లు ప్రకటించారు. తన పార్టీపేరును జమ్ముకాశ్మీర్ రాష్ట్రప్రజలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్రహోదాతోపాటు భూమి,ఉపాధి జమ్ముకాశ్మీరీలకు మాత్రమే కేటాయించేందుకు పోరాటం జరుపుతామని ఆయన చెపుతున్నారు. ఇక్కడ జన్మించిన వారికే భూమి, ఉపాధి ఉండాలని ఆయన చెప్పారు. 2019 ఆగస్టు ఐదోతేదీనాటికి ముందున్న స్థాయికి తీసుకువచ్చేంతవరకూ పోరాటం చేస్తామని పాత జమ్ముకాశ్మీర్‌ను పునరుద్ధరిస్తామని చెపుతున్నారు. లెఫ్టినెంట్ గవర్నర్‌తో కూడిన అసెంబ్లీ మాకు అవసరం లేదని, కేవలం గవర్నర్ మాత్రమే ఉండాలన్నారు. అలాగే జమ్ముకాశ్మీర్‌లో ఉపాధి కొలువులకు బయటి వ్యక్తులను తాము కోరుకోవడంలేదని, బయటి వ్యక్తులు దరఖాస్తు చేస్తే స్థానికులకు ఉద్యోగాలు కొరవడతాయని ఆజాద్ జమ్ములో ప్రకటించారు. తన మొట్టమొదటి రాజకీయ ర్యాలీని జమ్ములో నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీలోని అన్ని పదవులు, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసిన అనంతరం ఆజాద్ ప్రాంతీయ పార్టీ స్థాపనకోసం జమ్ములో ప్రణాళికలు సిద్ధంచేసారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదాపై ఆజాద్ మాట్లాడుతూ డోగ్రారాజు మహారాజ హరిసింగ్ జమ్ముకాశ్మీర్ రాజ్యాంగాన్ని 1947లో రూపొందించిన భారత రాజ్యాంగం పరిధిలోనే రచించేందుకు తోడ్పాటు నిచ్చారన్నారు. అందరు భారత ప్రధానమంత్రులు కాంగ్రెస్సేతర ప్రధానులు జమ్ముకాశ్మీర్ రాజ్యాంగాన్ని ఆమోదించారని పార్లమెంటు ఉభయసభల ఆమోదం పొందిన తర్వాతనే అమలుకు వచ్చిందని, ఇపుడు ఆ రాజ్యాంగాన్ని విమర్శించేందుకు తానెవరినని ఆయన అన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రజల గౌరవం, హోదా, సమైక్యతకోసమే పోరాటంచేస్తానని ఆయన అన్నారు. ఇందుకోసం ప్రజల్లో ముందు విశ్వాసం పెంపొందింపచేయాలని, అంతేకాకుండా హిందూ ముస్లిం, క్రిస్టియన్‌లమధ్య పెచ్చుమీరిన విద్వేషాలను రూపుమాపి సోదరసమానత్వం నెలకొల్పేందుకు శక్తివంచనలేకుండా కృషి చేస్తాన్నారు. అన్ని మతాలకు చెందినప్రజలే తన గుండె చప్పుళ్లు అని అన్నారు. గంగాజముని సంస్కృతిని ప్రతిబింబించేవిధంగా తన పార్టీ పేరును ప్రజలే నిర్ణయిస్తారని, మౌల్వి ఉర్దు లేదా పండిట్ల సంస్కృతి లేదా హిందూస్థానీ భాషలన్నింటితోనూ సర్వమత సమానత్వాన్ని ప్రతిబింబించేదిగా ఉంటుందన్నారు. ముందు చదువరులైన నిరుద్యోగులు, తక్కువ చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధికోసం కృషిచేస్తామని చెప్పారు. జమ్ముకాశ్మీర్ పర్వతశ్రేణులను అత్యంత దగ్గరగా చూసిన నాయకుడిని అని బంగాస్, తోసైమాదన్ ప్రాంతాల్లో కనీసం ఒక కోటి మంది పర్యాటకుల రాకపోకలకు వీలుకల్పిస్తుందని, అయితే ముందుచూపుతో పర్యాటక రంగాన్ని వృద్ధిచేస్తే ఉపాదిపెరుగుతుందన్నారు. దశాబ్దాల తరబడి ఇక్కడి స్థానికులు కాంట్రాక్టు వేతనాలు అంటే నెలకు మూడువేల రూపాయలతోపనులుచేస్తున్నారని, ఈ వేతనంతో వారేమి తింటారు ఏం కట్టుకుంటారని ఆయన విస్తుపోయారు. ఇసుక తవ్వకాలు, మద్యంషాపుల లైసెన్సులు కూడా బయటి వ్యక్తులకే వెళ్లాయని, దీనివల్ల స్థానికుల కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. 250 వైన్‌షాపులు జమ్ములో ఉంటే అవన్నీ కూడా బయటివ్యక్తులే నిర్వహిస్తున్నారన్నారు. గ్రామీణప్రాంతాల్లో ఆసుపత్రుల నిర్మాణం జరగాలని, పట్టణప్రాంతాల్లో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులుండాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమాన ప్రాతిపదికన వైద్యఆరోగ్య వసతులు మెరుగుపడాలన్నారు. మానవహక్కుల అణిచివేతపరంగా అటు హిందువులు ఇటు ముస్లింలు రెండువర్గాలు ఎంతో సతమతం అయ్యాయని ఎవరైతే తిరిగి రావాలని భావిస్తున్నారో ఆ కాశ్మీరీ పండిట్లు మొత్తం రావచ్చని ఆయన అన్నారు. ఇటీవలి కాలంలో వారిపై జరుగుతున్న దాడులు హత్యలే వారిని భయాలకు గురిచేసాయన్నారు. తాను సిఎంగా ఉన్న కాలంలో పండిట్ల కోసం అనేక జిల్లాల్లో వసతులు కూడా ఏర్పాటుచేసామని, కాశ్మీరీ పండిట్లు పునరాగమనం కావాలని వారికి పూర్తి పునరావాసం కల్పించాలనే తాను కోరుతున్నట్లు తెలిపారు. 2019లో ప్రతిపక్ష నేతగాతాను లేకపోయి ఉంటే తనను కూడా అందరిలాగే అరెస్టుచేసి ఉండేవారన్నారు. అధికరణం రద్దు తర్వాత ప్రత్యేకహోదాకోసం అవిరళ కృషిచేసానని, తనను జమ్ము,శ్రీనగర్ ఎయిర్‌పోర్టుల్లోనే అడ్డుకుని రాష్ట్రానికి రానీయకుండా చేసారన్నారు. చివరకు తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని, అప్పుడే అనుమతి లభించిందన్నారు. ఎలాంటి రాజకీయాలుచేయవద్దని షరతులు విదించారన్నారు. తాను రాష్ట్రంలో పర్యటించి తన నివేదికను సుప్రీంకోర్టుకు అందచేసానన్నారు. తన సిద్ధాంతాలతో ఎప్పుడూ రాజీపడలేదని, ఇంది రాగాంధీతో కలిసి గతంలో జైలుకుకూడా వెళ్లినవాడినని ఆజాద్ చెప్పారు. ఈరోజుల్లో అరెస్టయిన కాంగ్రెస్‌నాయకులు గంటల్లోనే విడుదల యిపోతున్నారన్నారు. పార్టీకోసం గ్రామీణ భారత్‌లో ఎన్నో రాత్రిళ్లు గడిపానన్నారు. రాహుల్ గాంధీగురించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కంప్యూటర్లు, ట్వీట్లు, ఎస్సెమ్మెస్‌లతో పుట్టింది కాదని, వాట్సాప్‌పై తన పట్ల చెడుసమాచారం వ్యాప్తిలోకి వచ్చిందని, కాంగ్రెస్‌పార్టీని ట్వీట్లతోనే జీవించమనండి, నేను మాత్రం సామాన్య నిరుపేద ప్రజలమధ్య క్షేత్ర స్థాయిలో ఉంటానని ఆజాద్ చలోక్తులు విసిరారు. రెండున్నరేళ్లపాటు జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన తాను అభివృద్ధిని వేగవంతంచేసానన్నారు. బ్రిటన్‌లో కూడా జరగని విధంగా ప్రాజెక్టులు పూర్తిచేసానన్నారు. తన ముఖ్యమంత్రికాలం కేవలం గెస్ట్ అపియరెన్స్‌గా ఉందని అయినా కూడా తాను అభివృద్ధిని వేగవంతంచేసానన్నారు. అతిపెద్ద తులిప్ గార్డెన్ నిర్మాణం, ఎనిమిదినెలల్లోనే హజ్ హౌస్, యాత్రినివాస్ మూడునెలలు, జమ్ముకాశ్మీర్ అసెంబ్లీ కాంప్లెక్స్‌ను 11నెలల్లోనే పూర్తిచేసానన్నారు. జమ్ములో మొట్టమొదటి గోల్ఫ్ కోర్సును ఏర్పాటు చేసానని, జమ్ములో ఒక సరస్సును నిర్మించాలనుకున్నానని, అది ఒక్కటే సాధ్యం కాలేదన్నారు. గడచిన రెండువారాలుగా తన వెంట నడిచిన స్థానిక నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వెనువెంటనే రాజీనామాలు చేసి నావెంట వస్తున్నట్లు చెప్పారని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని ఆజాద్ చెప్పారు. జమ్ములో నాలుగురోజుల పర్యటనలో ఆజాద్ చెనాబ్ లోయ, కాశ్మీర్‌లోయల్లో కూడా పర్యటించనున్నట్లు ప్రకటించారు.

# ఇండోపసిఫిక్ ప్రాంతంలో శాంతిసుస్థిరత భారత్ లక్ష్యం



### మంగోలియా, జపాన్‌లో ఐదురోజుల రక్షణమంత్రి పర్యటన

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 4:** రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఐదురోజులపర్యటనకుగాను మంగోలియా, జపాన్ దేశాల్లోపర్యటించనున్నారు. సోమవారంనుంచి ఆయన ఈ రెండుదేశాల్లో వ్యూహాత్మక రక్షణ సంబంధాల బలోపేతం అంశాలకు సంబంధించి ఇరుదేశాల అధినేతలతో చర్చోలుజరుపుతారు. ప్రాంతీయ రక్షణ వలయాన్ని మరింత కట్టుదిట్టంచేసుకునేందుకువీలుగా ఇటీవలికాలంలో ఎదురయిన భౌగోళిక ఉద్రిక్తతలను శక్తివంతంగా కట్టడిచేసుకునేందుకు ఈదేశాలతో రక్షణరంగ భాగస్వామ్యం కూడా పెంపొందిం చేందుకు ఈ పర్యటన దోహదంచేస్తుంతా. ఐదునుంచి ఏడోతేదీవరకూ మంగోలియాలో పర్యటిస్తారు. తూర్పు ఆసియా దేశంలో మొట్టమొదటిసారి భారత రక్షణమంత్రి పర్యటన జరుపుతున్నారు. జపాన్‌లో అయితే రాజ్‌నాథ్‌తోపాటు విదేశాంగమంత్రి జైశంకర్ కూడా పాల్గొంటారు. వారి జపాన్ రక్షణ, విదేశాంగ మంత్రులతో భేటీ అవుతారు. ఉభయులమధ్య విదేశీ, రక్షణ మంత్రిత్వశాఖలపరంగా చర్చలుంటాయని ఆదివారం సంబంధిత శాఖల ప్రతినిధులు వెల్లడించారు. మంగోలియా నుంచి జపాన్‌కు రెండు రోజులపర్యటననిమిత్తం ఈనెల8, తొమ్మిది తేదీల్లో అక్కడకు వెళతారు. జపాన్ ప్రధాన మంత్రి ఫుమియో కిషిడా భారత్ పర్యటించిన ఐదునెలల తర్వాత ఈ చర్చలు జరుగుతున్నాయి. న్యూఢిల్లీలో జరిగిన సదస్సులో కిషిడా 3.20 లక్షలకోట్ల పెట్టుబడులను భారత్‌లో వచ్చే ఐదేళ్లలో వృద్ధిచేస్తామని ప్రకటించారు. రక్షణ,భద్రతపరంగారెండువైపులా పరస్పర సహకారం అందించుకోవడం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లోనే ఈ రెండు అంశాలపై కీలక చర్చలుంటాయి. జపాన్ ప్రతినిధిబృందానికి యోషిమాసా హయాషి, రక్షణమంత్రి యాసుకాజు హమాడాలు నేతృత్వం వహిస్తారు. టుప్లస్‌టు చర్చలు జపాన్‌తో 2019లోనే ప్రారంభించారు. వాస్తవానికి ఈ టుప్లస్‌టు చర్చల విధానం కొన్ని ఎంపికచేసిన దేశాలతో భారత్ నిర్వహిస్తోంది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, రష్యాలతో ఇప్పటికే నిర్వహించింది. మంగోలియాతో భారత్ రక్షణరంగ భద్రత సంబంధాలు మరింతగా మెరుగుపడుతున్నాయి. ఇండోపసిఫిక్‌ప్రాంతంలో చైనా దూకుడును కట్టడిచేసేందుకు ఈ తూర్పు ఆసియా దేశాలతో భారత్ సంప్రదింపులను వేగవంతంచేసింది. ఇండో పసిఫిక్‌ప్రాంతంలో ఈరెండు దేశాలు శాంతి సామరస్య వాతావరణం కోరుకుంటున్నాయని రక్షణశాఖ వెల్లడించింది. 2015 మేనెలలోనే ప్రధాన మోడీ మంగోలియాలో పర్యటించారు. రెండుదేశాల మధ్య సంబంధాలు మరింతబలపడేందుకు ఈపర్యటన దోహదంచేసింది. మౌలికవనరుల వృద్ధికి మంగోలియాకు వందకోట్ల డాలర్ల ఎల్‌ఓసిని మంజూరు చేసారు. మంగోలియాభారత్ సంయుక్త మిలిటరీ కవాతులు కూడా జరిగాయి. నోమడిక్ ఎలిఫెంట్ పేరిట సాలీనా నిర్వహించేందుకు నిర్ణయించారు. రెండు పర్యాయాలు ఈ కవాతులు ఉలాన్‌బాటర్‌లోను, 2019 అక్టోబరులో హిమాచల్‌ప్రదేశ్‌లోను జరిగాయి.

# మేఘాలయ ఎండిఎ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తాం

### కోన్రాడ్ సంగ్మా సర్కారుకు బిజెపి హెచ్చరిక


**షిల్లాంగ్, సెప్టెంబరు 4:** మేఘాలయలో ప్రస్తుతం అధికారంలో ఉన్న మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ నుంచి బైటకు వచ్చేస్తామని బిజెపి హెచ్చరించింది. రాష్ట్రంలో అవినీతిపెచ్చుమీరిందని, అక్రమ కార్యకలాపాలు మరింతగాపెరిగాయని కోన్రాడ్‌సంగ్మా ఆధ్వర్యంలోని ఎండిఎ నుంచి వైదొలగక తప్పదని బిజెపినేతలు ప్రకటించారు. బిజెపిలో ఉన్న ఇద్దరితో ఎండిఎకు ప్రస్తుతం 46 మంది ఎమ్మెల్యేలున్నారు. 60 మంది ఎమ్మెల్యేలున్న మేఘాలయ అసెంబ్లీలో సగానికిపైగా ఎమ్మెల్యేలు సంగ్మాకు చెందిన ఎన్‌పిపికి చెందినవారే ఉన్నారు. ఒకనెలరోజుల్లోపే మేం మద్దతును ఉపసంహరించుకుంటామని, మా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డాతో ఇప్పటికే చర్చలుజరిపామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు, మేఘాలయ ఇన్‌ఛార్జి ఎం చూబా ఆవ్ వెల్లడించారు. ఇప్పటికే ఎండిఎ ప్రభుత్వం అవినీతి, అక్రమ కార్యకలాపాలవివరాలను సేకరించామని, ఎన్నో ఫిర్యాదులు అందాయని, అయితే ఆధారాలు సాక్ష్యం అవసరమని ఉపేక్షించినట్లు తెలిపారు. పత్రసహిత ఆధారాలు రాగానే ఇడి, సిబిఐలకు అప్పగిస్తామని చెప్పారు. ఎన్‌పిపి ప్రభుత్వం బిజెపి దయతోనే ప్రభుత్వాన్ని కొనసాగిస్తోందన్నారు. మేఘాలయలో ఎండిఎ ప్రభుత్వానికి బిజెపి హెచ్చరికలు కొత్తేమీకాదు. 2020 సెప్టెంబరులో కూడా రాష్ట్రపార్టీ అధ్యక్షుడు ఎర్నెస్ట్ మావ్రీ ఇదేవిధంగా హెచ్చరించారు. ఎన్‌పిపి భారీ ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడుతోందని, బొగ్గుగనుల పరంగా అవినీతిపెరిగిందన్నారు.అయితే బిజెపిపార్టీనాయకుల్లోనే కొందరు ఈసారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, ఆరునెలలోపే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు బెర్నార్డ్ ఎన్ మారక్ ఒకవ్యభిచార గృహం నడుపుతున్నారన్న ఆరోపణలపై తురా పట్టణంలోని ఫామ్ హౌస్‌లో అరెస్టుచేసారు. గారో హిల్స్‌కు కీలక కేంద్రం అయిన తురా ప్రాంతం సంగ్మాకు అత్యంత ప్రాధాన్యతకలిగింది. ఈప్రాంతంపై మారక్ కన్నేయడంతో ఆయనపై దాడులుజరిగినట్లు చెపుతారు. కోర్టు తీర్పురాగానే మారక్‌పై నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సీనియర్‌ఎన్‌పిపి నాయకుడు మేఘాలయ డిప్యూటిసిఎం ప్రస్టోన్ టిన్సాంగ్ బిజెపి హెచ్చరికలను కొట్టివేసారు. ఏంజరుగుతుందో మేమూ చూస్తాం అని అన్నారు. ఎలాంటి ఎన్నికల ముందస్తు పొత్తులకు వెళ్లకూడదన్న పార్టీ సాంప్రదాయాన్నే కొనసాగించనున్నట్లు డిప్యూటిసిఎం ప్రకటించారు.



### చేపలవ్యాపారి ఇంట్లో 1.40 కోట్లనగదు: స్వాధీనంచేసుకున్న సిఐడి అధికారులు

**కోల్‌కత్తా, సెప్టెంబరు 4:** దేశవ్యాప్తంగా కేంద్ర దర్యాప్తుసంస్థలు ఓవైపు, రాష్ట్రా ల్లోని అవినీతినిరోధక శాఖల దాడులు ముమ్మరం అయ్యాయి. ఆదివారం పశ్చిమబెంగాల్‌లోని మాల్డాజిల్లాలోని ఒక చేపల వ్యాపారి నివాసంలో సోదాలు నిర్వహిస్తే సుమారు 1.40కోట్ల నగదు గుర్తించి మొత్తం స్వాధీనంచేసుకున్నారు. మాల్దా జిల్లా గజోల్‌లోని ఘక్సోల్‌లోని జైప్రకాష్ ఇంట్లో రహస్యంగా భారీ మొత్తంలో అక్రమ నగదు దాచినట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో ఒక కోటి 39 లక్షల మూడువేల నగదు బయట పడింది. మొత్తం సొమ్ము, నిందితుడిని విచారణకోసం గజోల్‌పోలీస్‌స్టేషన్‌కు తర లించారు. నిందితులను సోమవారం కోర్టుకు హాజరుపరుస్తామని సిఐడి అధికారులు తెలిపారు.

# ఎనిమిదేళ్లలో ప్రపంచంలోనే మూడో ఆర్థికవ్యవస్థగా భారత్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఆర్థికవృద్ధిపరంగా భారత్ బ్రిటన్‌ను వెనక్కినెట్టి ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా ఎదిగింది. ఈక్రమంలోనే భారత్ 2030 నాటికి ప్రపంచంలోమూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించడం ఖాయమని నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ ఆర్థికశక్తుల సూచీలో భారత్ వేగంగా కదులుతోందని మాజీ ముఖ్య ఆర్థిక సలహా దారు అరవింద్ విర్మానీ వెల్లడించారు. ప్రస్తుతం నెలకొంటున్న ఒరవడి అత్యంత కీలకమైనదని వివిధరరంగాలను ప్రభా వితంచేస్తుందని, విదేశీ విధానాలు వివిధ దేశాలతో మన దౌత్యవిధానం ప్రభావితంచేస్తుందన్నారు. గడచిన 20నుంచి 30 ఏళ్లుగా మనం చైనాకంటే ఎంతో వెనుకబడి ఉన్నామో ప్రజలు గమనించారని, ఇప్పటి వరకూ ఉన్న ఆలోచనా విధానాన్ని ఈ అంచం తప్పకుండా మారు స్తుందని విర్మానీ అన్నారు. అభివృద్ధిచెందుతున్న దేశాల పరిశోధన సమాచారవ్యవస్థ కేంద్రం (ఆర్‌ఐస్) డైరెక్టర్ సచిన్ చతుర్వేది మాట్లా డుతూ ఆర్థికాభివృద్ధి అంశంలో మనం బ్రిటన్‌ను అధిగమించడం కొత్తేమీ కాదని, 2019లోనే బ్రిటన్‌ను భారత్ వెనక్కి నెట్టిందన్నారు. మనం మూలధన వ్యయంపైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నామని రెవెన్యూ వ్యయాలను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ద్రవ్యోల్బణం అదుపునకు ఆర్‌బిఐ చేపడుతున్న వ్యూహాత్మక విధానాలు ఆర్థిక వ్యవస్థ ఎంతో సమతుల్య వాతావరణంలో కొనసాగేం దుకు దోహదపడుతున్నాయని, అందుకు తగ్గట్లే మెరుగైన ఫలితాలుకూడా వస్తున్నాయని సచిన్ చతుర్వేది వివరించారు. ప్రముఖ ఆర్థికవేత్త చరణ్‌సింగ్ స్పందిస్తూ ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధిచెందున్న ఆర్థిక వ్యవ స్థ భారత్ అని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) కూడా ఎప్పటినుంచో చెపుతోందన్నారు. ద్రవ్యోల్బణం దాదాపుగా నియంత్రణలో ఉందని అన్నారు. మిగిలిన ప్రపంచంఆర్థికంగా కుదేలైన పరిస్థితుల్లోనూ భారత్ ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందని చరణ్‌సింగ్ వివరించారు. దశాబ్దకాలం కిందటప్రపంచం బలమైన ఆర్థిక వ్యవస్థలజాబితాలో భారత్ 11వ స్థానంలో ఉంటే బ్రిటన్ ఐదోస్థానంలో ఉండేదని, వేగంగా వృద్ధిచెందిన భారత్ 854 బిలియన్ డాలర్ల సంపదతో ఇపుడు ఐదోస్థానానికి చేరిందని ఐఎంఎఫ్ వెల్లడించిన కొత్తజాబితాలో అమెరికా, చైనా, జపాన్ జర్మనీ తొలి నాలుగుస్థానాల్లో ఉన్నట్లు తేలిం దన్నారు.

# నేడు అసెంబ్లీలో జార్ఖండ్ సిఎం విశ్వాసపరీక్ష

**రాంచి, సెప్టెంబరు 4:** జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అసెంబ్లీలో విశ్వాసపరీక్షకు సిద్ధం అవుతున్నారు. ఆదివారం ఇందుకు సంబంధించిన జెఎంఎం శాసనసభా పక్ష సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి మిత్రపక్షాల ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. జార్ఖండ్ సిఎంగా కొనసాగేందుకు అనువుగా ఎమ్మెల్యేగా అనర్హత వేటునుంచి తప్పించుకునేందుకువీలుగా అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించి బలనిరూపణ చేసుకునేందుకు సోరెన్ నిర్ణయించారు. అసెంబ్లీ సచివాలయంనుంచి ఎమ్మెల్యేందరికీ వెళ్లిన లేఖలను పరిగణనలోనికి తీసుకుంటే తన మెజార్టీ నిరూపణ కోసం సోరెన్ బలపరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. విపక్ష బిజెపి కూడా తన శాసనసభా పక్ష సమావేశం నిర్వహించి తన వ్యూహానికి పదునుపెడుతోంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఆలంగిర్ ఆలమ్ మాట్లాడుతూ జార్ఖండ్‌లో ఒకవిధమైన అనిశ్చితి నెలకొన్నదని, మా ప్రతినిధి బృందం గవర్నర్‌ను కలిసి మీ కార్యాలయం నుంచే లీకులు వెళుతున్నాయని చెప్పామన్నారు. అంతేకాకుండా ఒకటి రెండురోజుల్లోనే ఈ వ్యవహారంపై స్పష్టత ఇస్తామని చెప్పారు. అయినా ఇప్పటివరకూ ఏమీ వెల్లడి కాలేదన్నారు.

## 61 కోట్లు దాటేసిన ప్రపంచ కరోనా కేసులు

### 65.03 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, సెప్టెంబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. రోజురోజుకూ లక్షల్లోనే కొత్తకేసులు నమోదవుతుండటం గమనార్హం. ప్రతి పదిలక్షల జనాభాలో 78,271 మందికి వైరస్‌సోకుతుంటే 834 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 61.01 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.03 లక్షలమంది చనిపోయారు. మరో 42,421 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.66 కోట్లకుపైగా నమోదుకాగా 1.69 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.22 కోట్లమందికి కరోనాసోకి 19.04 లక్షలమంది చనిపోయారు. మరో 9105 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.46 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.26 లక్షలమంది చనిపోయారు. మరో 9193 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.22లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.47కోట్లమందికి కరోనాసోకి 14.69 లక్షలమంది చనిపోయారు. మరో 12,457మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 67.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో 6.37 కోట్లమందికి కరోనాసోకి 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,503 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.59 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లవరకూ ఉన్నాయి. మరో 4.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్ తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లమందికి కరోనాసోకి 19,627 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూఉంటే మరో1,94,543మందిఇప్పటికీఐసియుల్లో కొనసాగుతున్నారు.



ఆదివారం ఉదయం సర్వాలంకృతుడై చిన్నశేషవాహనంపై ఊరేగుతున్న విఘ్ననాధుడు

## శేషవాహనంపై శివపుత్రుని చిద్విలాసం

**కాణిపాకం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి ఉదయం చిన్న శేషవాహనంపై, రాత్రి బంగారు పెద్ద శేషవాహనంపై అధిరోహించి కాణిపాకం గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను అభయహస్తమిచ్చారు. ఈకార్యమ్రానికి కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టయిండ్లు, మిట్ట ఇండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె గ్రామాదుల కమ్మవ ఒశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు.

ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా ఆలయ ఛైర్మన్ ఎ.మో హన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ది బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామివారికి శత కలశ క్షీరాభిషేకం నిర్వహించారు. అలాగే రాత్రి అలంకార మండపంలో మరో మారు అర్చక స్వాముల ప్రత్యేకపూజలందుకున్న అనంతరం సిద్ది బుద్ధి సమేతుడైన గణనాధుడు మిరమిట్లు గొలిపే రీతిలో అలంకరించిన బంగారు పెద్దశేషవాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందుచేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలంరించాయి. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఆలయ ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యా సాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమా ధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండ పాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

**చిన్నశేషవాహనంపై శివపుత్రుని చిద్విలాసం:** కాణిపాకం దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం సర్వాలాంకృతుడైన స్వామివారు ఉభయదేవేరులతో కలసి చిన్నశేషవాహనంపై అధిరోహించి భక్తులను అభయ హస్తమిచ్చారు. ఉదయం ఉభయదారులు వరుస ఉభయం తీసుకురాగా ఆలయ అర్చకులు స్వామి వారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలను నిర్వహించి శోభాయమానంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అర్చకులు వేద పండితుల మంత్రఘోష నడుమ ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే సిద్ధి, బుద్ధి సమేత గణనాధుడు చిన్నశేషవాహనంపై అధిరోహించి మంగళవాయిద్యాల నడుమ గ్రామపురవీ ధుల గుండా ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహ న్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, ఏసీ కస్తూరి, ఏఈఓలు విద్యా సాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమా ధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదం డపాణి, శ్రీనివాస్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, రమేష్, ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## 8 నుంచి పద్మావతీ అమ్మవారి పవిత్రోత్సవాలు



**తిరుచానూరు,సెప్టెంబరు 4 ప్రభాతవార్త:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయంలో ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరగ నున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా 7వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్స ంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరగనున్నాయి. ఆలయంలో భక్తుల వల్ల కానీ,సిబ్బంది వల్ల కానీ తెలయక దోషాలు జరిగితే..వాటి వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాది మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. 8వ తేదీ పవిత్ర ప్రతిష్ట,9వ తేదీన పవిత్ర సమర్పణ,10వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఇందులో పాల్గొనే గృహస్తులు 750 రూ॥లు చెల్లించి మూడు రోజుల పాటు సేవలలో పాల్గొనవచ్చు. గృహస్తులకు 2 లడ్డూలు,2 వడలు బహుమానంగా అందచేస్తారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకుని 6వ తేదీ మంగళవారం కోయిల్ ఆల్వార్ తిరుమంజనం కారణంగా కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవలను, అలాగే 7వ తేదీ అంకురార్పణ సందర్భంగా అష్టోత్తర శతకళశాభిషేకం, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవలను రద్దు చేశారు. 8వ తేదీ పవిత్రోత్సవాల్లో మొదటి రోజు తిరుప్పావడ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 9వ తేదీ అభిషేకానంతర దర్శనం, బ్రేక్ దర్శనం, లక్ష్మీపూజ, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవ, 10వ తేదీ ఉదయం సామవేద పుష్పాంజలి, బ్రేక్ దర్శనం, కళ్యాణోత్సవం, ఊంజల్‌సేవలను టిటిడి రద్దు చేసింది.



జనవిజ్ఞాన వేదిక ప్లీనంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

## జెవివి నూతన అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల కమిటీ ఎన్నిక

**అనంతపురం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త బ్యూరో:** స్థానిక రాజేంద్ర నగర్ పాలక ఉన్నత పాఠశాల, అనంతపురంలో జనవిజ్ఞాన వేదిక ఉమ్మడి అనంతపురం జిల్లా ప్లీనం జరిగింది. ముందుగా జాతీయ జెండా, జనవిజ్ఞాన వేదిక జెండాలను ఆవిష్కరించుకుని, అనంతరం 10:30 గంటలకు ప్లీనం ప్రారంభించారు. ఈ ప్లీనంకు జిల్లా అధ్యక్షులు ఎస్. భాస్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర గౌరవాధ్యక్షులు ప్రొ.ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభ ఉపన్యాసం చేస్తూ అనంతపురం ఉమ్మడి జిల్లా కమిటీ నిర్వహిస్తోన్న ప్లీనం సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ సమావేశం సక్రమంగా ముందుకెళ్లాలంటే ప్రజల్లో సైన్స్ భావాలు, శాస్త్రీయ దృక్పథం పట్ల చైతన్యవంతుల్ని చేయాలని, అందుకు రెండు జిల్లా కమిటీలు (నూతనంగా ఎన్నుకోబోయే ) ఎంతో కృషి చేయాలని ప్రతినిధులందరినీ కోరారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా పాల్గొన్న డా.గేయానంద్ (మాజీ ఎమ్మెల్సీ) మాట్లాడుతూ.. జేవివి ఒక సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలను నెమరు వేసుకుని,రాబోయే సంవ్సతరాల కాలమంతా స్థానిక సమస్యల మీద భవిష్యత్‌లో దృష్టి సారించాలని అందుకు తగిన కార్యక్రమాలను రూపొందించుకుని జయప్రదం చేయాలని, ముఖ్యంగా నూతన విద్యావిధానం, జిల్లా అభివృద్ధి, ఆరోగ్య, మూఢనమ్మకాలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకునే అంశాల మీద దృష్టి సారించాలని కోరారు. సభలో ఇంకా జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.రంగన్న, రాష్ట్ర కార్యదర్శి మహేంద్రరెడ్డి, రాష్ట్ర కమిటీ నుంచి సందేశ మిచ్చారు. ఆ తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదికను డా.ఆదిశేషు, ఆర్థిక నివేదిక ఎం.రామిరెడ్డి ప్రవేశ పెట్టిన తర్వాత ప్రతినిధులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

**నూతన కమిటీలో..** అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఎస్.భాస్కర్, డా.కె.లక్ష్మినారాయణ, కోశాధికారి ఎం.రామిరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలుగా డా.ఇటి.రామ్మూర్తి, డా.ఆదిశేషు, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డా.పి.ప్రసూన, జెవివి నగర అధ్యక్ష, కార్యదర్శిలు జి.ముత్యాలన్న, గంగనేనాయక్, నాయకులు రామకృష్ణ, డా.భాస్కర్, సమత నాయకులు, లక్ష్మి, శశికళ, రాధ, లలిత కార్యకర్తలు, ఉమ్మడి జిల్లాల నుంచి వంద మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ ఛానల్స్ వేదికగా వైఎస్సార్సీ దుష్ప్రచారాలు



- చంద్రబాబు, లోకేష్‌లను చూస్తుంటే అధికార పార్టీకి గుండెల్లో రైళ్లు
- ఓటమి భయంతో అసత్య ప్రచారాలు
- చెన్నుపాటి గాంధీపై దాడి అరాచక పాలనకు నిదర్శనం
- మీడియా సమావేశంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట (పల్నాడుజిల్లా), సెప్టెంబరు 4,ప్రభాతవార్త:** యూట్యూబ్ చానల్స్ వేదికగా ప్రజాచైతన్య ఛానల్ తనపై దుష్ప్రచారం చేయటాన్ని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఖండించారు. వారికి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీచేశారు. ఆదివారం తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను పార్టీ మారుతున్నానంటూ వైసిపి సోషల్‌మీడియాను చూసే ఐపాక్‌టీం ద్వారా 100 సోషల్‌మీడియా యూట్యూబ్ ఛానల్స్‌ను కొని డబ్బులిచ్చి ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రెండు రోజుల క్రితం స్థానిక మంత్రి కార్యాలయం ముందు పట్టణంలో కల్లుగీత కార్మికుడు తనకు ఈ ప్రభుత్వంలో ఎలాంటి పనులు కావటంలేదని ఆత్మ హత్యా ప్రయత్నం చేసుకోవటాన్ని కప్పిపుచ్చుతూ తనపై దుష్ప్రచారానికి తెరతీసి ఆ సంఘటనను ప్రక్కదారి పట్టిస్తున్నారన్నారు. అధికార పార్టీవారికి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లను చూసినా గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, వారికి ఓటమి భయం వెంటాడుతున్నదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. యూ ట్యూబ్ ఛానల్స్ ద్వారా తప్పుడు ప్రచారం చేసేవారు దానిమీద ప్రజలు ఇస్తున్న కామెంట్స్‌ను కూడా దమ్ము, ధైర్యం ఉంటే స్వీకరించాలని ఆయన డిమాండ్‌ చేసారు. కామెంట్స్ చేసేవారిని వారి ఖాతాలను సీజ్‌చేసారని ఈ సందర్భంగా వివరించారు. వెబ్‌ఛానల్స్ చేసే అసత్యప్రచారాలు ప్రజలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని, సంచలనాల కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేసే వెబ్‌ఛానల్స్‌ను నమ్మవద్దని ప్రజలకు తెలియచేశారు.

**చిలకలూరిపేట నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగానే పోటీచేస్తా : ప్రత్తిపాటి:** చిలకలూరిపేట నియోజకవర్గం నుండి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తాను పోటీచేస్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. తనపై తప్పుడు ప్రచారాలు ఓటమి భయంతో చేస్తున్నారని ఆయన అన్నారు. యంపిగా వెళతానని అనికూడా అధికారపార్టీ నాయకులు సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయటాన్ని ఆయన ఖండిస్తూ చిలకలూరిపేటనుంచి టిడిపి యంయల్ఎ అభ్యర్థిగా తాను పోటీచేస్తానని మరోసారి విలేకరుల సమావేశంలో తెలిపారు.

**చెన్నుపాటి గాంధీపై దాడికి ఖండన :** తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకుడు, విజయవాడలో టిడిపి ఏ కార్యక్రమం చేపట్టినా ముందుండే వ్యక్తి, ఎప్పుడూ ప్రజల పక్షాన ప్రజల సమస్యల పరిష్కారానికి నిత్యం పరితపించే చెన్నుపాటి గాంధీపై అధికార పార్టీ నాయకులు, వారి గూండాలు దాడిచేసి కన్నుపోయే విధంగా కొట్టారని ఈ సంఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రత్తిపాటి తెలిపారు. ఒంటరిగా పోతున్న గాంధీపై పథకం ప్రకారం దాడిచేసి కన్నుపోగొట్టారని ఆయన అన్నారు. ఈ చర్యలన్నీ వైసిపి దుర్మార్గపు ఆలోచనలకు అద్దం పడుతున్నాయన్నారు. కన్ను పోయేటట్లు దాడిచేసిన సంఘటనపై ముఖ్యమంత్రి ఆలోచించుకోవాలన్నారు. 175 నియోజకవర్గాలలో ఇదేవిధంగా టిడిపి నాయకులను భయభ్రాంతులను చేయాలని ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని విమర్శించారు. వీటికి భయపడే స్థితిలో టిడిపి నాయకులుగానీ, కార్యకర్తలుగానీ లేరని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వివరించారు. కుప్పం, తెనాలి, విజయవాడ, సత్తెనపల్లి పట్టణాలలో పేద ప్రజలకోసం, పట్టెడన్నం పెట్టడం కోసం టిడిపి వారు అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తే వాటిని పోలీసులు అండదండలతో అధికారపార్టీ ధ్వంసం చేయటాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా ఖండించారు. కొద్దిరోజుల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేసి పేద ప్రజలకు పట్టెడన్నం పెడతామని తెలియచేశారు. తప్పుడు ప్రచారాలు ఇప్పటికైనా అధికార పార్టీ వెబ్‌ఛానల్స్ మానుకోవాలని హితవుపలికారు. ఇప్పటివరకూ తనలో మంచితనాన్ని, ఒక కోణాన్ని మాత్రమే చూశారని గాడి తప్పితే మరో కోణాన్నికూడా చూడవలసివస్తుందని హెచ్చరించారు. నేను కూడా 20 వెబ్‌ఛానల్స్ పెట్టి అధికారపార్టీపై దుష్ప్రచారం చేయడం పెద్ద సమస్య కాదని, అటువంటి పనులు తాము చేయనందునే అధికారపార్టీ వెబ్‌ఛానల్స్ పెచ్చరిల్లిపోతున్నాయని అన్నారు. ఇది ఇలాగే జరిగితే తానుకూడా అదేరకమైన చర్యలకు దిగవలసి వస్తుందని ప్రత్తిపాటి హెచ్చరించారు.

# విముక్తి జాతులకు చేయూత అవశ్యం

### ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరావు

**గుంటూరు అర్బన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** సంచార,అర్ధసంచార,విముక్తి జాతులవారు సమాజంలో అణిచివేతకు గురైయ్యారని ఈ క్రమంలో ప్రభుత్వం వారిని అన్నివిధాలుగా ఆదుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఏపి బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక చుట్టుగుంటలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరులో సంచార జాతులవారు ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించారన్నారు. వీరిని నాటి బ్రిటిష్ ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి గ్రామాల్లో తిరగనియ్యకుండా చేశారన్నారు. నేటి సమాజంలో అత్యంత దయనీయ పరిస్థితుల్లో జీవనయానం సాగిస్తున్న సంచార అర్ధసం చార విముక్తి జాతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సీడ్ పథకాన్ని ప్రవేశపెట్టిడం హార్షించదగిన విషయమన్నారు. అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ 2002 ఫిబ్రవరి 16న సామాజిక న్యాయశాఖ కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు వీరేంద్రకుమార్ చే ప్రకటించిన సీడ్ పథకానికి 200కోట్లు కేటాయించారు. దేశ జనాభాలో 15శాతం జనాభా ఉన్న వ్రపత్రికీ కేవలం 200కోట్ల కేటాయించినప్పటికీ భవిష్యత్తులో వినియోగాన్ని బట్టి విధులను మరింతగా పెంచి కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జాతులవారికి వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు ఉపాధి కల్పన, ఆరోగ్య బీమా, గృహనిర్మాణానికి ప్రభుత్వాల ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్రయువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు, బిసి గౌరవాధ్యక్షులు కన్న మాస్టారు, బిసి ఉపాధ్యక్షులు మల్లేశ్వరరావు, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, గుంటూరు జిల్లా బిసి నాయకులు ముసలయ్య, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అంగిరేకుల గోపికృష్ణ, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



ఆదివారం గుంటూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

# టిఆర్ఎస్‌తో పొత్తు మునుగోడు వరకే

- వ్యక్తిగత కారణాల వల్లే తమ్మినేని కృష్ణయ్య హత్య
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**కూసుమంచి, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** టీఆర్ఎస్‌తో పొత్తు మునుగోడు ఉప ఎన్నికల మాత్రమేనని, ప్రజా సమస్యలపై తమ పోరాటాలు నిరంతరం కొనసాగుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. తెల్దారుపల్లిలో కృష్ణయ్య హత్య వ్యక్తిగత కారణాల వల్లనే జరిగిందని తెలిపారు. ఆదివారం కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కట్టా పుల్లయ్య సంవత్సరీకం సందర్భంగా గ్రామ కేంద్రంలో కట్టా పుల్లయ్య విగ్రహాన్ని తమ్మినేని వీరభద్రం ఆవిష్కరించారు. విగ్రహ ప్రాంగణ ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన రిబ్బన్‌ను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శిలాఫలకానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజేపీ పార్టీ బలపడకుండా అధికారంలోకి రాకుండా ఉండటానికి మునుగోడులో బలంగా ఉన్న తెరాస పార్టీతో పొత్తు పెట్టుకున్నామని, మాతో పాటు సిపిఐ పార్టీ మునుగోడు ఉప ఎన్నికకు తెలుపుతున్నారన్న విషయం కూడా టిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపిందని అన్నారు. ఈ పొత్తు మునుగోడు ఉప ఎన్నిక వరకు మాత్రమే అన్నారు. తన సోదరుడు తమ్మినేని కృష్ణయ్య హత్య వ్యక్తిగత కారణాల వల్ల జరిగిందని, హత్యా రాజకీయాలకు తమ పార్టీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. ఎన్నికకు హత్య కేసు గురించే తెరాసకు మద్ధతు విషయం అవాస్తవమని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ కట్టా పుల్లయ్య ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. ఎంతో మంది పేద ప్రజలకు సహాయం అందించారని అన్నారు. అనంతరం విఆర్ఏలు తమ సమ్మెకు మద్దతు తెలపాలని వినతిపత్రం అందించారు. కాగా ఆయన మాట్లాడుతూ విఆర్ఏలు పోడు భూములు తదితర అంశాల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్‌తో చర్చించానని, మరో మారు మీ సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని, ఒక వేళ సమస్య పరిష్కారం కాకపోతే మున్ముందు మీరు చేసే ప్రత్యక్ష పోరాటానికి తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, నాయకులు తోటకూరి రాజు, తాళ్లూరి రవి, శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, మల్లేల హన్మంతరావు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



## మిస్త్రీ మృతి పట్ల తెలంగాణ మంత్రి కెటిఆర్ దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 4:** టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ మృతి పట్ల రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



'వినయం, హుందాతనం, మానవత్వం కలబోసిన వ్యక్తుల్లో ఆయన ఒకరు, గత ఎనిమిదేండ్లుగా ఒక స్నేహితుడిగా సైరస్ మిస్త్రీని కలుసుకున్నప్పుడు సంతోషంగా ఉండే వాడిని, సైరస్ మిస్త్రీ ఆత్మకు శాంతి కలుగాలని ట్వీట్ చేశారు. సైరస్ మిస్త్రీ ప్రయాణిస్తున్న కారు సూర్య నది బ్రిడ్జి వద్ద అదుపు తప్పి డివైడర్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మిస్త్రీతో పాటు మరొకరు దుర్మరణం పాలవ్వగా మరోఇద్దరికి గాయాలయ్యాయి. మిస్త్రీ మృతి పట్ల రాజకీయ, పారిశ్రామిక ప్రముఖులు తీవ్ర సంతాపం తెలిపారు.

# దారితప్పుతున్న రవాణా, కొరియర్ కంపెనీలు

**కొరవడిన సర్కారీ నిఘా**

**మొన్న నక్సలైట్లకు తుపాకులు, రాకెట్ లాంచర్లు**
**నిన్న మెడికల్ మాఫియాకు సహకారం..**
**నేడు డ్రగ్స్ మాఫియాతోనూ లింకులు**

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** సరుకు రవాణాలో కీలక భూమిక వహించే ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీల్లో కొన్ని అడ్డదారులు తొక్కుతున్న వైనం దేశ భద్రతకే ప్రమాదం వాటిల్లేలా కనిపిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు వందల సంఖ్యలో ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు స్మగ్లింగ్ సరు కులకు కేరాఫ్‌గా మారుతుండడం, ఈ వ్యవహారంలో పోలీసు, రవాణా విభాగాలు ప్రేక్షకపాత్ర వహిస్తుండడంతో అసాంఘిక శక్తులు పెచ్చరిల్లేందుకు ఊతం ఇస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం నల్లగొండ, రంగారెడ్డి కేంద్రంగా కొన్ని ట్రాన్స్‌పోర్టు కంపెనీలు మావోయిస్టులకు తుపాకులు, రాకెట్ లాంచర్లను సరఫరా చేయడం సంచ లనం రేపాయి. దీని తరువాత వెలుగు చూసిన సరోగసి స్కాంలో మెడికల్ మాఫియాకు కొన్ని కొరియర్ కంపెనీలు నిషిద్ధ ఔషధాలు, సర్కారు అనుమతి లేకుండా కొన్ని వైద్య పరికరాలను అందించడం కలకలం రేపింది. ఇక ఇటీవల కొరియర్ సంస్థలు ఏకంగా డ్రగ్స్ మాఫియాకు అండగా వుంటూ విదేశాల నుంచి మాదకద్రవ్యాలను హైదరాబాద్ సహా దేశంలోని అనేక నగరాలకు పంపిణీ చేస్తున్న వైనం మరో సంచలనంగా మారింది. ఎలాంటి ఆంక్షలు లేకుండానే ఒక దేశం నుంచి మరో దేశానికి ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి సరుకుల రవాణా సులభంగా సాగిపోతోంది. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వున్న వేలాది ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు మునుపటికన్నా లాభాలు గడిస్తున్నాయని సర్కారీ గణాం కాలు చెబుతున్నాయి. అయితే ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. అయితే కొన్ని ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీల మూలంగా అనేకచోట్ల స్మగర్లు, నేరగాళ్లు, మాదకద్రవ్యాల క్రయవిక్రయదారులు నిత్యం పండగ చేసుకుంటున్నారంటే అతిశయోక్తి కాదు. ఈ కంపెనీలపై సర్కారీ నిఘా పూర్తిగా కొరవడడం ఒక కారణంగా చెప్పాలి. ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపె నీలు ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. నిబంధన లకు లోబడి అనుమతులు పొందుతున్న అనేక ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు ఆ తరువాత స్మగ్లింగ్ బాటపడుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే రెండు వేల వరకు ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు వున్నాయి. ఈ కంపెనీల్లో కొన్ని అయితే కేవలం విదేశాలకు సరుకులను ఎగుమతి, దిగుమతి చేయడం వరకే పరిమితం కాగా ఇంకొన్ని దేశీయ రంగం వరకే సేవలు అందిస్తున్నాయి. ఉమ్మడి ఎపి హయాంలో 2008లో నల్లగొండ, రంగారెడ్డి కేంద్రంగా కొన్ని ట్రాన్స్‌పోర్టు కంపెనీలు ఏకంగా తుపాకులు, రాకెట్ లాంచర్లతో పాటు వీటి విడి భాగాలను మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు సాధారణ సరుకుల రూపంలో దిగుమతి చేసుకుని వాటిని కర్నూలులోని నల్లమల అడవుల్లో మావోయిస్టులకు తరలిస్తుండగా పోలీసులు పట్టుకు న్నారు. పోలీసులు ఈ వ్యవహారాన్ని చేధించేసరికే నక్సలైట్లకు కొన్ని రాకెట్ లాంచర్లు, పెద్ద సంఖ్యలో తుపాకులు చేరిపోయాయి. ఇందులో కొన్ని రాకెట్ లాంచర్లు, తుపాకులను తదనంతరం జరిగిన ఎన్‌కౌంటర్ల సమయాల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన తరువాత ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలకు పోలీసులు కఠినమైన మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన వ్యక్తులపై అవసరమైతే పిడి చట్టాన్ని అమలు చేసి ఎలాంటి విచారణ లేకుండానే జైలుకు తరలించే విధంగా పోలీసులకు అధికారాలు ఇచ్చింది.

ఇదంతా మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. దీని తరువాత కూడా చాలా సందర్భాలలో ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలలో స్మగ్లింగ్ వస్తువులు పట్టుబడ్డాయి. నాలుగేళ్ల క్రితం తెలంగాణలో సంచలనం రేపిన సరోగసి స్కాంలో కూడా ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలు కీలక భూమిక వహించాయి. దీనికి సంబంధించిన విచారణ ఇంకా కొనసాగుతుండగానే రాష్ట్రంలో కొన్నేళ్లుగా డ్రగ్స్ మాఫియా వ్యవహారంలో వరుసగా కొరియర్ కంపెనీల పాత్ర తెరపైకి రాసాగింది. తాజాగా గోవా కేంద్రంగా సాగుతున్న డ్రగ్స్ వ్యాపారంలో కొందరు స్మగ్లర్లు హైదరాబాద్‌లోని తమ కస్టమర్లకు డార్క్‌వెబ్ అనే సైట్ ద్వారా మాదకద్రవ్యాలను కొరియర్ కంపెనీల ద్వారా సరఫరా చేయడం సంచలనం రేపింది. హైదరాబాద్‌తో పాటు దేశంలోని అనేక నగరాలలో డ్రగ్స్ మాఫియా కార్యకలాపాలు నిర్వహి స్తున్న మాదకద్రవ్యాల మాఫియాకు నైజిరియాతో పాటు ఆఫ్రికా దేశాలకు చెందిన అంతర్జాతీయ డ్రగ్స్ డాన్‌ల అండదండలున్నట్లు అనేకమార్లు వెలుగుచూడడం విశేషం. విదేశాల నుంచి ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుంచి కొకైన్, ఎల్ఎస్‌డి వంటి ఘాటైన మత్తు పదార్థాల దిగుమతికి మూడు కొరియర్ కంపెనీలు కెల్విన్‌కు సహకరించినట్లు తేలింది. ఈ కంపెనీలు పేరొందినవి కావడం, వీటి ద్వారా వచ్చే సరుకులను ఎవరూ తనిఖీ చేయక పోవడం, పట్టించుకోక పోవడంతో కెల్విన్ హైదరాబాద్‌కు డ్రగ్స్ మాఫియా సామ్రాజ్యంగా మార్చేశాడు. కెల్విన్ పట్టుబడిన తరువాత కొంతకాలం కొరియర్ కంపెనీల నుంచి డ్రగ్స్ స్మగ్లింగ్ ఆగినా తిరిగి ఇటీవల మళ్లీ పెరిగిపోయిందని తాజాగా వెలుగుచూసిన ఘటన తేటతెల్లం చేసింది. ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలపై సర్కారీ నియంత్రణ పూర్తిగా కొరవడడం వల్లే చాలా వరకు కంపెనీలు అక్రమ మార్గాల వైపు మళ్లుతున్నాయి. డ్రగ్స్ మాఫియా ఇప్పటికే ఆక్టోపస్‌లా సినీ రంగంతో పాటు విద్యా రంగాన్ని కమ్మేసిన నేపథ్యంలో అడ్డదారులు తొక్కుతున్న ట్రాన్స్‌పోర్టు, కొరియర్ కంపెనీలపై ఇకనైనా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సర్కార్‌పై ప్రజా తిరుగుబాటు ప్రారంభమైంది

**యడ్లపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై మహిళలే తిరగబడే పరిస్థితి వచ్చిందని, మహిళలపై జరుగుతున్న అరాచకాలు, అత్యాచారాలతో మహిళలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, జరుగుతున్న అరాచకాలపై మహిళల రక్తం ఉడికిపోతుందని, అలాగే నాపై విష ప్రచారం చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**తిమ్మాపురం గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ప్రసంగిస్తున్న తెదెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు**

పేర్కొన్నారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో శనివారం రాత్రి నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో అయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ యూట్యూబ్ చానల్స్‌లో వారికి వచ్చే వ్యూయర్స్ కోసం సంచలనాల కోసమే నాపై దుష్ప్రచారానికి పూనుకున్నారని, ఇలాంటి వాటిని ఇక సహించేది లేదని, ఇది ఈనాటిది కాదని, గడచిన సంవత్సరాలుగా జరుగుతూనే ఉందన్నారు. ఈ రకంగా రాబోయే రోజుల్లో అందరి మీద ఇలానే వేస్తారన్నారు. నాఒక్కడితో ఈ ప్రచారం అపరని, అలానే యూట్యూబ్ చానల్స్ లోనూ సోషల్ మీడియాలోనూ వస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు కూడా నమ్మడం లేదన్నారు. డ్రైవింగ్ చేతకాని వాడి చేతికి అధికారం ఇస్తే ఎలా ఉంటుందో ఇప్పుడు రాష్ట్రంలో పరిస్థితులు కూడా అలాగే ఉన్నాయని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని, పెన్షన్లు ఇచ్చే సంఖ్య ఒకటే కానీ ప్రచారంలో మరొకటని, వృద్ధాప్య పింఛన్లు, అమ్మఒడి, రైతు భరోసా వీటన్నింటికింద వచ్చే లబ్దిదారుల సంఖ్యను కూడా తక్కువగా ఇస్తూ ఎక్కువ ఇస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 175నియోజకవర్గాల ఇన్‌చార్జీల సమావేశంలో చంద్రబాబు నాయుడు ఇన్‌చార్జీలకు ఇచ్చిన భరోసాతో వైసీపీవారికి ఓటమి భయం పట్టుకొని లేని పోని ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలికా రాఘవులు, పావులూరి చంద్రశేఖర్, బోలినేని శ్రీనివాస్, పార్టీ గ్రామ అధ్యక్షులు పావులూరి రాధా, ఎంపీటీసీ పాపసాని రాజేశ్వరీ, పావులూరి శ్రీనివాసరావు తదితర నియోజక వర్గ, మండల, గ్రామ స్దాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ

**యడ్లపాడు, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్దులకు సొలస రంగనాయక చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో ప్రతిభకనపర్చిన విద్యార్దులకు



నగదు ప్రోత్సాహకాలను శనివారం అందజేసారు. గత సంవత్సరం పదవ తరగతిలో పాఠశాలలో ఫస్టు వచ్చిన వారికి 5వేలు, సెకండ్ వచ్చిన వారికి 4వేలు, థర్డ్ వచ్చిన వారికి 3వేలు మరియు తల్లి లేక తండ్రి లేని విద్యార్దులకు 2వేలు చొప్పున మొత్తం 28మంది విద్యార్దులకు 80వేల రూపాయలను అందజేసారు. అదేవిధంగా సదావర్తి అన్నదాన సత్రము వారువిద్యార్దులకు నోట్ బుక్స్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సొలస రంగనాయక చారిటబుల్ ట్రస్టు సభ్యులు, సదావర్తి అన్నదాన నిర్వాహకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త నాగేంద్రంకు ఘననివాళి

**చిలకలూరిపేట, సెప్టెంబరు4,ప్రభాతవార్త:** మండలంలోని గొట్టిపాడు గ్రామంలో టిడిపి కార్యకర్త తిమర్తపాటి నాగేంద్రం మృతిచెందారు. కాగా వారి నివాసానికి ఆదివారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెళ్లి నాగేంద్రం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, ముద్దన నాగేశ్వరరావు, నాగభైరు ఆంజనేయులు, పార్టీనాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## షేక్ కాలీబ్‌కు పరామర్శ

**చిలకలూరిపేట, సెప్టెంబరు4,ప్రభాతవార్త:** పదవ వార్డుకు చెందిన వైసిపి నాయకుడు షేక్ కాలీబ్ ఇటీవల ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా ఆదివారం కాలీబ్ నివాసానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకులు విడదలగోపి, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్‌మౌలాలి, వైసిపి నాయకులు షేక్ ఖలీల్, షేక్ గనీలు పరామర్శించారు.

## డాక్టర్ ఎవి సురేష్‌బాబుకు ఘనసత్కారం

**చిలకలూరిపేట, సెప్టెంబరు4,ప్రభాతవార్త:**
ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు అర్వపల్లి వెంకటసురేష్‌బాబు పుట్టిన రోజును పురస్కరించుకొని జయజయసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం



డాక్టర్ సురేష్‌బాబును ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి బాలాజి, విజయలక్ష్మీ ఎలక్ట్రికల్స్ అధినేత మధులు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## చిలకలూరిపేట వచ్చిన ఐయంఎ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

**చిలకలూరిపేట, సెప్టెంబరు4,ప్రభాతవార్త:**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నందకిషోర్, ఆర్థిక కార్యదర్శి డాక్టర్ బోస్‌లు, డాక్టర్ కిషోర్‌బాబులు ఆదివారం చిలకలూరిపేట వచ్చారు. ఈసందర్భంగా ఐయంఎ నాయకులు డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు నివాసంలో వారు మాట్లాడుతూ ఆసుపత్రులపై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. చిన్న ఆసుపత్రులు మనుగడ సాగించే లాగ ప్రభుత్వంఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారిని డాక్టర్ ముప్పాళ్ల హనుమంతురావు, డాక్టర్ ముప్పాళ్ల శైలజ, డాక్టర్ ముప్పాళ్ల బలరాంలు ఘనంగా సత్కరించారు.

# నగరంలో ఐదోరోజు గణేశ వేడుకలు, నిమజ్జనం

- అనేకచోట్ల భారీగా ట్రాఫిక్‌జాం
- నాంపల్లి, ఖైరతాబాద్, పంజాగుట్ట మార్గంలో బారులు తీరిన వాహనాలు
- ఖైరతాబాద్ గణేశుడి దర్శనానికి పోటెత్తిన జనం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో గణేష్ వేడుకలు ఆదివారం నాడు ఐదవ రోజుకు చేరింది. ఆదివారం నాడు సెలవు దినం కావడంతో ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు ఖైరతాబాద్ గణేషుడిని చూసేందుకు భారీగా తరలిరావడం, ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ఒదుకు వచ్చిన వారు, వీటిని చూసేందుకు వచ్చిన వారితో పరిసర ప్రాంతాలు క్రిక్కిరిసిపోయాయి. ఈ నేపథ్యంలోనే నగరంలోని అనేక ప్రాంతాలలో మధ్యాహ్నం నుం చి భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. ముఖ్యంగా మోజంజాహీ మార్కెట్ నుంచి ఖైరతాబాద్, పంజాగుట్ట, సనత్‌నగర్ మార్గంలో వాహనాలు బారులుతీరి వాహనదారుల కు నరకం కనిపించింది. దీని కారణంగా ఇతర మార్గాలలోనూ ట్రాఫిక్ స్తంభించింది.

హైదరాబాద్ నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలు, కీలకమైన రహదారులు మరోసారి ట్రాఫిక్ జాంలో ఇరుక్కున్నాయి. పోలీసుల సాక్షిగా అనేకచోట్ల గంటల తరబడి వాహనదారులు ట్రాఫిక్ జాంలో చిక్కుకుని విలవిలలాడారు. జంట నగరాలలో గణేష్ ఉత్సవాలు ఆదివారం నాడు ఐదవ రోజుకు చేరడంతో అనేకచోట్ల నిమజ్జనం సంద డి ఎక్కువగా వుంది. ఇదే సమయంలో ఆదివారం నాడు సెలవుదినం కావడంతో అనేక ప్రాంతాలకు చెందిన వేలాది మంది ఖైరతాబాద్ గణేషుడిని చూసేందుకు తరలి వచ్చారు. వేల సంఖ్యలో భక్తులు వస్తారని బహుషా నిర్వాహకులు, పోలీసులు కూడా ఊహించక పోవడంతో వాహనాలన్నీ రోడ్లపైనే నిలిపివేయడంతో లక్డికాపూల్ ప్ర ధాన మార్గంతో పాటు అక్కడి నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజి, మింట్ కాంపౌండ్, ఇతర మార్గాలలో వందల సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలు రహదారులపై ఎక్కడపడి తే అక్కడ ఆపేశారు. లక్డికాపూల్ నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజి, మింట్ కాంపౌండ్ మార్గాలలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా వుండడం గమనార్హం. ఇదే సమయంలో ఖై రతాబాద్ గణేషుడి విగ్రహం వుండే పరిసర ప్రాంతాలలోనూ వందల సంఖ్యలో కార్లు, ద్విచక్ర వాహనాలు ఎక్కడికక్కడే ఆగిపోవడంతో పాదచారులు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఇక్కడకు వచ్చిన వారంతా ఖైరతాబాద్ గణేశుడిని పూజించేందుకు తరలిరావడంతో అక్కడ క్యూ లైన్లు సైతం క్రిక్కిరిసి పోయాయి. ఇదే సమ యంలో ట్యాంక్‌బండ్‌లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరాగా ఈ దృశ్యాలను చూసేందుకు అంతకు మించిన సంఖ్యలో భ క్తులు రావడంతో ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు సైతం జనంతో కిటకిటలాడాయి. దీని కారణంగా మోజంజాహీ మార్కెట్ నుంచి లక్డికాపూల్, ఖైరతాబాద్, పంజా గుట్ట, సనత్‌నగర్ మార్గంలో వేల సంఖ్యలో వాహనాలు బారులు తీరి గంటల తరబడి ముందుకు వెళ్లేందుకు నానా కష్టాలు పడ్డాయి. నగరంలోని ఐదు ప్రధాన మార్గాలలో ఈ మార్గం ఒకటి కాగా ఈ మార్గంలో అదికూడా ఆదివారం నాడు భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడడంతో వాహనదారులు ప్రత్యక్ష నరకం చవిచూశారు. ఈ మార్గం లో ట్రాఫిక్ జాం ఏర్పడడంతో మొహదీపట్నం నుంచి మాసాబ్‌ట్యాంక్ మీదుగా లక్డికాపూల్ వచ్చే మార్గం సైతం గంటల తరబడి ట్రాఫిక్ జాంలో ఇరుక్కుంది. ఈ కారణంగా మొహదీపట్నం నుంచి లక్డికాపూల్‌కు వచ్చేం దుకు గంట సమయం పట్టిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీంతో పాటు నాంపల్లి నుంచి రవీంద్ర భారతి, ట్యాంక్‌బండ్ మార్గం, మోజంజాహీ మార్గెట్ నుంచి అబిడ్స్ మీదుగా నాంపల్లి వచ్చే మార్గం. పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వచ్చే మార్గం, పంజాగు ట్ట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే మార్గంలోనూ ట్రాఫిక్ జాంలు ఏర్పడ్డాయి.



### రహదారులపైనే వాహనాలు ఆపేయడంతోనే ట్రాఫిక్‌జాంలు

ఇదిలావుండగా ఆదివారం నగరంలోని పలుమార్గాల్లో ట్రాఫిక్‌జాంలు ఏర్పడ డానికి ఖైరతాబాద్, లక్డికాపూల్‌తోపాటు దీని పరిసర ప్రాంతాల్లో ప్రధాన మార్గాలతోపాటు వాటి పక్కనే సమాంతర మార్గాల్లో కార్లు వరుసగా రోడ్లపైనే నిలిపివేయడం ప్రధాన కారణంగా చెప్పాలి. ముఖ్యంగా లక్డికాపూల్ నుంచి టెలిఫోన్ ఎక్స్ఛేంజి మార్గంలో ఇక్కడి నుంచి ఖైరతాబాద్ గణేషుడి మండ పానికి దారితీసే సమాంతర మార్గంలో వాహనాలు రెండేసి లైన్లలో నిలిపి ఉంచడంతో వాహనాలు ముందుకు వెళ్లేందుకు దారిలేకుండా పోయాయి. ఈ విషయంలో ట్రాఫిక్ పోలీసులతో పాటు ఆయా ప్రాంతాల శాంతి భద్రతల పోలీసులు సైతం ప్రేక్షకపాత్ర వహించడం చెప్పుకోదగ్గ అంశం. వాహనాలను రహదారులపై ఆపకుండా ముందుగానే చర్యలు తీసుకుని వుంటే ట్రాఫిక్ జాంలు తలెత్తేవి కావని వాహనదారులు చెబుతున్నారు. ఈ ట్రాఫిక్ జాంలు ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కొంతమేర తగ్గినా చాలాచోట్ల అర్థరాత్రి వరకు కొనసాగింది.

# 'ముకరా-కె' దేశానికి ఆదర్శంగా నిలవడం సంతోషదాయకం

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** మన రాష్ట్రం నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవాలు, దేశవ్యాప్తంగా నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సశక్త్ పంచాయత్ సతత్ వికాస్ పేరుతో లోగోలను గ్రామపంచాయతీ భవన ప్రహరీ గోడలకు ముద్రించారు. అందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముకరా-కె గ్రామం ముద్రించిన లోగో విషయంలో దేశానికి ఆదర్శంగా నిలిచింది. దేశంలో అత్యుత్తమంగా నిలిచిన రాష్ట్రంలోని ముకరా-కె గ్రామం మరోసారి దేశ దృష్టిని ఆకర్షిం చింది. మరోసారి ఆదర్శంగా నిలిచింది.

కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆ గ్రామాన్ని ట్వీట్ చేస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానీకరణ లోగోని ప్రభుత్వ భవనాల గోడల మీద ఆవిష్కరించడంలో ముకరా-కే గ్రామం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఈ అలంకరణ దేశానికి గొప్ప సంకల్పాన్ని ప్రతిబింబింప చేస్తుందని పేర్కొన్నారు. దీనికి ప్రతిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రీట్వీట్ చేశారు. అవును నిజమే ఆదర్శ గ్రామల అభి వృద్ధికి తెలంగాణలోని ముకరా-కే గ్రామ పంచాయతీ అనేక మైలు రాళ్లను సృష్టిస్తుంది. దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. గ్రామపంచాయతీలు ఎలా ఉండాలి? అనే అం శంపై వారి వినూత్న సృజనాత్మకత ఆలోచనలు చేస్తున్న గ్రామ పరిపాలకులు, అధికా రులు, ఉద్యోగులు, సిబ్బందికి, ప్రజలకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా గ్రామ పాలక వర్గానికి, సిబ్బందికి, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పరిపాలకులు సర్పంచ్ మీనాక్షి, ఎంపిటిసి సుభాష్‌గౌడ్ గే, ఇతర వార్డు సభ్యులు, సిబ్బంది, అధికారులు, ప్రజలకు జాతీయ స్థాయిలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# గాంధీభవన్ ముందు ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం




**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడి దేశాన్ని, సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారని కాంగ్రెస్ మహిళా నేతలు మండి పడ్డారు. ఆదివారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్ట డి సౌజ, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు మెహెంగైపై పే హల్లా బోల్ కార్యక్రమాన్ని గాంధీభవన్‌లో వినూత్నంగా నిర్వహించారు. ప్రభుత్వాలు పెంచిన వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువులు గ్యాస్ సబ్సిడీ రూ.200 ఇవ్వాలని, జిఎస్‌టిని తగ్గించాలని, చిన్న పిల్లలు తాగే పాలు చదువుకునే విద్యార్థుల పుస్తకాలు నోట్‌బుక్స్, పెన్నులు, చెప్పులు వేయడం చాలా బాధకరం అన్నారు. ధరల మోత 60-70 శాతం పెరిగినట్లు తెలిపారు. సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలను తెలంగాణ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు తాకట్లు పెడుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.71.41 లీటర్ ఉంటే ప్రస్తుతం రూ.119లకు చేరిందన్నారు. డీజిల్ రూ.55.49 ఉంటే ప్రస్తుతం వందకు చేరువైందన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.410 నుంచి రూ.1150కి చేరిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ పేరుతో ఎన్నో రకాల రోగాలకు వైద్యం అందించారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆపరేషన్ల పేరుతో పేద ప్రజలను చంపేస్తున్నార అన్నారు. ఇబ్రహీంపట్నంలో నలుగురు చావులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని మంత్రి హరీష్‌రావును తప్పించకుండా సిఎం చోద్యం చూపిస్తున్నారన్నారు. ప్రభుత్వం ధరలను తగ్గించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కో ఆర్డినేటర్ నీలం పద్మ, హైదరాబాద్ అధ్యక్షురాలు వరలక్ష్మి, రంగారెడ్డి అధ్యక్షులు జయమ్మ, సదాలక్ష్మి, సరితా, రాధా, సరళ, ఇందిరా, ధనలక్ష్మి, మాదవి, పద్మ, సత్యలక్ష్మి, కవిత, పుష్కరెడ్డి, సౌజన్య, షబానా, జిలాని, సంగీత, శ్రీలత, అమృత, సుభాషిని, భాగ్యలక్ష్మి, రామాదేవిలు పాల్గొన్నారు.

# దళితుల ఆర్థిక సాధికారతే సిఎం కెసిఆర్ సంకల్పం

## 36,392 మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధుల జమ

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త :** దళితుల ఆర్థిక సాధికారతే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పం అని ప్రభుత్వం వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారని, దీన్ని ఈ ఏడాది మరింత విస్తరిచాలని నిర్ణయించినట్లు తెలిపింది. ఈ మేరకు దీనికి సంబంధించిన వివరాలను రాష్ట్ర సమాచార శాఖ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందించాలనే సంక్పంతో సామాజిక ఆర్థిక అంతరాలను రూపుమాపాలనే ధ్యేయంతో సీఎం కె చంద్రశేఖర్‌రావు సమర్థవంతమైన నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకంను వజ్ర సంకల్పంతో అమలు చేస్తోంది. దశల వారీగా రాష్ట్రంలోని 100 శాతం దళిత కుంటుంబాలకు 100 శాతం ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఎటువంటి బ్యాంకు రుణాలతో సంబంధం లేకుండా, తిరిగి చెల్లించాలిస్న అవసరం లేకుండా, తమకు నచ్చిన నైపుణ్యం కలిగిన ఆర్థిక యూనియట్లను నెలకొల్పుకుని ఆయా దళిత కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకొనుటకు ప్రభుత్వ పరంగా చేయూతనందిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా 31,088 యూనిట్లు గ్రౌండ్ కాగా, ఇప్పటి వరకూ 36,392 మంది లబ్దిదారుల ఖాతాలో నిధులు జమ చేయడం జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 118 నియోజకవర్గాల్లోని 1,77,000 మందికి దళిత బంధు అమలు చేస్తోంది. 2021-22లో దళిత బంధు ప్రగతి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్, హన్మకొండ జిల్లాల పరిధిలో ఉన్న హుజూరాబాద్ నియోజకవర్గంలో దళిత బంధు కింద 18,211 మంది లబ్దిదారుల ఖాతాలకు ప్రభుత్వం 1,822 కోట్ల రూపాయలను విడుదల చేసింది. వాటిలో ఇప్పటి వరకూ 15,402 మంది లబ్దిదారుల యూనిట్లు గ్రౌండ్ అయ్యాయి. భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని వాసాలమర్రి గ్రామంలోని మొత్తం 75 మంది లబ్దిదారుల ఖాతాలకు దళిత బంధు కింద 7 కోట్ల 60 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం జమ చేసింది. 85 దళిత బంధు యూనిట్లు గ్రౌండ్ అయ్యాయి. అంతేకాకుండా పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న నాలుగు మండలలాలు చింతకాని, తిరుమలగిరి, చారకొండ, నిజాంసాగర్‌లో 100 శాతం దళిత కుటుంబాలకు దళిత బంధు యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేస్తున్నది. ఈ మండలాల్లో 8,518 దళిత కుటుంబాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించగా, అందులో 6,947 కుటుంబాల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం నిధులు జమ చేసింది. ఈ నాలుగు మండలాల్లో ఇప్పటి వరకూ 4,808 దళిత బంధు యూనిట్లు గ్రౌండింగ్ అయినాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని 118 నియోజకవర్గాల్లో 100 కుటుంబాలకు దళిత బంధు కింద యూనిట్లు మంజూరు చేయాలని ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొత్తం 11,835 దళిత కుటుంబాలను ప్రభుత్వం గుర్తించింఇ. వాటిలో ఇప్పటి వరకూ 11,159 కుటుంబాల ఖాతాలలో నిధులు జమ చేసింది. 10,893 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయి. దళిత బంధు కింద 2021-22 సంవత్సరంనకు సంబంధించి మొత్తం 36,392 మంది లబ్దిదారుల ఖాతాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. వారిలో 31,088 మంది లబ్దిదారులు యూనిట్లను ఏర్పాటు చేసుకున్నారు. 2022-23 బడ్జెట్‌లో కేటాయించిన 17,700 కోట్ల రూపాయల నిధులను పూర్తిగా విడుదల చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సంవత్సరం ప్రతి నియోజకవర్గంలో 1500 కుటుంబాల చొప్పున 118 నియోజకవర్గాల్లో 1,77,00 మంది లబ్దిదారులకు దళిత బంధు పథకాన్ని వర్తింప చేయనున్నారని రాష్ట్ర సమాచార శాఖ వెల్లడించింది.



## వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మళ్లీ సీట్లిస్తే టిఆర్ఎస్ పార్టీ మునుగడం ఖాయం

**హైదరాబాద్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్‌లకే మళ్లి సీట్లు ఇస్తామంటే టీఆర్ఎస్ పార్టీ మునుగడం ఖాయం అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ 2023లో రానున్న అసెంబ్లీ టికెట్ల కేటాయింపుల్లో సామాజిక న్యాయం పాటించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. వచ్చే సంవత్సరంలో రాష్ట్రంలో జరిగే సాదారణ ఎన్నికల్లో గతంలో మాదిరిగానే ప్రస్తుతం కొనసాగుతున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకే వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్లు కెటాయిస్తామని టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,సీఎం కేసీఆర్ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో ప్రకటించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. సీఎం నిర్ణయాన్ని బిసీలంత వీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. సిట్టింగులకే మళ్లి టికెట్లు అంటే మళ్లి రెండు, మూడు శాతం ఉన్న అగ్రకులాలకే అవకాశం దక్కుతుందని దీంతో బీసీలను తీవ్ర అన్యాయం జరుగనుందన్నారు. 2018లో టీఆర్ఎస్ ప్రకటించిన ఎంమ్మెల్యేల అభ్యర్థుల జాబితాల్లో 60 మంది అగ్రకులాలకు, బీసీలకు 24 మందికి, నలుగురు మైనార్టీలకు పోటి చేసే అవకాశం కల్పించారన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ స్థానాలు పోను 70శాతం సీట్లు రెండు మూడు అగ్రకులాలకు కేటియిం చింద న్నారు. 60 శాతం జనాబా ఉన్న బిసీలకు మాత్రం నామ మాత్రం గానే కేటాయించిందన్నారు. జెండామోసిన వాళ్లను కాదని సామాజికి న్యా యం పాటించకుండా మళ్లి అగ్రకులాలకే టికెట్లు ఇస్తే వచ్చే ఎన్నికల్లో టీఆర్ ఎస్ పార్టీకి మునుగడం ఖాయం అన్నారు. ఓట్లు బిసీలవుతే సీట్లు మాత్రం అగ్రకులాలకు ఇవ్వడం కేసీఆర్‌కు తగదని శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు.

## 'వడ్డెర్ల సమస్యలు పరిష్కరించాలి'

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :**
సా వ్తతంత్ర్యం వచ్చి 75వసంతాలు దాటినప్పటికీ రాష్ట్రంలోని వడ్డెర్ల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు తన్నీరు ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కల్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ వడియరాజుల ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న తన్నీరు ఆంజనేయులు మాట్లాడుతూ వడ్డెరలు విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్ళుగా ఉద్యమం చేస్తున్నప్పటికీ పాలక పక్షాలు పెడచెవిన పెడుతున్నారన్నారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేరిస్తేనే తమకు విద్య ఉద్యోగ రంగాల్లో అవకాశలు లభిస్తాయ అన్నారు. అలాగే భూమిని, క్వారీలను నమ్ముకొని అనాదిగా జీవిస్తున్న వడ్డెర్ల ఆర్థిక ఎదుగుదలకు 20శాతం ప్రభుత్వం జీవో అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న ఎని ్నకల్లో తమకు రాజకీయంగా ఎవరైతే అవకాశాలు కల్పిస్తారో వారికే బాసటగా నిలుస్తామన్నారు. పాలక ప్రభుత్వాలు వడ్డెర్లకు నామినెటేడ్ పదవులు కేటాయించి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఐకమత్యంతోనే దేనినైనా సాధించుకోగలమని ఈ సందర్భంగా వడ్డెరల అభివృద్ధికి గత 40ఏళ్ళుగా సేవలందిస్తున్న రాష్ట్ర నాయకులు వల్లెపు ముసలయ్య, రాష్ట్ర కో-ఆర్డినేటర్ వి.శ్రీరాములు లకు జీవిత సాఫల్య పురస్కారములు అందజేశారు. రాష్ట్ర టిడిపి వడ్డెర సాధికారిక సమితీ కన్వీనర్ వడ్డే వెంకట్, తన్నీరు బ్రహ్మయ్య, బండారు సుబ్బారావు, జె.తిరుపాల్, బత్తుల వెంకటస్వామి, తన్నీరు రాయల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలతో పొంచిఉన్న ముప్పు

**గుంటూరు రూరల్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** గుంటూరు నగర శివారు లాలుపురం సమీపంలోని జాతీయ రహదారి సర్వీసురోడ్డులో ఏర్పాటుచేసిన విద్యుత్తు లైన్‌కు వ్యర్థాలతో ప్రమాదం పొంచి ఉంది. తీగల కింద తొలగించిన చెట్ల కొమ్మలు, కొబ్బరి బోండాలు, ఇతర వ్యర్థాలను కొందరు తీసుకువచ్చి పడేశారు. గుర్తుతెలియని వ్యక్తులు వాటికి నిప్పంటించారు. ఫలితంగా తీవ్రస్థాయిలో మంటలు చెలరేగాయి. మంటల తీవ్రతకు పైన విద్యుత్తు తీగలు ఉండటం వల్ల అవి కాలిపోయే అవకాశం ఉంది. సంబంధిత ప్రాంత విద్యుత్తు శాఖ అధికారులు వెంటనే స్పందించి తీగల కింద పడేసిన వ్యర్థాలను తొలగిస్తే పెనుప్రమాదం తప్పించినట్లు అవుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నేటి సమాజంలో కనుమరుగవుతోన్న ప్రాచీన సంస్కృతి

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 4, ప్రభాతవార్త:** ప్రాచీన నాగరికతకు అద్దం పట్టే సంస్కృతి నేటి సమాజంలో సమాజంలో కనుమరుగవుతుందని తెలంగాణ జనసమితి అధినేత ప్రొ. కోదండరాం పేర్కొన్నారు. తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి హాల్లో నిర్వహించిన మూలం ఫెస్ట్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించాక మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. మూలం ఫెస్ట్ నిర్వాహకులు కొత్తపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవన శైలిని కల్గి ఉండటానికి సంప్రదాయమైన పద్ధతులను భవిష్యత్ తరాలకు అందించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. సేంద్రీయ ఆహారం, సంప్రదాయ ఆటలు, వ్యర్థాల నిర్వాహణ, పర్యావరణ పరిరక్షణకు అనుకూలమైన ఉత్పత్తులపై ఆయన ఈసందర్భంగా అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా విధ్యార్థులు చేసిన నృత్యాలు, చిన్నారుల వేషాధరణ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కర్తిక, పారిజాతంతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఆట

# సూపర్‌ఫోర్‌లో సత్తాచాటిన పాకిస్థాన్

## ఐదు వికెట్ల తేడాతో భారత్‌పై విజయం




దుబాయి: భారత్ పాకిస్థాన్ జట్లు రెండోసారి తలపడిన ఆదివారం మ్యాచ్‌లో చివరినిమిషం వరకూ కూడా ఉత్కంఠభరితంగానే సాగింది. చివరకు ఐదు వికెట్ల నష్టానికి 19.5 ఓవర్లలో 182 పరుగులుసాధించి పాకిస్థాన్ జట్టు విజయం సాధించింది. 19వ ఓవర్‌నుంచి మ్యాచ్ మొత్తం నరాలు తెగే ఉత్కంఠతో సాగింది. చివరకు ఇఫ్తికర్ అహ్మద్, ఖుష్‌దిల్‌షాల బ్యాటింగ్‌లో జట్టుకు అవసరమైన చివరి రెండు బంతుల్లో రెండుపరుగులను సాధించేసారు. చివరి బంతి మిగిలి ఉండగానే పాక్ జట్టు విక్టరీ నమోదుచేసింది. చివరకు ఐదు వికెట్లతేడాతో మ్యాచ్‌గెలిచి భారత్‌పై విజయం నమోదుచేసింది. ఈ మ్యాచ్‌లో చివరివరకూ తమ పట్టునునిలుపుకుంటూ వచ్చినా బౌలింగ్‌లో కొంతమేర నిస్తేజం ఆవహించడంవల్లనే విజయం పాక్‌వైపు మళ్లిందని క్రికెట్ పండితుల అంచనా. పాక్‌జట్టులో మహ్మద్ రిజ్వాన్ 51 బంతుల్లో 71 పరుగులుచేసి రాణించాడు. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో పాక్ జట్టు విజయానికి ఆతడే కీలకం అయ్యాడు. రిజ్వాన్ తన మొదటి బాల్‌తోనే బౌండరీ బాదాడు. కెప్టెన్ బాబర్ ఆజమ్ కూడా మొదటి ఓవర్‌లోనే బౌండరీలే లక్ష్యంగా సాధించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసింది. 44 బంతుల్లోనే 60 పరుగులుచేసి ఆసియా టోర్నీలో మొట్టమొదటి హాఫ్‌సెంచరీ నమోదుచేసాడు. 182 పరుగుల లక్ష్యసాధనతో బరిలోకి దిగిన పాకిస్థాన్ టీమ్‌లో బాబర్ ఆజమ్ 14 పరుగులుచేసాడు. ఆరంభంలోనే ఔట్ అయినా మరో ఓపెనర్ రిజ్వాన్ మాత్రం అర్ధసెంచరీకిపైగా పరుగులుచేసి జట్టును ట్రాక్‌లోకి తెచ్చాడు. రిజ్వాన్ ఆరు బౌండరీలు, రెండు సిక్సులు కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఆతడికి తోడుగా వమ్మద్ నవాజ్ 20 బంతుల్లోనే ఆరుఫోర్లు, రెండు సిక్స్‌లతో 42 పరుగులుచేసి బ్యాట్‌ను ఝుళిపించాడు. కానీ టీమ్‌స్కోరు 147 వద్ద రిజ్వాన్ ఔట్ కాగా అక్కడినుంచి భారత్ జట్టు నిలువరించేప్రయత్నంచేసింది. ఈ క్రమంలోనే ఆసిఫ్ ఆలీ 18 బంతుల్లో రెండుఫోర్లు ఒకసిక్స్‌తో 16 పరుగులుచేసాడు. ఈక్రమంలోనే ఆసిఫ్ ఆలీ ఇచ్చిన సులువైన క్యాచ్‌ను చివరిలో అర్షదీప్‌సింగ్ నేలపాలుచేసాడు. దాంతో మ్యాచ్ భారత్ జట్టుచేతుల్లోంచి జారిపోయింది. ఆలైఫ్ తర్వాత సిక్స్, ఫోర్ బాదిన ఆసిఫ్ పాక్‌ను విజయతీరాలకు చేర్చి ఔట్ అయ్యాడు. చివరిలో ఖుష్‌దిల్‌షా 14 నాటౌట్‌గాను, ఇఫ్తికర్ అహ్మద్ రెండు పరుగులుచేసి నాటౌట్‌గా మ్యాచ్‌ను గెలిపించి పాక్‌పరువును కాపాడారు. మ్యాచ్‌లో అంతకుముందు విరాట్‌కోహ్లీ బ్యాట్‌తో మెరుపులు మెరిపించాడు. 44 బంతుల్లో నాలుగుఫోర్లు ఒక సిక్స్‌తో అర్ధశతకానికిపైగాచేసాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఏడు వికెట్ల నష్టానికి 181 పరుగులుచేసింది. ఆతనితోపాటు కెఎల్‌రాహుల్ 20 బంతుల్లో ఒకఫోరు, రెండు సిక్స్‌లతోపాటు మొతగ్తం 28 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ 16 బంతుల్లో మూడుఫోర్లు, రెండుసిక్స్‌లతో 28 పరుగులుచేసి జట్టుస్కోరును పెంచగలిగాడు. సూర్యకుమార్ యాదవ్‌పది బంతుల్లో రెండుఫోర్లతో 13 పరుగులు మాత్రమే చేసాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా 12 బంతుల్లో రెండు ఫోర్లతో 14పరుగులుచేసి నిరాశపరిచారు. హార్దిక్‌పాండ్యా అయితే ఒక్కపరుగులేకుండానే తేలిపోయాడు. అయినా కూడా చివరి ఓవర్‌వరకూ క్రీజులో నిలిచిన కోహ్లీ భారత్‌కి 181 పరుగుల స్కోరును అందించాడు. పాక్ బౌలర్లలో షదాబ్‌ఖాన్ రెండు వికెట్లు తీసాడు. నసీమ్‌షా, హారిస్ రవూఫ్, మహ్మద్ హాస్నేన్, మహ్మద్‌నవాజ్‌లు తలొక వికెట్ పడగొట్టారు. కీలక సమయాల్లో భారత్ చెత్త బౌలింగ్, ఫీల్డింగ్‌లు పాకిస్థాన్‌కు కలిసివచ్చాయి.

# ఆసియాకప్‌టోర్నీలో క్రికెటర్లమధ్య అసహనం

## గుణతిలక, రషీద్‌ఖాన్ల మధ్య వాగ్వాదం

**దుబాయి:** ఆసియాకప్ టోర్నీలో సూపర్‌ఫోర్‌కు వెళ్లేక్రమంలో జట్ల ఆటగాళ్లలో అసహనం పెరుగుతోంది. తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు. దీనితో ఇరుజట్లమధ్య కవ్వింపులు, గొడవలు కూడాప్రారంభం అయ్యాయి. శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య జరిగిన సూపర్4 మ్యాచ్‌లో శ్రీలంక క్రికెటర్ దనుష్క గుణతిలక ఆఫ్ఘనిస్తాన్ టాప్ స్పిన్నర్ రషీద్‌ఖాన్‌లమధ్య వాగ్వాదంచోటుచేసుకుంది. నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న భానుక రాజపక్సె చొరవతీసుకోవడంతో సద్దుమణిగింది. శ్రీలంక విజయానికి చివరి 30 బంతుల్లో 49 పరుగులుచేయాల్సివచ్చింది. క్రీజులోకి వచ్చిన భానుక రాజపక్సె, నవీన్ ఉల్‌హక్ బౌలింగ్‌లో వరుసగా నాలుగు,నాలుగు,ఆరు బాదాడు. అదే ఓవర్‌లో చివరిబంతికి రాజకపక్సె క్యాచ్ ఇచ్చాడు. ఫీల్డర్ షిన్వారీ మాత్రం చేతుల్లోపడిన బంతిని వదిలేసాడు. దాంతో ఆఫ్ఘన్‌టీమ్ తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ కనిపించారు. తర్వాత 17వ ఓవర్‌లో రషీద్‌ఖాన్ బౌలింగ్‌కి రాగా అప్పటికే మూడు ఓవర్లు బౌలింగ్‌చేసిన ఆతడు వికెట్‌లేకుండా 28 పరుగులిచ్చాడు. రషీద్‌ఖాన్ ఒత్తిడికి తగ్గట్లే ఓవర్ మొదటి బంతికే గుణతిలక ఫోర్ కొట్టాడు. రషీద్ ఆఫ్‌స్టంప్‌కి వెలుపలగా విసిరిన బంతిని గుణతిలక రివర్స్ స్వీప్‌షాట్ ఆడేసి థర్డ్‌మ్యాన్‌దిశగా బౌండరీకి తరలించాడు. సహనం కోల్పోయిన రషీద్‌ఖాన్ నోరుజారగా గుణతిలక కూడా బదులిస్తూ ముందుకువచ్చాడు. ఇద్దరిమధ్య వాగ్వాదం పెరగడంతో అక్కడే ఉన్న రాజపక్సె సర్దిచెప్పి పంపించేసాడు. అదే ఓవర్‌లో గుణతిలకని రషీద్‌క్లీన్‌బౌల్డ్‌చేసాడు. చివరకు శ్రీలంక నాలుగు వికెట్ల తేడాతో విక్టరీ సాధించింది. ఇదే టోర్నీ లీగ్‌దశలో శ్రీలంక ఎనిమిది వికెట్ల తేడాతో ఆఫ్ఘన్‌చేతిలో ఓటమి పాలయింది.

# ఇంటర్నేషనల్ టి20లకు ముష్ఫికర్ గుడ్‌బై



**దుబాయి:** బంగ్లాదేశ్ సీనియర్ వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీమ్ ఇంటర్నేషనల్ టి20లకు రిటైర్మెంట్‌ప్రకటించాడు. యుఎఇ వేదికగా జరుగుతున్న ఆసియా కప్ 2022లో ఆడిన 35 ఏళ్ల ముష్ఫికర్ రహీమ్ అంచనాల్ని అందుకోలేకపోయాడు. దాంతో బంగ్లాదేశ్ టీమ్‌కూడా ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంకచేతిలో ఓడిపోయి గ్రూప్‌దశలోనే ఇంటిబాటపట్టింది. ఈనేపథ్యంలో 35 ఏళ్ల రహీమ్ ఇంటర్నేషనల్ టి20లకు గుడ్‌బై చెపుతున్నట్లుప్రకటించాడు. ఆసియా కప్‌టోర్నీలోభాగంగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో నాలుగు బంతులు ఆడిన ముష్ఫికర్ రహీమ్ ఒక్కపరుగుకే ఔట్ అయ్యాడు. రషీద్‌ఖాన్‌చేతిలో ఆతడు ఎల్బీగా దొరికాడు. తర్వాత శ్రీలంకతో జరిగినమ్యాచ్‌లోను ఐదు బంతుల్లో నాలుగు పరుగులకే ఔట్ అయ్యాడు. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ బంగ్లాదేశ్‌ప ఏలవంగా ఓడిపోయింది. గ్రూప్బిఇనుంచి బంగ్లాదేశ్ ఇంటిబాట పట్టగా ఆటీమ్ కంటే బలహీనమైన ఆఫ్ఘనిస్తాన్ సూపర్‌ఫోర్‌కి అర్హత సాధించడం విశేషం. 2006 నుంచి టి20ల్లో ఆడుతున్న ముష్ఫికర్ రహీమ్ ఇప్పటివరకూ 102 మ్యాచ్‌లాడి 114.94 స్ట్రైక్‌రేట్‌తో 1500 పరుగులుచేసాడు. ఇందులో ఆరు అర్ధసెంచరీలుమాత్రమే ఉన్నాయి. టెస్టు వన్డేలపై ఫోకస్ పెట్టేందుకు ఇంటర్నేషనల్ టి20లకు రిటైర్మెంట్ ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు. కానీ ప్రైవేటు టి20 లీగ్స్‌లో ఆడేందుకు ఫ్రాంచైజీలకు అందుబాటులో ఉంటానని రహీమ్ స్పష్టంచేసాడు.

# గుజరాత్ జెయింట్స్‌లోకి యూనివర్సల్ బాస్

## లెజెండ్స్ లీగ్‌కోసం రానున్న క్రిస్‌గేల్




**న్యూఢిల్లీ:** ఆదాని స్పోర్ట్స్‌లైన్ మేనేజ్‌మెంట్‌లోని గుజరాత్ జెయింట్స్ యూనివర్సల్‌బాస్‌క్రిస్ గేల్‌ను తమ యజట్టులోకి తీసుకుంది. ఈనెల 16నుంచి కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో లెజెండ్స్ లీగ్‌క్రికెట్‌ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌కోసం జమైకన్ ఆల్‌రౌండర్ వీరేంద్ర సెహ్వాగ్ సారథ్యంలోని గుజరాత్ జెయింట్స్ తరఫున క్రిస్‌గేల్ ఆడుతున్నాడు. ముసాయిదా నిబంధనలప్రకారం లెజెండ్స్ లీగ్‌క్రికెట్‌ఫ్రాంచైజీలు తమ అందుబాటులో ఉన్న పర్సులిమిట్‌తో అదనపు ప్లేయర్లను ఎంచుకుని పూర్తిజట్టును ఖరారుచేసుకోడానిక ఇమూడురోజుల గడువు ఉంది. వర్చువల్‌డ్రాఫ్ట్ సమయంలో ఇప్పటివరకూ 15 మంది ప్లేయర్లను కొనుగోలుచేసేందుకు గుజరాత్ జెయింట్స్ ఇప్పటికే 5.5.1 కోట్లు ఖర్చుచేసింది. ఇంకా 4.28 కోట్ల పర్సుమనీ మిగిలింది. ఈసొమ్ముతోనే క్రిస్‌గేల్‌ను కొనగా మరికొందరిని కొనేవీలుకూడా ఉంది. క్రిస్‌గేల్ టి20 స్పెషలిస్టు మాత్రమేకాదు. ఆతడు టి20 క్రికెట్‌లో అనేక రికార్డులతో ఉన్నాడని లెజెండ్స్ లీగ్‌క్రికెట్ సిఇఒ సహవ్యవస్థాపకుడు రామన్ రహేజా అన్నారు. ఇకపోతే గుజరాత్ జెయింట్స్ జట్టు చాలాపటిష్టంగా కనిపిస్తున్నది. పార్థివ్‌పటేల్ వెస్టిండీస్ బ్యాటర్ లెండిల్ సిమన్స్ లాంటి టాపార్డర్ బ్యాటర్లుఉన్నారు. శ్రీలంక మిస్టరీ స్పిన్నర్ అజంతా మెండిస్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ డేనియల్ వెట్టోరి లాంటి స్పిన్‌దళం ఉంది. మిచెల్ మెక్లెనాగన్‌వంటి పేసర్లు కూడా ఉన్నారు. ఇక జట్టులో కెప్టెన్‌గా వీరేంద్ర సెహ్వాగ్, పార్థివ్‌పటేల్, క్రిస్‌గేల్, ఎల్టన్ చిగుంబురా, క్రిస్ ట్రెమ్లెట్, రిచర్డ్ లెవి, గ్రేమ్‌స్వాన్, జోగిందర్‌శర్మ, అశోక్‌దిండా, డేనియల్ వెట్టోరి, కెవిన్‌ఒబ్రెయిన్, స్టువర్ట్ బిన్నీ, మిచెల్ మెక్లెనాఘన్, లెండిల్‌సిమ్మన్స్, మన్విందర్‌బిస్లా, అజెంతా మెండిస్‌లున్నారు.

# జాతీయ క్రీడల మస్కట్ విడుదల చేసిన అమిత్‌షా




**అహ్మదాబాద్:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో నిర్వహించే జాతీయ క్రీడాపోటీలకు సంబంధించిన మస్కట్, క్రీడాగీతాన్ని విడుదల చేసారు. 36వ జాతీయ క్రీడాపోటీలు ఏకా ఏరినా ట్రాన్స్ స్టేడియాలో ప్రారంభం అవుతున్నాయి. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రి అనురాగ్‌ఠాకూర్‌లు కూడా ఈ పోటీల ప్రారంభ వేడుకల్లో పాల్గొంటున్నారు. అలాగే ఈక్రీడలకోసం ఒక వెబ్‌సైట్‌తోపాటు మొబైల్ అప్లికేషన్‌ను కూడా ప్రారంభించారు. క్రీడలద్వారా సమైక్యత అన్న నినాదంతో ఈ జాతీయ క్రీడలు నిర్వహిస్తున్నారు. 36వ జాతీయ క్రీడలు ఏడేళ్ల తర్వాత పున:ప్రారంభం అవుతున్నాయి. ఈనెల 29 నుంచి అక్టోబరు 12వ తేదీ వరకూ జరుగుతాయి. గతంలో 2015లో జాతీయ క్రీడలు కేరళలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఏడువేలమంది క్రీడాకారులు హాజరవుతారని అంచనా. 36విభాగాల్లో వీరు పాల్గొంటారు. ఒకవిధంగా చెప్పాలంటే ఒలింపిక్‌క్రీడల తరహాలోనే జరుగుతున్నాయి. మల్లాఖంబ్, యోగాసనాలు కూడా మొట్టమొదటిసారి జాతీయ క్రీడల్లో ప్రవేశిస్తున్నాయి.

# అత్యధిక టి20ల విజేతగా శ్రీలంక కెప్టెన్ రికార్డు



**దుబాయి:** ఆసియాకప్‌టోర్నీ సూపర్‌ఫోర్‌లో శ్రీలంక అఫ్ఘన్‌జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో నాలుగు వికెట్ల తేడాతోశ్రీలంక జట్టు గెలిచింది. అయితే ఈమ్యాచ్‌లో శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక అరుదైన రికార్డుసాధించాడు. టి20ల్లో అత్యధిక విజయాలు సాధించిన లంక కెప్టెన్‌గా రికార్డుసాధించాడు. ఆతడు ఇప్పటివరకూ 31 మ్యాచ్‌లకు కెప్టెన్సీ నిర్వహిస్తే 14 మ్యాచ్‌ల్లో శ్రీలంక గెలిచింది. 16 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఒక మ్యాచ్ టైగా ముగిసింది. కెప్టెన్‌గా ఆతడి విన్నింగ్ పర్సంటేజి 46.77 శాతంగా ఉంది. అంతకుముందు అత్యధిక టి20 మ్యాచ్‌లు గెలిచిన కెప్టెన్లుగా 13 విజయాలతో జయవర్ధనే సంగక్కర, చండీమాల్‌లు సమానంగా ఉన్నారు. వీరిలో అత్యధిక ఇన్నింగ్స్ పర్సంటేజి ఉన్నవారిలో 65.78శాతంతో జయవర్ధనే మొదటి స్థానంలో ఉన్నాడు. మ్యాచ్‌పరంగాచూస్తే టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 175 పరుగులుచేసింది. లక్ష్యఛేదనలో శ్రీలంక ఆఫ్ఘనిస్తాన్‌పై గెలిచింది. శ్రీలంక బౌలర్లు దిల్షాన్ మధుషనక రెండు వికెట్లు తీస్తే ఆసిత ఫెర్నాండో, మహీష్ తీక్షణ తలొక వికెట్ తీసారు.

# క్యూఆర్ కోడ్స్ స్కాన్ చేస్తే..మీ ఖాతా ఖాళీ !

**ముంబై, సెప్టెంబరు 4:** మీకు లక్కీ డ్రా వచ్చింది. మీకు ఉచితంగా డబ్బులు పంపిస్తామని సైబర్ మోసగాళ్లు మీరు ఫోన్ చేసి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి అంటూ మోసగాళ్లు ప్రజల వీక్‌నెస్‌ను బేస్ చేసుకుని ఏదో రకంగా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఫ్రీగా వస్తే ఏదైనా తీసుకోవడానికి రెడీ అయిపోయే చాలా మంది, ఫ్రీగా డబ్బులు పంపిస్తాను అంటే ఎందుకు వద్దు అనాలి అని భావించి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. నిత్యం అనేక మంది సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు పంపిస్తామంటూ మోసగాళ్లు పంపిన క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి కష్టపడి సంపాదించిన డబ్బును చాలా మంది పోగొట్టుకుంటున్నారు. ఆ తర్వాత లబోదిబోమంటున్నారు. సైబర్ క్రైమ్ అధికారుల ప్రకారం, ఇలాంటి మోసాలకు గురిఅవుతున్న వారు ఎక్కువగా విద్యార్థులు, యువకులు, ఉద్యోగులే కావడం విశేషం. చాలా క్యూఆర్ కోడ్ మోసాలు ఇ-కామర్స్ సైట్‌లలో పోస్ట్ చేయబడిన ప్రకటనల ద్వారా, వస్తువులను కొనుగోలు చేయడం లేదా విక్రయించడం వంటి సందర్భాల్లో జరుగుతున్నాయి. సైబర్ క్రిమినల్స్ వారిని చాట్ ద్వారా సంప్రదిస్తారు మరియు కాంటాక్ట్ నంబర్‌ను తీసు కుని ఆపై వాట్సాప్ చాట్ చేయడం ప్రారంభిస్తారు. వస్తువు ధర గురించి కూడా చర్చించకుండా, వస్తువు కావాలంటే వారు పంపిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయమని చెప్తారు. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భారీ తగ్గింపు ధరలో ఆ వస్తువు లభిస్తుందని చెప్తారు. తద్వారా వారు నేరుగా వారి బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు కాజేస్తారు. మోసగాళ్ల మాటలను గుడ్డిగా నమ్మి, బాధితులు అమాయకంగా సైబర్ క్రిమినల్స్ పంపిన క్యూఆర్‌కోడ్‌లను స్కాన్ చేస్తారు. వారు కష్టపడి సంపాదించిన డబ్బును పోగొట్టుకుంటారు. ఇలాంటి అపూర మోసాలు నమోదవుతున్న నేపథ్యంలో పోలీసులు పౌరులు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా ఉండాలని కోరుతున్నారు. క్యూఆర్‌కోడ్ అనేది మీరు ఇతరులకు డబ్బులు పంపించడానికి పంపే కోడ్‌అని, ఎవరైనామీకు క్యూఆర్‌కోడ్ పంపి స్కాన్ చేయండి, నేను మీకు డబ్బులు పంపిస్తాను అని చెబితే స్కాన్ చేయొద్దని సూచిస్తున్నారు సైబర్ క్రైమ్ పోలీసులు.



# డిపాజిట్లపై సిటీ యూనియన్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు




**ముంబై, సెప్టెంబరు 4:** ప్రైవేట్ రంగ సంస్థ సిటీ యూనియన్ బ్యాంకు రెండు కోట్ల రూపాయల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను సవరించింది. 7 రోజుల నుంచి 10 సంవత్సరాల మధ్య మెచ్యూరిటీ ఉన్న పిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను బ్యాంకు పెంచింది. సాధారణ ప్రజలకు 4.00శాతం నుంచి 6.00శాతం. సీనియర్ సిటిజన్‌లకు 4.00శాతం నుంచి 6.25శాతం అందించనుంది. 7 నుంచి 14 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.00శాతం వడ్డీరేటు, 15-45 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న టర్మ్ డిపాజిట్లపై 4.10శాతం వడ్డీరేటును అందిస్తోంది. 46-90 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.15శాతం వడ్డీరేటు లభిస్తుంది. 91-180 రోజుల మధ్య మెచ్యూరిటీ ఉన్న టర్మ్ డిపాజిట్లపై 4.25శాతం వడ్డీ, 181-270 రోజుల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.50 శాతం వడ్డీ లభిస్తుంది. 271-364 రోజుల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.00 శాతం వడ్డీరేటు, 365-399 రోజుల వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.50శాతం వడ్డీరేటు, 400 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.60 శాతం వడ్డీరేటును బ్యాంకు అందిస్తుంది. 401-699 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.50శాతం వడ్డీరేటు, 700 రోజుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.75శాతం వడ్డీరేటు లభిస్తుంది. 701రోజుల నుంచి 10 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5.50శాతం, 5 సంవత్సరాల మెచ్యూరిటీ కాలవ్యవధితో పన్ను ఆదా చేసే ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.00 శాతం వడ్డీరేటును ఇస్తోంది. సీనియర్ సిటిజన్‌లకు అదనంగా 0.25 శాతం వడ్డీని అందిస్తుంది.

# వాణిజ్యం

# డిజిటల్ కరెన్సీపై ఆర్‌బిఐ కసరత్తులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా డిజిటల్ కరెన్సీని ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఆర్‌బిఐ తన డిజిటల్ కరెన్సీని విడుదల చేసేందుకు అమెరికాకు చెందిన ఫిన్‌టెక్ కంపెనీ ఎఫ్ఐఎస్‌తో చర్చలు జరుపుతోంది. అదే సమయంలో ఈ సంవత్సరం తన డిజిటల్ కరెన్సీని ప్రారంభించే ముందు సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ (సిబిడిసి) కోసం పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని ఆర్‌బిఐ నాలుగు ప్రభుత్వం రంగ బ్యాంకులను కోరింది. ఆర్‌బిఐ మద్దతు ఉన్న సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీ డిజి టల్ ఫార్మాట్‌లో నిల్వ చేయబడుతుంది. పేపర్ కరెన్సీకి మార్చడానికి ఒక ఆప్షన్ ఉంటుంది. ఆర్‌బిఐ డిజిటల్ కరెన్సీకి చట్టపరమైన గుర్తింపు లభిస్తుంది. తగిన నియంత్రణతో సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని సిద్ధం చేయడానికి ఆర్‌బిఐ బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని ఉపయోగిస్తుందని భావిస్తు న్నారు. ఆర్‌బిఐ పైలట్ ప్రాజెక్ట్ కోసం నమోదు చేసుకున్న బ్యాంకులలో దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడాలున్నాయి. ఈయేడాది ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను సమర్పిస్తూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో డిజిటల్ కరెన్సీ లేదా సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీని ఆర్‌బిఐ జారీచేయనున్నట్లు ప్రకటించారు. సెంట్రల్ బ్యాంకు నిర్వహించే డిజిటల్ కరెన్సీకి స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నాయని, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో సంప్రదించి డిజిటల్ రూపాయిని ప్రవేశపెట్టే నిర్ణయం తీసుకున్నామని నిర్మలా సీతారామన్ గతంలో చెప్పానరు. భారతదేశంలో బ్యాంకింగ్ ట్రెండ్, ప్రోగ్రెస్ నివేదికను విడుదల చేస్తూ, సిబిఇసిల డైనమిక్ ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రాథమికి నమూనాను ప్రాథమికంగా అనుసరించడం, విస్తృతంగా పరీక్షించడం అవసరం. తద్వారా ఇది ద్రవ్యవిధానం, బ్యాంకింగ్ వ్యవస్థపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది.




# 80% పెరిగిన మొబిక్విక్ రాబడులు

**ముంబై, సెప్టెంబరు 4:** మార్చి 2022తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఫిన్‌టెక్ సంస్థ మొబిక్విక్ మొత్తం ఆదాయం 80శాతం పెరిగి 543 కోట్ల రూపాయలకు చేరుకుంది. గతయేడాది కంపెనీ మొత్తం ఆదాయం 302.3 కోట్ల రూపాయలుగా ఉంది. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ.30 కోట్లతో పోలిస్తే దాని కంట్రిబ్యూషన్ మార్జిన్ రూ.145 కోట్లకు పెరిగిందని, 2021-22 ద్వితీయార్థంలో కార్యాచరణ లాభాలను నమోదు చేసిందని మొబిక్విక్ తెలిపింది. కంపెనీ చెల్లింపులు, డిజిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రెండు విభాగాల నుంచి ఆదాయాన్ని ఆర్జిస్తోంది. మొబిక్విక్ సహ-వ్యవస్థాపకురాలు ఉపాసన టకు మాట్లాడుతూ, రెండవ అర్థభాగంలో ఎబిటా లాభదాయకంగా ఉండడం అత్యంత ముఖ్యమైన అంశం. ఫిన్‌టెక్ కంపెనీ వేగంగా అభివృద్ధి చెందుతుంది. స్వల్పకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడమేకాకుండా, పూర్తి-సేవ నియోబ్యాంకుగా రూపాంతరం చెందాలనే దీర్ఘకాలిక లక్ష్యాన్ని కూడా సాధించగలదని ఆమె అన్నారు. కంపెనీ పనితీరు మరింత వేగవంతమవడానికి ప్రణాళికలను కలిగి ఉన్నట్లు ఉపాసన టకు అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు, వ్యాపారులకు ఆర్థిక యాప్‌గా మారడమే కంపెనీ లక్ష్యం అని, దీనికోసం ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తున్నట్లు కూడా ఆమె తెలిపారు.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 102 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 124 |
| విత్ స్కిన్ | (with skin) | 180 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 205 |

# విద్యుత్ వాహనాలపై కేంద్రం కీలక నిర్ణయం !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఎలక్ట్రిక్ వాహనాల ప్రమాదాలపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. అదనపు భద్రతా అవసరాల కోసం ప్రభుత్వం ఎలక్ట్రిక్ వెహికల్ బ్యాటరీల పరీక్ష ప్రమాణాలను సవరించింది. నిబంధనల కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మార్చి-జూన్ మధ్యకాలంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో వినియోగదారుల ఈవీ వెహికల్స్ అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో ప్రభుత్వం ఈవీ వెహికల్స్ పరీక్ష ప్రమాణాలను సమీక్షించడానికి, వాటిని బలోపేతం చేసే చర్యలను సిఫార్సు చేయడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ సభ్యులు కేంద్రానికి ఈవీ టెస్టింగ్ ప్రమాణాల్ని మార్చాలని సిఫార్స్ చేస్తూ ఓ రిపోర్ట్‌ను అందించారు. ఆ రిపోర్ట్‌లో తాజాగా మంటలకు దారితీసే అంతర్గత సెల్ షార్ట్-సర్క్యూట్ కారణంగా బ్యాటరీ సెల్‌లు, బ్యాటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఆన్‌బోర్డ్ ఛార్జర్, బ్యాటరీ ప్యాక్ డిజైన్ అదనపు భద్రతా అంశాలను ఇందులో పేర్కొన్నారు. వచ్చే నెల 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనలపై ప్రభుత్వం వాటాదారుల నుంచి సలహాలను కూడా కోరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14